ఆదివారం గత వారం వార్తలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-3-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 34, పేజీలు : 10+4 వెల : 6.50

జకార్తాలో భారీ అగ్నిప్రమాదం.. 16 మంది దుర్మరణం

5లో

పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ అరెస్టుకు రంగం సిద్ధం

# తీరు మార్చుకోండి..

- నిరంకుశ పాలన వైపు వెళ్లడం మంచిదికాదు..
- సమాఖ్య స్ఫూర్తికి ప్రమాదం తెస్తున్న గవర్నర్లు
- విపక్షాలను వేధిస్తున్న దర్యాప్తు సంస్థలు
- ఫెడరలిజానికి వ్యతిరేకంగా కేంద్రం చర్యలు
- ప్రధాని మోడీకి ప్రధాన విపక్షాల ఉమ్మడిలేఖ
- కెసిఆర్, మమత, కేజ్రీవాల్, భగవంత్, తేజస్వి, ఫరూక్, శరద్, ఉద్ధవ్, అఖిలేష్‌ల లేఖ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5:** ప్రతిపక్ష పార్టీల నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను పచ్చిగా దుర్వినియోగ పరచడం, భారతదేశం ప్రజాస్వామ్య నుంచి నిరంకుశ పాలన దిశగా పరిణామం చెందుతున్నట్లుగా అనిపిస్తోందని ప్రతిపక్ష పార్టీల నేతలు, విపక్షాలకు చెందిన ఆయారాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం ఇంకా ప్రజాస్వామిక విలువలను పాటించేదేశమేనని ప్రధాని నరేంద్రమోడీ అంగీకరిస్తానని తాము నమ్ముతున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ప్రధాని నరేంద్రమోడీకి ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలు సంయుక్త లేఖ రాశారు. బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు,తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు,పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత,ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు,పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆర్‌జేడీ నేత,బిహార్ డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్, జమ్మూకాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత,మాజీ కేంద్ర మంత్రి ఫరూక్ అబ్దుల్లా, ఎన్‌సీపి అధినేత,మాజీ కేంద్ర మంత్రి శరద్ పవార్, శివసేన (యుబిటీ) పార్టీ నేత,మాజీ సిఎం ఉద్ధవ్ ఠాక్రే, సమాజ్‌వాద్ పార్టీ అధినేత, మాజీ సిఎం అఖిలేష్ యాదవ్ ఉమ్మడిగా నాలుగు పేజీల లేఖ

≫2



## విద్యార్థుల ఆత్మహత్యలు ఆపడం ఎలా?

### కాలేజీల యాజమాన్యాలతో నేడు మంత్రి సబిత చర్చలు

**హైదరాబాద్, మార్చి 05, ప్రభాతవార్త** రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో కార్పొరేట్ కాలేజీల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. గడచిన వారం రోజుల్లోనే ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని కార్పొరేట్ కాలేజీలతోపాటు తెలంగాణ ప్రైవేటు కాలేజ్ యాజమాన్యాల అసోసియేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపనుంది. తెలంగాణ రాష్ట్రంలోని 14 కార్పొరేట్ కాలేజీల ప్రతినిధులతోపాటు టీపీజేఎంఏ నేతలతో నేడు(సోమవారం) సాయంత్రం 4 గంటలకు మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నారు. విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ ప్రభుత్వం తరపున పాల్గొంటుండగా.. ప్రైవేటు కాలేజీల అసోసియేషన్ ప్రతినిధులు, 14 కార్పొరేట్ కాలేజీల ప్రతినిధులు పాల్గొనబోతున్నారు. రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా వారి ఆత్మహత్యల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. శ్రీచైతన్య, నారాయణ, ఆల్ఫోర్స్, దీక్షా, ఎక్సలెన్సియా, ఫిట్జీ, గౌతమీ, ప్రగతి, రీసోనెన్స్, ఎస్ఆర్, షహీన్, శ్రీఆదర్శ్, శ్రీమేధావి, తపస్య జూనియర్ కాలేజీల ప్రతినిధులతోపాటు టీపీజేఎంఏ నేతలు పాల్గొంటారు.



## మహిళా కానిస్టేబుల్ అనుమానాస్పద మృతి

### ఆత్మహత్య కాదు హత్యేనంటున్న కుటుంబ సభ్యులు

**వరంగల్ క్రైం ప్రభాతవార్త 5:** మమబూబాద్ పోలీస్ స్టేసన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న మౌనిక ఆదివారం తన స్వగ్రుహంలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన ఉమ్మడి జిల్లాలో పోలీస్ శాఖలో కలకలం సృష్టిం=చింది. నగరంలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేణురావు కాలనీ తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడడంపై పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు. తన కూతురు ఆత్మ హత్య చేసుకునేంత పిరికిది కాదని తన చావుకు కారణమైన తన భర్త శ్రీధర్ ఓ ఫైనాన్సర్ అని మౌనిక చావు వెనక ఏదో బలమైన కారణం ఉందని పోలీసులు విచారణ జరిపి నిందుతునపై కఠిన చర్యలు తీపుకోవాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేసిన మట్టెవాడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## గవర్నర్, మంత్రి హరీష్ ట్వీట్ వార్

### ఆలస్యంగా మేల్కొని తర్వాత అడుగుతారా?: గవర్నర్

### గవర్నర్ విమర్శలు మాని అభినందించాలి: హరీష్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5:** గవర్నర్,బిఆర్ఎస్ సర్కార్ మధ్య ఇప్పటికే విభేదాలు కొనసాగుతున్న వేళ ఓ ట్వీట్ మరోసారి వీటిని తారా స్థాయికి చేర్చింది. గవర్నర్ తమిళిసై,మంత్రుల మధ్య కొనసాగిన ఆరోపణలు, ప్రత్యారోపణలు ఇటీవల అసెంబ్లీ సెషన్‌తో కాస్తా సద్దుమణిగినట్లు కనిపించింది. అయితే పెండింగ్ బిల్లుల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లడంతో మరోసారి విభేదాలు తెరపైకి వచ్చాయి. దీనిపై తెలంగాణ సిఎస్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత శాంతికుమారి ఒక్కసారి కూడా రాజ్‌భవన్‌కు రాలేదని గవర్నర్ తమిళిసై ట్విట్టర్ వేదికగా స్పందించారు. దీనిపై మంత్రులు సత్యవతి రాథోడ్, జగదీశ్‌రెడ్డి సహా పలువురు నేతలు గవర్నర్ వైఖరిని తప్పుపట్టారు. ఇది ఇలా కొనసాగుతుండగానే తెలంగాణకు ఎన్ని మెడికల్ కాలేజీలు ఇచ్చారంటూ ట్విట్టర్‌లో ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఇచ్చిన సమాధానం మరోసారి రాజకీయంగా వేడిని రాజేసింది. ప్రధానమంత్రి స్వాస్థ్ సురక్షా యోజన కింద కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సూక్ మాండవీయ పిలుపు మేరకు అన్ని రాష్ట్రాలు కొత్త మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేసుకున్నాయని ఆమె పేర్కొన్నారు. ఆ సమయంలో సకాలంలో దరఖాస్తు చేసుకోవటంలో రాష్ట్రం విఫలమైందని ఆమె పేర్కొన్నారు. తమిళనాడు ఒకే ఏడాదిలో 11 మెడికల్ కాలేజీలు లభించాయని తెలిపారు. మీరు నిద్రపోయి ఆలస్యంగా మేల్కొని ఆ తర్వాత ఇవ్వమని అడుగుతారంటూ ట్వీట్ చేసిన వ్యక్తిని ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు జోడించారు.
గవర్నర్ తమిళిసై ట్వీట్‌కు వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ట్విట్టర్ వేదికగానే సమాధానం ఇచ్చారు. మెడికల్ కాలేజీల కేటాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపిందని ఆయన ఆరోపించారు. దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్న కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు విన్నవించినా తెలంగాణకు ఒక్క కాలేజీ కూడా కేటాయించలేదని ధ్వజమెత్తారు. ఈ మేరకు అప్పటి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ కేంద్రాన్ని మెడికల్ కాలేజీలు కోరారని అందుకు కేంద్రం సైతం సానుకూలంగా ఉందని ప్రకటించిన వీడియోను మంత్రి హరీశ్‌రావు ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. మెడికల్ కాలేజీల కేటాయింపులో కేంద్ర మంత్రులు పొంతన లేని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒకరు తెలంగాణ రాష్ట్రం మెడికల్ కాలేజీలు కావాలని కోరలేదంటే... మరొకరు ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ఉన్న ఖమ్మం,కరీంనగర్‌లో కొత్త కాలేజీల కోసం దరఖాస్తు చేసుకోవటం వల్లే కొత్తవి మంజూరు చేయలేదంటున్నారని మండిపడ్డారు. ఈ మేరకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారమన్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోని సైతం మంత్రి ట్వీట్‌లోట్యాగ్ చేశారు. ప్రతి లక్ష మందికి 19 మెడికల్ సీట్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. జిల్లాకో మెడికల్ కాలేజీ ఉండాలన్న లక్ష్యంతో సిఎం కెసిఆర్ రాష్ట్ర నిధులతో 12 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రం,గవర్నర్ అనవసరంగా విమర్శలు మానుకొని ఒకేరోజు 8 మెడికల్ కాలేజీలు ప్రారంభించిన తెలంగాణను అభినందించాలని పేర్కొన్నారు. గతంలో బీబీనగర్ ఎయిమ్స్‌కు తెలంగాణ ప్రభుత్వం భూమి కేటాయించలేదని ఓ కేంద్ర మంత్రి నాలుక కరుచుకున్నారని గుర్తు చేశారు. ఆధారాలు చూపిస్తే నోట మాట

≫2

## 8నుంచి పురపాలక మహిళా వారోత్సవాలు

### -మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణలోని పట్టణాల్లో ఘనంగా మహిళా వారోత్సవాలను నిర్వహించనున్నట్లు పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా సమాజంలో మహిళల శక్తిని, పాత్రను సెలబ్రేట్ చేసేలా ఈ ఉత్సవాలు నిర్వహించాలని, ఇందుకు సంబంధించి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి కెటిఆర్ సూచనల మేరకు పురపాలకశాఖ మహిళాదినోత్సవం సందర్భంగా మహిళా వారోత్సవాలను నిర్వహించేందుకు కార్యాచరణను ప్రకటించింది. మార్చి 8వ తేదిన మహిళా దినోత్సవం రోజున ప్రారంభం అయ్యే ఈ వారోత్సవాల్లో వివిధ కార్యక్రమాలను పురపాలక శాఖ నిర్వహించబోతున్నది. ముఖ్యంగా పురపాలక శాఖ కార్యక్రమాల్లో కీలక పాత్ర వహించే పురపాలికల్లో వివిధ హోదాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళా ప్రతినిధులు, పురపాలక శాఖ

≫2

## 'డబుల్‌బెడ్'లపై శ్వేత పత్రం

### ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్




ఆదివారం వరంగల్‌లో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న బండి సంజయ్

**తిరుమలగిరి 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్ని డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఎంత మంది పేదలకు పంచారో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 10 లక్షల కోట్ల నిధుల పైన శ్వేత పత్రం విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మట్లాడుతూ డబల్ బెడ్ రూం ఇళ్లు పేదలకు ఇస్తామని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటి వరకు పేదలకు డబల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేదని కట్టిన డబల్ బెడ్ రూం ఇండ్లు నాణ్యత లేకుండా ఉండి ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. ముఖ్యమంత్రి తాను ప్రగతి భవనం పెద్దగా కట్టించుకున్నారని పేదలకు మాత్రం ఇండ్లు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని విమర్శించారు. రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు చేయకపోవడంతో రైతులకు బ్యాంకులలో వడ్డీ పెరిగిపోయి మళ్లీ అప్పు దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. ధరణి పోర్టులో రైతులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ధరణి పోర్టల్‌ను కెసిఆర్ బ్యాచ్‌కు అనుకూలంగా మలుచుకుంటున్నారని ఆయన విమర్శించారు. సూర్యాపేట జిల్లాలో ఐకెపి కేంద్రాలలో జరిగిన రైతుల ధాన్యం కొనుగోలు కుంభకోణంపై విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో లిక్కర్ ఆదాయం గతంలో 10 వేల కోట్లు ఉంటే ఇప్పుడు 40 వేల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పారు. కెసిఆర్ కూతురు కవిత లిక్కర్ దందాలో ఇరుక్కుందని ఏలాంటి తప్పు చేయకుండా ఉంటే కెసిఆర్ తన కూతురు తప్పు చేయలేదని ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలు తొమ్మిదిసార్లు, బస్ ఛార్జీలు ఏడు సార్లు పెంచారని భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచి ప్రజలను దోపిడి చేస్తున్నారని చెప్పారు. అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్, డిజిల్‌కు రేట్లు ఎక్కువగా ఉందన్నారు. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం అధికంగా ఫీజు వసూలు చేయడమే దీనికి నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ప్రీతి మృతి ప్రభుత్వ హత్య అని ఆయన విమర్శించారు. ప్రజలను దోపిడి చేస్తున్న కెసిఆర్‌కు ప్రజల ఉసురు తగలక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ధ్రాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జీ కడియం రామచంద్రయ్య, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, మాజీ మంత్రి రవిందర్‌నాయక్, నీలా రాథోడ్, గోలి మధుసుదన్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, బయ్యని చంద్రశేఖర్, వై.దీనదయాళ్, ఎం.యాదగిరి, జె.శోభరాణి, పేరాల పూలమ్మ, హనుమంతు, కొండ సోమయ్య,మల్లేపాక సాయిబాబా, సంతోష్‌నాయక్, మూల వెంటరెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




తిరుమలాయపాలెంలో ప్రసంగిస్తున్న మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## హిప్నాటిజంలో కెసిఆర్ దిట్ట

### తెలంగాణలో ప్రతీ తలపై 1.35 లక్షల అప్పు

### రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు..

### బిఆర్ఎస్‌ను గద్దె దించడమే మా ఏకైక అజెండా

### ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త:** అమలుకాని హామీలతో ప్రజలను మభ్యపెట్టడంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మించిన మాంత్రికుడు మరొకరు లేరని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ర ఏర్పాటుకు సహకరించిన కాంగ్రెస్, బీజేపీలను కాదని ప్రజలు రెండుసార్లు బీఆర్ఎస్‌కు పట్టం కడితే బంగారు తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని ఆయన ధ్వజమెత్తారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం సమీపంలో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ప్రజల నుద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రం సుమారు రూ. 5లక్షల కోట్లు అప్పుల్లో కూరుకుందని తెలిపారు.

≫2

## సాత్విక్ నార్సింగి కాలేజి విద్యార్థి కాదా?

### అడ్మిషన్ ఒక చోట, చదువు మరో చోట!

**నార్సింగి, మార్చి 5 ప్రభాతవార్త:** నార్సింగి శ్రీచైతన్య కళాశాల యాజమాన్యం, సిబ్బంది లీలలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. గత వారం ఇదే కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న సాత్విక్ అడ్మిన్ ప్రిన్సిపాల్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, వార్డెన్ నలుగురూ నిత్యం నన్ను కొడుతున్నారని, బూతులు తిడుతున్నారని, వీరి టార్చర్‌ను భరించలేకనే ఆత్మహత్యకు పాల్పడుతున్నానని, వీరి నలుగురిని కఠినంగా శిక్షించాలని తన సూసైడ్ నోట్‌లో స్పష్టంగా రాసుకున్నాడు. సూసైడ్ రిపోర్టు ఆధారంగానే పోలీసులు ఆ నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించింది. సాత్విక్ ఆత్మహత్యపై సమగ్రమైన విచారణ జరిపించి రిపోర్టు ఇవ్వాలని ఇంటర్ బోర్డు ఓ కమిటీని వేసింది. ఈ కమిటీ ప్రతినిధులు నార్సింగిలోని శ్రీచైతన్య కళాశాలను సందర్శించి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అందరితో మాట్లాడారు. దీంతో నార్సింగి శ్రీచైతన్య కళాశాలలో సాత్విక్ చదువుతున్నట్లు లేదని, మరో శాఖలో అడ్మిషన్ ఇచ్చి ఇక్కడ చదివిస్తున్నట్లు తమ విచారణలో అధికారులు తెలుసుకున్నట్లు సమాచారం. కార్పొరేట్ కళాశాలలు చాలా వరకు అడ్మిషన్

≫2

## కోమటిరెడ్డి వ్యాఖ్యలతో కలకలం



### చెరకు సుధాకర్‌ను బెదిరిస్తున్నట్లు ఆరోపణలు

### సోషల్ మీడియాలో ఫోన్ ఆడియో రికార్డు క్లిప్ వైరల్

### హాట్ టాపిక్‌గా మారిన కోమటిరెడ్డి వ్యాఖ్యలు

3లో

## అవరోధాలు దాటని ఆన్‌లైన్ మూల్యాంకనం

### మళ్లీ టెండర్లు పిలిచే అవకాశం

### రెండు, మూడు రోజుల్లో నిర్ణయం

3లో



రాష్ట్రపతి ముర్ము ఆహ్వానంతో ఆదివారం 'అమృత్ ఉద్యాన్' ను సందర్శించిన ఢిల్లీ హైకోర్టు సిజె, న్యాయమూర్తులు

# మల్లన్న చెంత కన్నడిగుల సంబరాలకు సిద్ధం

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి05,ప్రభాతవార్త:** శ్రీశైలం మల్లన్న చెంత కన్నడిగుల సంబరాలకు సన్నద్ధం అవుతున్నట్లు శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న తెలిపారు.ఈక్రమంలోనే ఈ నెల 19 నుండి 23వ తేదివరకు జరుగు ఉగాది మహోత్సవాలకు కర్ణాటక,మహారాష్ట్రల నుండి తరలివచ్చే భక్తులకు అనువైన సౌకర్యాలను ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ నేపథ్యంలోనే నల్లమల్ల గుండా కాలిబాటన వచ్చే భక్తులకు వెంకటపురం,నాగలూటి,దామేర్లకుంట,పెద్ద చెరువు,మఠంబావి, బీమునికొలను,కైలాసద్వారం, దారివెంట చలువ పందిళ్లు,మంచినీటి సౌకర్యం,దాతలచే అన్నప్రసాద వితరణ,ఉచిత వైద్యశిబిరాలు,భక్తులకు అనువైన మంచి దర్శన ఏర్పాట్లు,తదితర ఏర్పాట్లను చేసేందుకు గాను ఇప్పటికే తమ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగిందని వివరించారు.ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు జరిగే ఆయా కైంకర్యాలన్ని ఎలాంటి లోపం లెకుండా పరిపూర్ణంగా జరగాలని పూజాదికాలన్ని నిర్దేశించిబడిన సమాయానికంతా ప్రారంబిచడం జరుగుతుందని వివరించారు.క్యూలైన్లలో వేచివున్న భక్తులకు నిరంతరం మంచినీరు,అల్పాహారాన్ని అందజేసే విధంగా సిబ్బంది పనిచేయడం జరుగుతుందని చెప్పారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఏర్పాట్లు చేసినట్లుగానే భక్తులు సేద తీరేందుకు ఉగాది మహోత్సవాలలో కూడా పలు చోట్ల చలువ పందిళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని వ్యాకృనించారు.భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని అందుకు అనుగుణంగా నీటిసరఫరాకు అవసరమైన చర్యలను ప్రణాళికను రూపోందించి సాక్షిగణపతి,హఠకేశ్వరం,శిఖరేశ్వరం,మరియు కైలాసద్వారంతో పాటు క్షేత్రంలో భక్తులు బసచేసే పలు ప్రదేశాలకు కూడా ట్యాంకర్ల ద్వార మంచినీటి అందించడం జరుగుతుందని అదే విదంగా క్యూలైన్లలో కూడా నిరంతరం మంచినీటి సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు.భక్తులకు సేవలందించేందుకు కర్ణాటక,మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన స్వచ్చందసేవకుల సహకారాన్ని తీసుకొవడం జరుగుతుందని పేర్కన్నారు.శ్రీశైలక్షేత్ర పరిదిలో పలుచోట్ల భక్తులకు అన్నదానం చేసే దాతలకు దేవస్థానం నుండి అవసరమైన సహయ సహకారాలను అందించడం జరుగుతుందని చెప్పారు.భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని శ్రీశైలమంతటా పలు ఆరుబయలు ప్రదేశాలలో లైటింగ్ ఏర్పాట్లు వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో తాత్కలిక లైటింగును ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.లక్షాలాది సంఖ్యాలో భక్తులు వస్తున్న కారణంగా అవసరానికి సరిపడ మేరకు దేవస్థానం వైద్యశాలలో అవసరమైన మేరకు ఔషదాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని చెప్పారు.పారిశుద్ధ్య నిర్వహణకుగాను కార్యచరణ ప్రణాళిక రూపోందించి ఆ దిశలో చర్యలు తీసుకొవడం జరుగుతుందని పేర్కన్నారు.భక్తులకు సమాచారాన్ని తెలియజేసేందుకు అవసరమైన అన్ని చోట్ల కూడా కన్నడబాషలో విసృతంగా సూచికబోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఉత్సవాలలో భక్తులను అలరింపజేసేందుకు కన్నడ భక్తి సంగీతవిభావరి,కన్నడ ప్రవచనాలు,భక్తినాటకాలు పలు సాంసృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.

# తీరు మార్చుకోండి..

≫ రాజారు. ఆ రేఖలో రాజ్యాంగబద్ధమైన గవర్నర్ కార్యాలయాలను, కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగపరుస్తూ ఎన్నికల క్షేత్రానికి వెలుపల తలపడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది మన దేశ ప్రజాస్వామ్య విలువలకు కలిగించడమే తప్ప మరోటి కాదన్నారు. 2014 నుంచి ప్రతిపక్షాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగ పరుస్తున్న తీరు,వాటి ప్రతిష్ఠ మసకబారేలా చేసిందని, దీంతో పాటు ఆ సంస్థల స్వయంప్రతిపత్తి,నిస్పాక్షికతపై ప్రశ్నలను లేవనెత్తిందని, వీటిపై భారత ప్రజలకు నానాటికీ విశ్వాసం సన్నగిల్లుతూనే ఉందని అభిప్రాయపడ్డారు.

ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయమే అత్యున్నతమైనది, వేరే పార్టీ భావజాలానికి అనుకూలంగా ప్రజలు తీర్పు ఇచ్చినప్పుడు ప్రజలు ఇచ్చిన ఆదేశాన్ని గౌరవించి తీరాలని విపక్ష నేతలు పేర్కొన్నారు.

దర్యాప్తు,విచారణల పేరుతో సుదీర్ఘకాలం పాటు ఉద్దేశపూర్వకంగా వేటాడి వెంటాడి ఎటువంటి ఆధారాలు లేకుండానే సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సిబిఐ) ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను ఫిబ్రవరి 26 అరెస్ట్ చేసిందని, సిసోడియాపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని,రాజకీయ కుట్రతో కూడినవని, వారి అక్రమ అరెస్ట్ దేశ వ్యాప్తంగా ప్రజలను ఆగ్రహానికి గురి చేసిందన్నారు. పాఠశాల విద్యలో గొప్ప సంస్కరణలను తీసుకొచ్చిన మనీష్ సిసోడియా ప్రపంచ వ్యాప్త గుర్తింపును పొందారని వారు పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టే లక్ష్యంతో చేపట్టే దురుద్దేశ పూర్వక దర్యాప్తు లేదా చర్య (విచ్-హంట్)కు తార్కాణంగా మనీష్ సిసోడియా అరెస్ట్ నిలిచిందన్నారు. నిరంకుశ బిజెపి పాలనలో,భారతదేశంలో ప్రజాస్వామ్య విలువలకు ముప్పు వాటిల్లిందని అనుమానిస్తున్న ప్రపంచానికి మనీష్ సిసోడియా అక్రమ అరెస్ట్ వారి అనుమానాన్ని నిజం చేసిందన్నారు.

నరేంద్రమోదీ పరిపాలనలో 2014 నుంచి దర్యాప్తు సంస్థల చేత కేసులు నమోదు చేసి,అరెస్ట్ చేయబడటం, దాడులకు గురికావడం, విచారించబడిన మొత్తం ప్రముఖ రాజకీయ నాయకులలో ఎక్కువగా ప్రతిపక్షానికి చెందినవారే వున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే... వీరిలో బిజెపిలో చేరిన ప్రతిపక్ష రాజకీయ నాయకుల కేసుల పరిశోధనలో దర్యాప్తు సంస్థలు నయమనంతో ఉదారంగా వ్యవహరిస్తున్నాయని విపక్ష నేతలు ఆరోపించారు.

ఉదాహరణకు 2014,2015 సంవత్సరాల్లో శారదా చిట్ ఫండ్ కుంభకోణం కేసులో కాంగ్రెస్ మాజీ సభ్యుడు,ప్రస్తుత అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మపై సిబిఐ, ఈడీ విచారణ జరిపాయని,అయితే ఆయన బిజెపిలో చేరిన తర్వాత కేసు దర్యాప్తు నీరుగారిపోయిందని పేర్కొన్నారు. 'నారద స్టింగ్ ఆపరేషన్' కేసులో తృణమూల్ కాంగ్రెస్(టిఎంసీ) పార్టీకి చెందిన మాజీ నాయకులు సువేందు అధికారి,ముకుల్ రాయ్‌లపై,సిబిఐ,ఈడీలు వెంటాడినప్పటికీ, అసెంబ్లీ ఎన్నికల సమయంలో వారు బిజెపిలో చేరిన తర్వాత ఆ కేసులో ఎలాంటి పురోగతి నమోదు కాలేదన్నారు. ఇంకా ఇలా చెప్పుకుంటూ పోతే మహారాష్ట్రకు చెందిన శ్రీనారాయణ్ రాణేతో సహా అనేక ఉదాహరణలున్నాయని పేర్కొన్నారు. 2014 నుంచి ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకోవడం,కేసులు నమోదు చేయడం,అరెస్ట్ చేయడం వంటి సంఘటనలు గణనీయంగా పెరిగాయన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్(రాష్ట్రీయ జనతాదళ్), సంజయ్ రౌత్(శివసేన), ఆజంఖాన్(సమాజ్‌వాదీ పార్టీ), నవాబ్ మాలిక్, అనిల్ దేశ్‌ముఖ్(ఎన్సీపీ),అభిషేక్ బెనర్జీ(టిఎంసీ) మొదలైన ప్రముఖ ప్రతి పక్షనేతలు కేంద్ర దర్యాప్తు సంస్థలను ఇదే విధంగా ఎదుర్కొన్నారు. ఈ సంఘటనలను పరిశీలిస్తే.... కేంద్రంలోని పాలక వర్గానికి అనుబంధ విభాగాలుగా కేంద్ర దర్యాప్తు సంస్థలు పనిచేస్తున్నాయనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఇలాంటి అనేక సందర్భాలలో నమోదైన కేసులు, అరెస్ట్‌లు వాటి సమయ సందర్భాలను పరిశీలిస్తే ఎన్నికల్లో లబ్ధి పొందడమే లక్ష్యంగా ఈ దాడులు సాగుతున్నాయని,అవి రాజకీయ ప్రేరేపితమైనవని స్పష్టంగా అర్థమౌతున్నదని తెలిపారు. ప్రతిపక్షాలను అణచివేయడం, అడ్డు తొలగించుకోవడం కోసమే ప్రతిపక్ష పార్టీలకు చెందిన కీలక నేతలను లక్ష్యంగా చేసుకున్నారని,అందుకోసమే బిజెపి కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగ పరుస్తున్నదన్న ఆరోపణకు బలం చేకూరుస్తున్నదని తెలిపారు.

నరేంద్రమోదీ ప్రభుత్వంలో ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర దర్యాప్తు సంస్థల జాబితా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)కి మాత్రమే పరిమితం కాలేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల కనుగుణంగా నడుస్తూ, దర్యాప్తు సంస్థలు తమ ప్రాధాన్యతలను మార్చుకున్నాయని ఆరోపించారు. ఎస్‌బిఐ,ఎల్‌ఐసి సంస్థలకు కలిగిన నష్టం గురించి అంతర్జాతీయ ఫోరెన్సిక్ ఆర్థిక పరిశోధన సంస్థ ఒక నివేదిక ప్రచురించిందని తెలిపారు. తమ షేర్ మార్కెట్ క్యాపిటలైజేషన్లో రూ.78.000 కోట్లకు పైగా ఒక నిర్దిష్ట సంస్థలో పెట్టుబడిగా పెట్టడం వల్లనే ఎస్‌బిఐ,ఎల్‌ఐసి సంస్థలు నష్టపోయినట్లు ఆ సంస్థ తన నివేదికలో స్పష్టం చేసిందన్నారు.ప్రజా ధనాన్ని దుర్వినియోగ పరిచినప్పటికీ, సంబంధిత సంస్థల ఆర్థిక అవకతవకలపై దర్యాప్తు చేయడానికి కేంద్ర ఏజెన్సీలు ఎందుకు ముందుకు రావడం లేదు? అని ప్రశ్నించారు. అంతేగాక, దేశ ఫెడరలిజానికి వ్యతిరేకంగా యుద్ధం చేస్తున్నట్లు.. ఫెడరలిజానికి బిజెపి ప్రభుత్వం ఇంకో వ్యవస్థను ఉసిగొల్పుతున్నట్లు అనిపిస్తున్నదని పేర్కొన్నారు.

దేశ వ్యాప్తంగా గవర్నర్ల కార్యాలయాలు రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తూ రాష్ట్రాల పాలనకు అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. గవర్నర్లు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను ఉద్దేశపూర్వకంగా అణగదొక్కుతున్నారని తెలిపారు.

బిజెపియేతర పార్టీల పాలన సాగిస్తున్న తమిళనాడు,మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్,పంజాబ్,తెలంగాణ రాష్ట్రాల గవర్నర్లు,ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్లు కేంద్రం,రాష్ట్రాల మధ్య విభేదాలను పెంచే వాళ్లగా,సహకార సమాఖ్య స్ఫూర్తికి ప్రమాదకారులుగా తయారయ్యారని తెలిపారు. సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించడంలో కేంద్రం పూర్తిగా వైఫల్యం చెందిందని,అయినప్పటికీ,రాష్ట్రాలు సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శిస్తూ రాజ్యాంగ విలువలను పాటిస్తున్నాయని పేర్కొన్నారు. గవర్నర్ల వ్యవస్థ అనుసరిస్తున్న సమాఖ్య వ్యతిరేక వైఖరి పర్యవసానంగా,నేడు భారతదేశ ప్రజలు ప్రజాస్వామ్యంలో గవర్నర్ల పాత్ర ఏమిటని ప్రశ్నించడం ప్రారంభించారని తెలిపారు.

## వారం - వర్జ్యం

**6-3-2023 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాభాద్ర
చతుర్దశి మ.03-55; మఖ రా.11-56
వర్జ్యం ఉ.10-42 ల 12-27
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది. అధికారుల ఒత్తిడి.

**వృషభం:** శుభ కార్యాలకు అనుకూలం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** ఖర్చులుంటాయి. శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.

**కర్కాటకం:** ఆందోళన చెందుతారు. మిత్రులతో మనస్పర్థలు.

**సింహం:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక ఒత్తిడి ఉంటుంది.

**కన్య:** వాహన ప్రాప్తి. వ్యాపారులకు స్వల్ప నష్టాలుంటాయి.

**తుల:** వ్యాపారులకు బాగుంటుంది. ముఖ్యమైన విషయంలో సందిగ్ధత ఏర్పడుతుంది.

**వృశ్చికం:** వృత్తి ఉద్యోగాల్లో ఉన్నవారికి ప్రతికూల వాతావరణం ఉంటుంది.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు అధిక శ్రమ ఉంటుంది.

**మకరం:** సామాన్య ధన లాభాలుంటాయి. కుటుంబ సౌఖ్యం.

**కుంభం:** సంతాన ప్రాప్తి. వ్యాపారులకు బాగుంటుంది. ధన లాభ సూచన.

**మీనం:** వాహన యోగం. వ్యాపారాభివృద్ధి ఆశాజనకంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:05/03/23

DAY - SINGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 859493
2nd Prize Rs.7000/- 24729
3rd Prize Rs.3500/-
22422 22795 35712 48081 48337
54791 55204 62437 70184 92522
4th Prize Rs.200/-
2765 3742 4326 4701 5914 6216 8552
9115 9503 9702
5th Prize Rs.100/-
0008 0803 3603 3908 4533 4897 6460
8139 8779 9464
6th Prize Rs.50/-
0002 1365 3347 4464 5987 7377 9172
0194 1617 3376 4565 5989 7437 9180
0253 1721 3380 4622 6285 7526 9258
0400 1781 3412 4711 6363 7543 9297
0421 2082 3636 4747 6373 7738 9325
0463 2308 3642 4752 6429 8074 9539
0472 2310 3757 4810 6433 8277 9613
0600 2358 3780 4850 6687 8370 9813
0611 2425 3787 5224 6713 8432 9933
0680 2488 3833 5231 7103 8536 9941
0709 2649 3861 5305 7119 8605
1003 2764 3885 5565 7142 8862
1094 3133 4029 5628 7297 9056
1120 3175 4119 5886 7299 9084
1231 3177 4362 5890 7362 9090

DAY - KUIL SERIES Dr No:176
1st Prize Rs.100000/- 325486
2nd Prize Rs.7000/- 38111
3rd Prize Rs.3500/-
01706 08565 22375 41523 56648
64842 76438 79922 94630 96181
4th Prize Rs.200/-
0625 1130 2714 3197 3221 4196 4987
5452 5581 7362
5th Prize Rs.100/-
1383 3703 5245 6255 7244 7699 7857
8618 9699 9979
6th Prize Rs.50/-
0040 1390 2585 3827 5552 7645 9103
0111 1414 2752 4177 5630 7681 9244
0158 1501 2904 4181 6056 7739 9339
0236 1521 2948 4353 6500 7743 9476
0294 1589 3044 4381 6522 7762 9581
0345 1694 3045 4515 6582 7863 9814
0481 1707 3139 4619 6619 7995 9816
0530 1864 3146 4625 6646 8132 9924
0565 1922 3158 4872 6833 8144 9947
0581 1986 3165 4879 6841 8188 9975
0593 2016 3167 4898 6934 8422
0894 2169 3356 5016 7010 8541
1037 2268 3416 5041 7160 8950
1070 2401 3581 5331 7178 9034
1140 2525 3684 5353 7318 9085

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:05/03/23

DAY - ROSA SERIES Dr No:176
1st Prize Rs.100000/- 994539
2nd Prize Rs.7000/- 10451
3rd Prize Rs.3500/-
01683 24387 25303 27855 28085
36471 52082 53499 57834 99059
4th Prize Rs.200/-
0899 0995 2123 3998 5508 7115 7563
7770 7974 9902
5th Prize Rs.100/-
2002 3115 3152 3873 4039 4867 6749
8804 9296 9514
6th Prize Rs.50/-
0144 1161 2594 4235 6096 7783 9065
0216 1217 2693 4431 6119 7838 9162
0406 1282 2711 4521 6271 8024 9200
0495 1349 2742 4609 6378 8125 9387
0510 1493 2841 4647 6582 8238 9415
0544 1501 2975 4768 6614 8271 9444
0618 1548 3166 4784 6672 8279 9530
0680 1639 3190 4935 6713 8459 9856
0746 1671 3225 4995 6780 8571 9917
0759 1679 3485 5472 6812 8601 9960
0800 1829 3643 5713 7247 8630
0817 1991 3671 5810 7373 8645
0838 2065 3723 5814 7424 8664
1011 2279 3773 5948 7758 8703
1129 2315 4176 5984 7766 9050

DAY - DEAR SERIES Dr No:176
1st Prize Rs.100000/- 762954
2nd Prize Rs.7000/- 41897
3rd Prize Rs.3500/-
06297 06347 21073 37164 63400
78073 80077 80972 88943 90258
4th Prize Rs.200/-
0768 1289 1907 2675 4338 7049 7710
8773 9079 9501
5th Prize Rs.100/-
0949 2841 3647 4195 4329 5754 6185
7026 8957 9483
6th Prize Rs.50/-
0118 1841 3415 4268 5924 7046 9154
0147 1859 3451 4539 6072 7283 9179
0177 2140 3558 4555 6150 7351 9346
0282 2279 3559 4706 6178 7378 9347
0494 2383 3576 4766 6228 7706 9477
0510 2729 3692 4880 6318 7963 9485
0698 2731 3758 4923 6325 8251 9518
0785 2932 3895 5066 6406 8309 9522
0810 3107 3897 5124 6487 8533 9662
0951 3131 3976 5168 6659 8760 9761
1025 3196 3987 5200 6676 8815
1082 3204 4042 5302 6705 8831
1404 3332 4153 5739 6864 8833
1430 3363 4163 5743 7010 8879
1833 3380 4258 5749 7018 9040

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:05/03/23

DAY - THANGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 162125
2nd Prize Rs.7000/- 82649
3rd Prize Rs.3500/-
06657 07607 35644 53357 55256
56103 71869 90769 91944 94359
4th Prize Rs.200/-
3070 3383 4181 4192 4547 4751 6873
7060 7182 9087
5th Prize Rs.100/-
0152 0520 0894 2406 2696 3256 3465
5765 7577 8233
6th Prize Rs.50/-
0027 1109 2869 4297 5795 7421 8889
0057 1260 3001 4317 5801 7535 8960
0067 1384 3066 4557 5949 7551 8971
0376 1637 3114 4600 6028 7642 8988
0398 1800 3135 4650 6077 7676 9049
0427 1812 3257 4670 6126 7721 9364
0459 2088 3525 4922 6260 8047 9466
0595 2168 3577 5065 6424 8125 9738
0705 2349 3645 5070 6588 8325 9828
0755 2360 3646 5076 6751 8328 9868
0798 2475 3714 5232 6903 8360
0805 2532 3883 5249 7147 8508
0855 2620 4056 5646 7183 8587
0891 2798 4109 5673 7215 8686
1085 2829 4254 5783 7298 8837

DAY - VAIRAM SERIES Dr No:35
1st Prize Rs.50000/- 328247
2nd Prize Rs.7000/- 37128
3rd Prize Rs.3500/-
31903 35124 41105 64325 64581
71002 71695 77820 91305 98422
4th Prize Rs.200/-
0054 0469 1705 3744 5465 5581 6444
7129 8006 8629
5th Prize Rs.100/-
0419 0914 2238 4981 5438 6682 7319
7571 9045 9407
6th Prize Rs.50/-
0124 1709 3071 4232 5957 7374 9077
0509 1773 3116 4271 5985 7514 9273
0531 2060 3130 4287 6077 7597 9495
0534 2206 3136 4444 6128 7668 9557
0577 2405 3263 4564 6233 7860 9606
0605 2451 3316 5264 6284 7909 9749
0684 2469 3449 5408 6400 8222 9779
0746 2492 3564 5446 6477 8266 9792
0760 2554 3675 5490 6526 8270 9804
0860 2707 3698 5607 6624 8293 9894
0931 2743 3716 5659 6912 8675
1030 2759 3968 5662 6931 8792
1043 2794 4023 5742 6991 8895
1176 2992 4035 5882 7106 8918
1445 3052 4163 5950 7143 9058

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:05/03/23

DAY - NALLANERAM SERIES Dr No:176
1st Prize Rs.50000/- 965271
2nd Prize Rs.7000/- 45377
3rd Prize Rs.3500/-
00850 17257 20173 28390 28484
43244 75292 83079 88465 89653
4th Prize Rs.200/-
0198 4221 4606 5054 5627 5981 6087
7829 8837 9761
5th Prize Rs.100/-
0250 1033 1777 1815 2294 2554 5232
5246 6022 8303
6th Prize Rs.50/-
0060 2342 3241 4382 6028 7674 9284
0291 2400 3340 4468 6342 7702 9289
0319 2423 3412 4553 6383 7760 9366
0389 2424 3563 4721 6465 8001 9370
0417 2446 3598 4918 6580 8137 9402
0664 2517 3686 5104 6800 8356 9551
0669 2626 3727 5193 6857 8401 9696
1007 2628 3845 5331 6899 8478 9709
1426 2680 3867 5334 6948 8599 9720
1752 2736 3902 5636 7111 8792 9856
1795 2760 3974 5675 7247 8885
1843 2899 3981 5838 7325 9002
2156 2978 4025 5878 7378 9091
2266 3114 4081 5938 7389 9110
2273 3147 4306 5982 7491 9127

DAY - MANI SERIES Dr No:35
1st Prize Rs.50000/- 151581
2nd Prize Rs.7000/- 27864
3rd Prize Rs.3500/-
13586 24916 35505 42809 58407
63425 69118 84245 94076 98138
4th Prize Rs.200/-
0161 0702 1103 2186 3629 4000 5237
5301 7553 8076
5th Prize Rs.100/-
1901 3560 5455 5926 6408 7110 7984
8757 9083 9897
6th Prize Rs.50/-
0032 1978 3490 4771 5801 7098 8341
0190 2019 3561 4804 5824 7106 8374
0313 2056 3695 4821 5872 7210 8534
0325 2178 3746 4822 6074 7216 8535
0819 2199 3759 4896 6203 7316 8698
0857 2431 3791 4951 6306 7378 8971
0892 2498 4079 5051 6356 7453 9229
1071 2558 4116 5112 6373 7758 9390
1213 2730 4170 5215 6392 7789 9544
1309 2814 4273 5265 6453 7809 9790
1380 2912 4367 5500 6475 7878
1550 2994 4489 5598 6720 7993
1618 3240 4562 5681 6792 8073
1746 3337 4615 5734 6833 8106
1935 3428 4658 5752 6847 8190

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:05/03/23

DAY - KUMARAN SERIES Dr No:176
1st Prize Rs.50000/- 235787
2nd Prize Rs.7000/- 84974
3rd Prize Rs.3500/-
02483 08536 11036 31140 55201
61821 64141 71786 78785 93697
4th Prize Rs.200/-
0582 1535 1811 2446 3478 3782 3878
5127 6288 6638
5th Prize Rs.100/-
2233 2870 4949 5449 5450 5581 5593
6173 7458 8551
6th Prize Rs.50/-
0228 2272 4087 5749 6765 7607 8836
0443 2366 4100 5959 6828 7736 8924
0485 2508 4301 5981 6886 7951 9070
0644 2515 4327 6061 7008 7965 9117
0731 2741 4459 6123 7117 8043 9190
1253 2991 4619 6281 7133 8239 9357
1458 3083 4701 6302 7295 8268 9388
1482 3301 4709 6338 7318 8311 9479
1680 3342 5056 6500 7393 8372 9680
1710 3370 5112 6555 7455 8520 9740
1832 3376 5116 6562 7459 8537
1850 3426 5143 6633 7475 8602
1909 3551 5348 6748 7482 8608
1964 3614 5490 6756 7512 8686
2062 3998 5550 6762 7525 8803

DAY - VISHNU SERIES Dr No:176
1st Prize Rs.50000/- 538334
2nd Prize Rs.7000/- 48895
3rd Prize Rs.3500/-
19672 32999 37496 40595 51085
66647 74062 85151 87141 92173
4th Prize Rs.200/-
0527 1301 1580 2653 3249 5398 5826
9509 9573 9727
5th Prize Rs.100/-
0966 2939 3472 4444 5356 6133 6930
7591 7787 9880
6th Prize Rs.50/-
0088 1692 3234 4902 6767 7521 9157
0146 1948 3449 5075 6798 7679 9158
0188 2016 3480 5507 6938 7691 9200
0208 2161 3551 5591 6940 8102 9223
0234 2200 3612 5737 6973 8144 9289
0258 2257 3644 5745 7043 8162 9432
0416 2315 3904 5766 7056 8241 9576
0578 2322 4250 5881 7103 8404 9622
0682 2714 4363 6067 7148 8579 9769
0699 2841 4433 6074 7175 8697 9914
1149 2932 4472 6330 7268 8789
1224 2966 4518 6597 7311 8825
1287 3010 4586 6656 7457 8955
1496 3043 4728 6705 7501 8993
1587 3109 4869 6741 7517 9058

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:05/03/23

SWARNALAXMI SERIES Dr No:176
1st Prize Rs.50000/- 863129
2nd Prize Rs.7000/- 74345
3rd Prize Rs.3500/-
17533 28756 39615 41302 41902
52754 63501 74895 85478 96832
4th Prize Rs.200/-
0764 2156 2193 3254 3614 4600 5903
7178 7343 8847
5th Prize Rs.100/-
1004 1243 2094 2680 3785 4403 5750
7875 8380 9040
6th Prize Rs.50/-
0131 1267 3109 4719 5746 6780 8610
0207 1270 3260 4866 5800 7036 8886
0236 1279 3481 4877 5856 7049 8974
0259 1309 3604 4899 5887 7374 9022
0265 1417 3626 4936 5930 7421 9138
0452 1459 3781 4992 6019 7476 9139
0462 1730 3998 4997 6068 7596 9626
0538 1843 4023 5038 6087 7615 9693
0600 2019 4087 5248 6170 7922 9811
0604 2259 4180 5286 6201 7962 9998
0606 2651 4374 5288 6356 8014
0759 2722 4426 5315 6435 8457
0851 2834 4503 5424 6609 8478
1230 2866 4627 5511 6635 8520
1253 2910 4714 5711 6763 8549

DAY - LION SERIES Dr No:35
1st Prize Rs.50000/- 795233
2nd Prize Rs.7000/- 51744
3rd Prize Rs.3500/-
16706 27433 27993 38275 49310
51230 62556 73558 84133 95333
4th Prize Rs.200/-
0074 0627 1257 2986 4586 5267 7476
7691 7822 8818
5th Prize Rs.100/-
0187 3817 3999 5836 7013 7117 7546
8144 9606 9621
6th Prize Rs.50/-
0194 1210 3025 4121 5502 7792 9361
0200 1538 3033 4462 5512 7829 9397
0277 1735 3059 4468 5653 7832 9499
0362 1757 3167 4494 5790 7866 9519
0453 1936 3272 4502 5965 8313 9522
0607 2014 3345 4523 6066 8450 9627
0652 2127 3414 4577 6169 8523 9804
0658 2259 3491 4623 6747 8552 9825
0686 2344 3766 4726 7151 8648 9881
0714 2492 3770 4760 7565 8729 9985
0760 2634 3909 4813 7616 8754
0869 2643 3981 4890 7673 8809
0990 2718 3995 4936 7701 8982
0997 2720 4059 5187 7723 9161
1031 2737 4101 5428 7737 9257



ఆదివారం గువాహతిలో ఎంఎస్ఎంఇ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించిన కేంద్ర మంత్రి భానుప్రతాప్‌సింగ్ వర్మ

# హిప్నాటిజంలో కెసిఆర్ దిట్ట

≫ రాష్ట్రంలో ఉన్న ప్రతి మనిషిపై రూ.1,35,000 అప్పు ఉందన్నారు. స్వరాష్ట్రం సాధించుకున్న సమయంలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం ఇప్పుడు అప్పులలో ఉందని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో భారీ ప్రాజెక్టుగా చెప్పుకుంటున్న సీతారామ ప్రాజెక్టు నీళ్ళతో పాలేరు ప్రజలు కాళ్ళు ఎప్పుడు కడుగుతారో చెప్పాలని అధికార పార్టీ నేతలను ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభల్లోనూ అసెంబ్లీ సాక్షిగా చేసిన వాగ్దానాలు అమలు కాలేదన్నారు. కేసీఆర్, కేటీఆర్‌ను నమ్మి టీఆర్ఎస్‌లో చేరానని, ఆ తర్వాత చెప్పిన మాటలు విని తనను ఇబ్బందులకు గురి చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే దానికి సమాధానం చెబుతారని తెలిపారు. కేసీఆర్ మాయ మాటలు ప్రజలు నమ్మరని, రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల కురుక్షేత్రంలో అధికార పార్టీని మట్టి కరిపించడమే లక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తానని 2వ సారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇంతవరకు రూ. 5లక్షల మందికి రుణమాఫీ చేశారని, ఇంకా 31లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉందన్నారు. ఇంకా ఎన్నికలకు 7నెలల సమయం ఉందని ఎప్పుడు రుణమాపీ చేస్తారని ఆయన ప్రశ్నించారు.

# 8నుంచి పురపాలక మహిళా వారోత్సవాలు

≫ సిబ్బంది, స్వయం సహాయక సంఘాలు సభ్యులు, పారిశుధ్య కార్మికులు, వివిధ ఎన్‌జిఓల సిబ్బందితో ఈ మహిళా దినోత్సవ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపింది. వారం పాటు నిర్వహించే ఈ మహిళా వారోత్సవాల్లో క్రీడా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలకు హెల్త్ క్యాంపుల నిర్వహణ, వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సన్మానం వంటి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు మంత్రి కెటిఆర్ తెలిపారు. దీంతో పాటు పురపాలికల్లో ఏదైనా ఒక రంగంలో ముఖ్యమంత్రి డ్రై కంపోస్టు, కిచెన్ కంపోస్టింగ్, నీటి సంరక్షణ లాంటి మొదలైన రంగాల్లో ఆదర్శవంతమైన పద్ధతుల్లో ముందకువెళ్తున్న పురపాలికల సిబ్బంది, పట్టణంలోని మహిళలను ప్రత్యేకంగా గుర్తించి వారిని సన్మానించాలని సూచించారు. దీంతో పాటు పట్టణాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో తయారైన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాల క్యాంపులు నిర్వహించాలని, ప్రభుత్వ రుణాలు, సబ్సిడీల వంటి వాటిని వినియోగించుకుని స్వయం సమృద్ధి సాధించిన వీధి వర్తకుల నుంచి మొదలుకొని మహిళా వ్యాపారవేత్తల వరకు వివిధ రంగాలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రత్యేకంగా గుర్తించాలని మంత్రి సూచించారు. కంటి వెలుగు ద్వారా పురపాలక శాఖలోని మహిళా ఆరోగ్య సంరక్షణ, మహిళా సాధికారికత వంటి అంశాలపై ప్రత్యేక సమావేశాలు, చర్చాగోష్టులను నర్విహించి మరింత అవగాహన పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. దీంతో పాటు ఈ వారోత్సవాల్లో మహిళలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసే కార్యక్రమాలను కూడా సిద్ధం చేయాలన్నారు. వారం పాటు జరిగే ఈ సంబరాలు వివిధ శాఖలో పనిచేస్తున్న ఉన్నతాధికారులను, విభాగాధిపతులను, మహిళా జిల్లా కలెక్టర్లను, పోలీసు ఉన్నతాధికారులు, మహిళా జడ్జీలవంటి వారికి ప్రత్యేక అధిథులుగా ఆహ్వానించి ఈ కర్యక్రమాలను నిర్వహించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని మంత్రి కెటిఆర్ అధికారులకు సూచించారు. మార్చి 8వ తేది నుంచి వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలన్నింటిని ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ప్రణాళికతో ముందుకు పోవాలని, ఈ మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను మంత్రి కోరారు.

# గవర్నర్, మంత్రి హరీష్ ట్వీట్ వార్

≫ రాలేదని,ఇప్పుడు మెడికల్ కాలేజీల విషయంలోనూ అలాంటి అబద్దాలు,ఆరోపణలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఢిల్లీ ఎయిమ్స్ స్థాయిలో ఉండాల్సిన బీబీనగర్ ఎయిమ్స్, ఎందుకు అధ్వాన్నంగా ఉంది? అని ప్రశ్నించారు. ఎయిమ్స్ అభివృద్ధి కోసం రూ.1365 కోట్లు నిధులు మంజూరు చేయాల్సి ఉన్నా. ఎందుకు రూ.156 కోట్లే తెలంగాణకు మంజూరు చేయటానికి గల కారణం ఏంటని ప్రశ్నించారు. గుజరాత్ ఎయిమ్స్‌కు 52శాతం,తెలంగాణ 11.4శాతం నిధులు ఇచ్చిన కేంద్రం తెలంగాణపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణ గవర్నర్ తన పంథాను మార్చుకుని ట్రైబల్ యూనివర్సిటీ,రైల్ కోచ్‌లు ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తే తెలంగాణ ప్రజలకు మేలు చేసిన వారవుతారని హరీశ్ సూచించారు.

# సాత్విక్ నార్సింగి కాలేజి విద్యార్థి కాదా?

≫ ఒక కళాశాల పేరుపై ఇచ్చి మరో ప్రాంతంలోని తమ కళాశాలల్లో చదివిస్తున్నట్లు మా విచారణలో స్పష్ట మైందని, ఈ విషయంపై ఉన్నతాధికారులకు సమగ్రమైన రిపోర్టును ఇవ్వబోతున్నట్లు తెలిసింది. ఈ విషయంపై విచారణ కమిటీ సాత్విక్ తల్లిదండ్రులను కూడా విచారిస్తే తమకు నార్సింగి కళాశాల పేరుపైనే అడ్మిషన్ ఇస్తున్నట్లు రశీదు కూడా ఇచ్చారని తెలిపినట్లు సమాచారం.

నార్సింగి శ్రీచైతన్య కళాశాలలో విద్యార్థులను వేధిస్తున్న మాట వాస్తవమేనని కమిటీ నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. వందలాది మంది విద్యార్థులను ఓ బడా అపార్టుమెంట్ తీసుకొని ఇరుకైన గదుల్లో ఖైదీల్లా బందీ చేసి 12.నుంచి 14.గంటల పాటు చదువాలని ఒత్తిడి చేయడం, సరైన మార్కులు రాని వారికి కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన బాధ్యతను మరిచి భౌతిక దాడులు చేయడం, కించపరిచేలా దూషించడం దారుణమైన విష యమని విద్యావంతులు మండి పడుతున్నారు. అహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠ్యాంశాలు బోధించి, వారికి రోజులో కనీసం గంట సమయం ఆటలు ఆడు కునే వెసలు బాటు కల్పిస్తే శారీరక, మానసిక ఉల్లాసం పొంది ఉత్సాహంగా చదువుకునే అవకాశం ఉందని, చదువు ఒక్కటే జీవితమని, చదువు లేకపోతే జీవితం లేదన్న భయం, భ్రమల్లో విద్యార్థులను ఉంచడంసరైంది కాదన్న అభిప్రాయాలు వస్తున్నాయి. ఇంటర్‌బోర్డు అధికారులు, తెలంగాణ విద్యాశాఖ ఈ అంశంపై ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

# గుండెపోటుతో ఇంటర్ విద్యార్థి మృతి

**బోనకల్, మార్చి 5, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మరీదు రాకేష్ (18) శనివారం రాత్రి గుండెపోటుతో మరణించిన సంఘటన చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మరీదు బీస్‌కి ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిలో ఒక కుమారుడు వ్యవసాయ పనిలో నిమగ్నం కాగా, రెండో కుమారుడు మరీదు రాకేష్ మధిరలోని ఓ ప్రయివేట్ జూనియర్ కళాశాల ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. కాలేజికి వెళ్ళి వచ్చిన అనంతరం ఇంట్లో రాత్రి ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందాడు. చేతికొచ్చిన కుమారుడు చనిపోవడంతో తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎఇ పరీక్ష

73.5 శాతం మంది అభ్యర్థులు హాజరు

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 జిల్లాల్లో నిర్వహించిన అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆది వారం 162 కేంద్రాల్లో ఏఈ పరీక్షను ఓఎంఆర్ విధానంలో నిర్వహించగా.. 73.5 శాతం మంది హాజరైనట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. రాష్ట్రంలోని వివిధ శాఖల్లోని ఇంజనీర్ పోస్టులతోపాటు టెక్నికల్ ఆఫీసర్ అండ్ జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ పోస్టులకు టీఎస్‌పీఎస్సీ గత ఏడాది సెప్టెంబర్ 12న నోటిఫికేషన్ నంబర్ 16-2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. మొత్తం 837 పోస్టులకు టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఈ పరీక్షకు 74,478 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 68,257 మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. వారిలో ఆదివారం నిర్వహించిన మొదటి సెషన్‌కు 55,189 మంది(74.10శాతం) హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన సెషన్‌కు 54,917 మంది (73.73శాతం) హాజరైనట్టు కమిషన్ పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షను కమిషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ నుంచి ఛైర్మన్ బి జనార్ధన్‌రెడ్డి, సభ్యులు పర్యవేక్షించారు. పరీక్ష నిర్వహణకు 3557 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేయగా.. 56 మంది లైజన్ ఆఫీసర్లు.. మరో 162 మంది అసిస్టెంట్ లైజన్ ఆఫీసర్లను నియమించారు. రాష్ట్రంలో ఎక్కడా ఎటువంటి సంఘటన జరగకుండా పరీక్షను ప్రశాంతంగా నిర్వహించినట్టు టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ బి.జనార్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# చెరుకు సుధాకర్‌ను బెదిరిస్తున్న ఎంపి కోమటిరెడ్డి!

## వెంకటరెడ్డి వ్యాఖ్యలతో కలకలం

## సోషల్ మీడియాలో ఫోన్ ఆడియో రికార్డు క్లిప్ వైరల్



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** ఎప్పుడూ ప్రభుత్వ విధానాలతోపాటు కాంగ్రెస్ పార్టీ వ్యవహారశైలి, నాయకుల పనితీరుపై విమర్శించే ఎంపి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి తాజాగా పిసిసి ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌ని, అతని కుమారుడు సహాస్‌ను, ఆసుపత్రిని తన అభిమానులు కూల్చి వేస్తారంటూ, చంపుతారని బెదిరింపులకు పాల్పడడం జిల్లా రాజకీయాల్లో దుమారం రేపుతోంది. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా కాంగ్రెస్‌ను విమర్శించే బిజెపిలో చేరగా ఆయన అన్న కోమటిరెడ్డి మాత్రం హస్తం పార్టీలోనే ఉంటూ ఆ పార్టీని ఇబ్బందిపెట్టేలా మాట్లాడుతూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. ఇప్పటివరకు ఆరోపణలు, విమర్శలు మాత్రమే చేసిన కోమటి రెడ్డి తాజాగా చంపుతానంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. పిసిసి ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్‌ను చంపేందుకు తన అనుచరులు తిరుగుతున్నారని వారం కంటే ఎక్కువ రోజులు బతకడం కష్టమంటూ సుధాకర్ కొడుకు సుహాస్‌కు స్వయంగా ఫోన్‌చేసి హెచ్చరించారు. ఇందుకు సంబంధించిన ఫోన్‌కాల్ ఆడియో వైరల్‌గా మారింది. కోమటిరెడ్డి ఫోన్‌చేసి ఇష్టమొచ్చినట్లు నోరు పారేసుకున్నారు. సుధాకర్‌ను చంపేందుకు వంద వెహికిల్స్‌లో తిరుగుతున్నారు. నిన్ను చంపుతారు. నీ హాస్పిటల్‌ను కూలగొడుతారు. నేను లక్షల మందిని బతికించాను. వారం దరినీ నేను కంట్రోల్ చేయలేను. వాడు(చెరుకు సుధాకర్) వాడు జైల్లో పెడితే నేను ఒక్కడినే పోయాను. అతన్ని ఎవరూ పట్టించుకోలేదు. ప్రజల్లో తిరిగినా నాపై స్టేట్‌మెంట్ ఇస్తే ఊరుకోం. చంపేయడం ఖాయం అని కోమటిరెడ్డి అల్టిమేటం జారీ చేశారు. కోమటిరెడ్డి బెదిరింపులు జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. సుధాకర్‌పై తీవ్రపదజాలంతో దూషించడాన్ని తప్పుబడుతున్నారు.

**దుమారం రేపుతున్న కోమటిరెడ్డి వ్యాఖ్యలు..**

తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ 60 సీట్లు రావని, హంగ్ అసెంబ్లీ ఏర్పడుతుందని కోమటిరెడ్డి అన్నారు. దీంతో ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కలవక తప్పదన్నారు. కాంగ్రెస్‌కు ఒంటరిగా 40నుండి50 సీట్లు వస్తాయని తెలిపారు. అయితే కోమటిరెడ్డి వ్యాఖ్యలను చెరుకు సుధాకర్ ఖండించారు. దీంతో ఆగ్రహానికి గురైన కోమటిరెడ్డి, సుహాస్‌కు ఫోన్‌చేసి బెదిరించాడనే ప్రచారం జరుగుతుంది. కాగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీలో రాజకీయ దుమారం రేగుతోంది. పొత్తులపై కోమటిరెడ్డి వ్యాఖ్యలతో కాంగ్రెస్ సీనియర్ నేతలు రగిలిపోతున్నారు. పార్టీకి నష్టం కలిగించేలా కోమటిరెడ్డి మరో వివాదంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చస్తారంటూ బెదిరించిన ఆడియో వైరల్ పిసిసి ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ కుమారుడు డాక్టర్ సుహాస్‌కు ఫోన్‌చేసి మీ ఇద్దరిని తన అభిమానులు చంపుతారని వంద వెహికిల్స్‌లో తిరుగుతున్నారని వారం రోజుల్లో చంపేస్తారని తీవ్ర పదజాలంతో బెదిరించిన ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. నిన్న మొన్న పార్టీలోకి వచ్చి నన్ను విమర్శిస్తాడా వాడిని వదిలేది లేదన్నారు. వాడు క్షమాపణ చెప్పకపోతే వాడిని చంపుతారని, ఇంటి పార్టీ ఏందిరా.. అతను పిడి యాక్టు కేసులో జైల్లో పెడితే తాను ఒక్కడినే వెళ్లి పరామర్శించానని, కౌన్సిలర్‌గా గెలవనోడు పదేపదే నన్ను విమర్శించడం ఏమిటంటూ కోమటిరెడ్డి మండిపడ్డారు.

25ఏళ్ల రాజకీయ జీవితంలో లక్షల మందిని బతికించిన నేను వారిలో చాలా మంది ఇప్పటికే తనపై చెరకు సుధాకర్ చేసిన విమర్శల పట్ల మండిపడుతూ అతడిని చంపుతామంటూ బయలుదేరారని, తాను ఎంతమందిని అపుతానని, నిన్ను కూడా చంపేస్తారు. నీ హాస్పిటల్ ఉండదు అని ఫోన్‌లో సుహాస్‌ను బెదిరించిన ఆడియో ఫోన్‌కాల్ రికార్డు వైరల్‌గా మారిపోయింది.

# ప్రీతి ఆత్మహత్యకు అసలు కారణం?

- **డెడ్‌బాడీలను మాయం చేసే చిల్లర సంస్కృతి ఈ ప్రభుత్వానిది..**
- **సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి**
- **బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** మెడికో ప్రీతి ఆత్మహత్య ఎలా జరిగిందో ఇంతవరకు ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదో చెప్పాలని, అలాగే డెడ్‌బాడీలను మాయం చేసే చిల్లర సంస్కృతి ఈ ప్రభుత్వానిదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. ఈఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ నిర్వహించాలని ఆయన డిమాండ్‌చేశారు. ఆదివారం జనగామ జిల్లా కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామం, గిర్నితండా గ్రామానికి చెందిన మెడికో ప్రీతి కుటుంబ సభ్యులను బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పరామర్శించారు. మెడికో ప్రీతి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితుల గురించి బండిసంజయ్ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెడికో ప్రీతి ఘటనపై మంత్రి కేటీఆర్, కేసీఆర్‌లు ఎందుకు స్పందించలేదో చెప్పాలన్నారు. గిరిజన కుటుంబానికి చెందిన ప్రీతి ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. పనికిమాలిన అంశాలపై ట్విట్లు చేసే కేటీఆర్ మెడికో ప్రీతి విషయమై ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. ప్రీతి డెడ్‌బాడీని నిమ్స్ నుంచి వరంగల్‌కు రహస్యంగా తీసుకువెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో హోంమంత్రి ఎవరున్నారో తెలియదన్నారు. పాతబస్తీకే హోంమంత్రి పరిమితమయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలు, మహిళలపై దాడుల ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కానీ ప్రభుత్వం నుంచి స్పందనలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోజరుగుతున్న ఘటనపై ప్రభుత్వం ఎందుకు సమీక్షలు చేయడంలేదని ఆయన ప్రశ్నించారు. కాగా, బండిసంజయ్ రాకతో గిర్నితండాలో ప్రీతి ఇంటిదగ్గర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బండిసంజయ్‌ను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ స్థానిక నాయకులు యత్నించగా ఈ క్రమంలో వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రవీంద్రనాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్‌నాయక్, నాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ, ఉపాధ్యాయులకు జూలై 1 నుంచి జీతాలు చెల్లించండి

ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయండి

సిఎం కెసిఆర్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ లేఖ

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** తక్షణమే వేతన సవరణ సంఘం(పిఆర్‌సి) ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెరిగిన ధరలకు అనుగుణంగా జూలై 1వ తేదినుంచి జీతాలు చెల్లించాలని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయలని కోరుతూ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు సిఎంకు బహిరంగ లేఖ రాసారు. ఈ నెల 9న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించబోతున్నారనే సమాచారం మా దృష్టికి వచ్చిందని, ఈ నేపథ్యంలో దీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న అంశాలను బిజెపి తెలంగాణ శాఖ పక్షాన మీ దృష్టికి తీసుకుని వస్తున్నామన్నారు. జీతాలను సక్రమంగా చెల్లించకుండా వారి హక్కులను కాలరాస్తున్నారన్నారు.

ఉద్యోగులకు చెల్లించాల్సిన 4 డిఏలను కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారని లేఖలో పేర్కొన్నారు. స్వరాష్ట్రంలో సిఆర్ బిస్వాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన తొలి పిఆర్‌సి నివేదిక అమలులో చేసిన జాప్యం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు 21 నెలల పాటు పెంచిన జీతాన్ని నష్టపోయారన్నారు. ఈ యేడాది జూన్ 30 నాటితో మొదటి పిఆర్‌సి గడువు సైతం ముగియబోతుందన్నారు. జూలై 1, 2023 నుంచి కొత్త పిఆర్‌సి అమలులోకి రావాలన్నారు. కానీ ఇప్పటివరకు కనీసం పిఆర్‌సి కమిషన్‌ను నియమించకపోవడం సహించరాని విషయం అన్నారు. పిఆర్‌సిని ఎట్లా అమలు చేస్తారు? మీ వైఖరి చూస్తుంటే ఏదో విధంగా జాప్యం చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్‌సిని ఎగ్గొటాలనే ధోరణి కనిపిస్తుందన్నారు. ఈ విషయంలో మీరు అనుసరిస్తున్న వైఖరి మాత్రం ఏ మాత్రం సమర్ధనీయం కాన్నారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి అమలు చేయడంలోన ప్రధాన పాత్ర పోషిస్తున్న ఉద్యోగుల పట్ల కక్షపూరిత ధోరణి సరికాదన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే కొత్త పిఆర్‌ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు మూడునెలల గడువు విధించి నివేదిక తెప్పించుకుని ఈ యేడాది జూలై కొత్త పిఆర్‌సి అమలు చేయాలని కోరుతున్నామన్నారు. లేని పక్షంలో ఉద్యోగ, ఉపాధ్యాయ పక్షాన బిజెపి ఉద్యోమిస్తుందన్నారు. గత సాధారణ ఎన్నికల్లో, ఆ తరువాత మీరు ఇచ్చిన హామీల్లో 99శాతం నేటికి అమలు కాలేదన్నారు.

ఇచ్చినహామీలను అమలు చేయడానికి కొద్ది నెలల సమయం మాత్రమే మిగిలి ఉందన్నారు. అయినప్పటికీ నేటికి రైతులకు ఇచ్చిన రుణమాఫీ, ఉచితంగా యూరి, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగభృతి, దళితబంధు, మూడెకరాల భూమి, గిరిజనబంధు, చేనేత బంధు, డబుల్ బెడ్ రూం ఇళ్లు తదితర వాటిని అమలు చేయాలన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేలా నిర్ణయం తీసుకోవాలని బిజెపి శాఖపక్షాన డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారీ ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని, జరగబోయే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

# ఈశాన్య రాష్ట్రాలను మోడీ అష్టలక్ష్మి రాష్ట్రాలుగా అభివృద్ధి చేస్తున్నారు

బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** దేశంలో ఈశాన్య రాష్ట్రాలను ప్రధానమంత్రి నరేంద్రమోడి అష్టలక్ష్మి రాష్ట్రాలుగా అభివృద్ధి చేస్తున్నారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. కానీ కాంగ్రెస్ సర్కార్ మాత్రం చిన్నచూపు చూసిందన్నారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా అస్సాం రాజధాని గుహవటిలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాల నుంచి తీవ్రవాదాన్ని తొలగించి, వెనుకబాటు తనాన్ని తొలగించి అభివృద్ధిని కొత్త పరుగులను పెట్టిస్తున్నారన్నారు. అందుకే త్రిపుర, నాగాలాండ్, మేఘాలయా రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజలకు బిజెపికి బ్రహ్మరథం పట్టారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏలినంత కాలం మాఫియా, గుండాయిజం రాజ్యామేలితే హిమంత బిశ్వశర్మ వచ్చిన తరువాత దేశభక్తి, అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ఇలాంటి నిరాడంబర ముఖ్యమంత్రులు కేవలం బిజెపిలో మాత్రమే ఉన్నారన్నారు. పట్టుదలతో అవినీతి రహిత పారదర్శక పాలన వల్ల భారతదేశం ప్రపంచదేశాలకు మార్గదర్శకంగా మారుతుందన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి దేశప్రజలు మోడి నేతృత్వంలో సర్కార్‌ను ఎన్నుకునేందుకు సిద్దంగా ఉన్నారన్నారు.



# సర్కారీ గొర్రెల కోసం ఎదురుచూపులు

## డబ్బు కట్టి నెలలు గడచినా రాని యూనిట్లు

## పెరిగిపోతున్న అప్పులు, వడ్డీల భారం

## అసంతృప్తిలో లబ్ధిదారులు

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** తెలంగాణలో గొర్రెల పంపిణీ ఒక ప్రహసనంగా తయారైంది. డబ్బులు కట్టి నెలల తరబడి అయినా యూనిట్ల జాడ మాత్రం కానరావడం లేదు. దీంతో అప్పుల భారం పెరుగుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అర్జంటుగా డబ్బులు కట్టాలంటే అందికాడికి అప్పులు తెచ్చి అప్పటి కప్పుడు డీడీలు తీసి ఇచ్చామని, అయినా ఇప్పటి వరకూ గొర్రెలకు అతీగతీ లేకుండా పోయిందని వాపోతున్నారు. గొర్రెల యూనిట్లు ఎప్పుడు ఇస్తారా అని లబ్దిదారులు ఎదురు చూపులు చూస్తున్నారు. అయితే ఏప్రిల్ తర్వాత గొర్రెలను పంపిణీ చేస్తామని అంటున్నారు పశుసంవర్ధక శాఖ అధికారులు. కాగా రాష్ట్రంలోని 3.50 లక్షల మంది గొర్రెల కాపరులకు 6,125 కోట్ల రూపాయల వ్యయంతో గొర్రెలను పంపిణీ చేయనున్నట్లు గత ఏడాది పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రకటించారు. ఈ మొత్తం వ్యయంలో లబ్దిదారుల వాటా కింద ఒక్కొక్కరికి 25 శాతం చొప్పున 1,531.25 కోట్ల రూపాయలు పోను మిగిలిన 4,593.75 కోట్ల రూపాయలను రుణంగా తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకుగాను జాతీయ సహకారాభివృద్ధి సంస్థ (ఎన్‌సిడిసి) సైతం 4,564 కోట్ల రూపాయల మేర రుణం మంజూరుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మరోపక్క ఇతర రాష్ట్రాల్లో గొర్రెల ధరలు పెరగినందున ఆమేరకు పెరిగిన భారాన్ని పశు సంవర్ధక శాఖ భరించకుండా లబ్దిదారులపై భారం మోపింది. గొర్రెల పథకం ప్రారంలో 21 జీవాలను (20 గొర్రెలు, ఒక పొట్టేలు) ఒక యూనిట్‌గా పరిగణించి దాన్ని 1.25 లక్షల రూపాయలకు తొలివిడతగా గొర్రెలను పంపిణీ చేశారు. ఆ సమయంలో లబ్దిదారుడు యూనిట్‌కు తన వాటా కింద 31 వేల రూపాయలను చెల్లించారు. అయితే ధర పెరిగాయనే నెపంతో గత ఏడాది రెండోవిడత వచ్చేసరికి యూనిట్ ధరను 1.75 లక్షల రూపాయలకు చేసి, ఇందులో లబ్దిదారుల వాటాను 43,750 రూపాయలకు పెంచారు. దీంతో 31 వేల రూపాయల డీడీలు తీసి ఇచ్చిన వేలాది మంది లబ్దిదారులు మరల మిగిలిన 12,750 రూపాయలకు మరల డీడీలు తీసి ఇచ్చారు. అయినా వారికి కూడా గొర్రెల పంపిణీ జరగ లేదు. ఇంకా 3.50 లక్షల మంది గొల్ల కురుమలకు గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాల్సి ఉండగా, ఇందుకుగాను 6,125 కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని అధికారవర్గాల అంచనా. ఇందులో 4,594 కోట్ల రూపాయల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. వీరిలో డీడీలు తీసిన దాదాపు 30 వేల మందికి జనవరిలో గొర్రెలను పంపిణీ చేస్తామని పశుసంవర్ధక శాఖ ప్రకటించినా ఇంత వరకూ వాటి ఊసే లేదని అంటున్నారు. చేసిన అప్పులకు మాత్రం వడ్డీలు పెరిగి భారం పెరిగిపోతోందని పలువురు వాపోతున్నారు.

# అమాయకులను కబళిస్తున్న అడ్డగోలు స్కీంలు

## సోషల్ ట్రేడింగ్ నెట్‌వర్క్, ఫ్యూచర్ బిజినెస్, బిట్‌కాయిన్స్, అమెరికన్ డాలర్ బిజినెస్‌ల పేరిట ఆశావహులకు టోకరా

## లక్షల సంఖ్యలో బాధితులు.. అయినా కళ్లు తెరవని పోలీసు విభాగాలు

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** మల్టీ లెవల్ మార్కెటింగ్ మయాజాలం. లేనిది వున్నట్లు, ఉన్నది లేనిదిగా చూపుతూ, బ్యాంకు ఖాతాల్లో వున్నదానికి పదిం తలు వున్నట్లుగా చెబుతూ దేశ వ్యాప్తంగా లక్షలాది మందిని ముంచుతున్న మాయగాళ్ల జాదు ఇది. ఉమ్మడి ఎపి పోలీసుల పుణ్యమాని పదేళ్ల క్రితమే కనుమరుగైన మ ల్టీ లెవల్ మార్కెటింగ్ వ్యాపారం రెండేళ్లుగా మళ్లీ మొదలవడంతో పాటు ఏకంగా వేల కోట్ల రూపాయలను కొల్లగొడుతున్న వైనం ఇప్పుడు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రా ల పోలీసు విభాగాలలో చర్చనీయాంశంగా మారింది. సోషల్ ట్రేడింగ్ నెట్ వర్క్, ఫుచర్ బిజినెస్, అమెరికన్ డాలర్ బిజినెస్, బిట్ కాయిన్స్‌ల పేరిట కొందరు మోసగాళ్లు చేస్తున్న గోల్‌మాల్ వ్యవహారాల వల్ల ఓవైపు లక్షల సంఖ్యలో అమాయకులు, ఆశావహులు, అత్యాశపరులు నిండా మునుగుతుండగా మరోవైపు ఈ వైట్ కాలర్ కేసులు పోలీసులకు తలనొప్పిగా మారుతున్నాయి. తాజాగా సైబరాబాద్ పోలీసులకు చిక్కిన ఓ ముఠా దేశ వ్యాప్తంగా లక్షల మందిని మోసం చేసి వందల కోట్ల రూపాయలకు పైగా ముంచిన వైనం అతిపెద్ద సంచలనంగా చెప్పాలి. ఈ కేసులో కొందరు నిందితులు పట్టుబడి వారి బ్యాంకు ఖాతాల్లో వున్న కొంత నగదు జప్తు అయినా వారు దోచుకున్నదాంట్లో ఇది అత్తెసరుగానే వుందని చెప్పాలి.

మనీ సర్క్యులేషన్, మల్టీ లెవల్ మార్కెటింగ్ మాఫియా ఆగడాల గురించి తెలియని వారండరు. 15 ఏళ్ల క్రితం ఉమ్మడి ఎపితో పాటు దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రా ల్లో ఈ మాఫియా చెలరేగిపోయి అమాయకులను, చిరు వ్యాపారులను నిండా ముంచి వేల కోట్ల రూపాయలను దండుకున్న వైనం అప్పట్లో సంచలనంగా నిలిచింది. ఇందుకుగానూ ఈ మాఫియాకు చెందిన కొందరు తెలివిగా రంగంలో దిగి ఏదో ఒక వ్యాపారం ప్రారంభించి, చవకగా వస్తువులను అమ్మడం కొనసాగించారు. ఆనక ఒక లాటరీ టికెట్టు అమ్మి, ఈ టికెట్టు కొన్న వారు మరో ముగ్గురి చేత లాటరీ టికెట్లు అమ్మేలా చేశారు. ఇలా ఆ ముగ్గురు మరో ముగ్గురి చేత. ఆ తరువాత వచ్చే తొమ్మిది మంది తలా ముగ్గురి చేత టికెట్లు విక్రయించేలా చేసి మొదటి వరుసలో వున్న వారికి కొంత నగదు ఇచ్చి, కొత్త వారిని చేర్పించారు. ఇలా ఏడాదికి పైగా వ్యాపారం చే సిన మోసగాళ్లు మొదటి వరుసలో వున్న వారికి కొంత మేర లాభాలు వచ్చేలా చేసి ఆయా ప్రాంతాలలో తమ గురించి మంచిగా ప్రచారం చేసుకుని, కోట్లాది రూపా యలను పోగేసుకున్నారు. దీని తరువాత తమ సంస్థల్లో వేల సంఖ్యలో సభ్యులు చేరి వసూళ్లు కోట్లాది రూపాయలు దాటాక బిచాణా ఎత్తివేసి చివరి వరుస వారికి గు ండు సున్నా మిగిల్చి ఉడాయించారు. ఈ క్రమంలోనే పలు విదేశీ ఔషధ కంపెనీలు కూడా ఈ వ్యవస్థలో అడుగిడి భారత్‌లోని పలు నగరాలలో అమాయకులను నిం డా ముంచాయి. చవకగా మందులు ఇస్తామని నమ్మించే ఔషధ కంపెనీలతో పాటు అన్ని రోగాలను నయం చేస్తామని చెప్పిన జపాన్ పరుపుల కంపెనీలు, లండన్‌కు చెందిన ఓ కారు కంపెనీ ఇండియాలో మోసాలకు తెరలేపాయి. ఇందులో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది జపాన్ పరుపుల గురించి. ఈ పరుపులపై పడుకుని నిద్రపోతే సర్వ రోగాలు నయమవుతాయని ఆ పరుపుల కంపెనీ అప్పట్లో భారత్‌లో ప్రచారం చేయగా, ఇది నిజమని నమ్మిన జనం ఫోలోమంటూ వేలాది రూపాయలు చెల్లించి ఈ పరుపులను ఎగబడి కొన్నారు. అయితే ఇందులో ఏదో మతలబు వుందని గ్రహించిన సిఐడి అధికారులు ఈ పరుపులను పరిశీలించగా ఇదంతా మోసమని తేల్చడంతో పరుపుల నిర్వాహకులను కటకటాల్లో నెట్టారు. ఈ ముఠాను అరెస్టు చేసే క్రమంలో పోలీసులు ఎన్నో ఒత్తిళ్లను, సవాళ్లను ఎదుర్కొన్నా అన్నింటిని అధిగమించి నేర గాళ్లను జైలుకు పంపడంలో విజయం సాధించినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగి పోయింది. దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో లక్షలాది మంది వందల కోట్ల రూపాయలను పోగొట్టుకున్నారు. ఇక పోలీసులు కూడా బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయలేక పోయారు. వీటికి సంబంధించి వేలాది కేసులు దేశ వ్యాప్తంగా అనే క నగరాలలో ఇప్పటికీ ఆయా కోర్టుల్లో కొనసాగుతున్నాయి.

ఇదంతా గతం. ఇక వర్తమానం విషయానికి వస్తే గడచిన రెండేళ్లుగా సోషల్ ట్రేడింగ్ నెట్ వర్క్, మల్టీ లెవ ల్ మార్కెటింగ్, ఫూచర్ బిజినెస్, బిట్ కాయిన్స్‌ల పేరిట ఉత్తరాది, తూర్పు రాష్ట్రాలకు చెందిన నేరగాళ్లు మాఫియాగా ఏర్పడి దేశ వ్యాప్తంగా అమాయకులను, చిరు వ్యాపారులను నిండా ముంచుతున్న ఉదంతాలు ఎక్కువవుతున్నాయి. ఈ ముఠాలు మొదట ఇంటర్‌నెట్ లేదా సోషల్ మీడియాలో అమాయకులు, చిరు వ్యాపారులు, ఆశావహులు, అత్యాశపరులకు తెలివిగా ఎర వేస్తారు. ఐదు వేల రూపాయలు మొదలు లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెడితే నెలకు మూడు వేల రూపాయల నుం చి ఐదు వేల రూపాయల వరకు ఆదాయం సమకూరేలా చేస్తాం...అంటు ఆకర్షనీయమైన ప్రకటనలు ఇస్తారు. ఇది నిజమని నమ్మే కొందరు సదరు నేరగాళ్ల చెప్పినట్లు గా వారు చెప్పే బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తారు. దీని తరువాత అసలు మోసానికి తెరలేస్తుంది. మొదట్లో ఐదారు నెలలు ముందుగా చెప్పినట్లు చెల్లింపులు చేస్తారు. ఆ తరువాత ఒక్కో సభ్యుడు కనీసం ముగ్గురి నుంచి ఐదుగురు సభ్యులను చేర్పించి, వారిచేత తలా లక్ష రూపాయల నుంచి ఐదు లక్షల రూపాయల వరకు డిపాజిట్లు చేయించాలని మెలిక పెడతారు. ఇందులో నుంచి కూడా కొంత కమీషన్ ఇస్తామని చెబుతారు. ఇది కూడా నిజమని నమ్మే అమాయకులు మాఫియా ముఠాలకు సంబం ధించిన వ్యక్తులు చెబుతున్నట్లుగా వేలాది మందిన సభ్యులుగా చేర్పిస్తూ వారు కోరినంత సొమ్మును అప్పచెబుతున్నారు.

అయితే ఇంత కాలం అంతా సవ్యంగా సాగుతు ండగా ఆరేడు నెలలుగా సోషల్ ట్రేటింగ్ నెట్ వర్క్‌లో వున్న సభ్యులకు చెల్లింపులు ఆగిపోయిన తరువాత బాధితులు తాము మోసపోయామని లబోదిబోమంటున్నా రు. దీనిపై ఈ నెట్ వర్క్‌లో సభ్యులుగా వున్న వారు కొద్ది రోజులు మౌనంగా వున్నా తమ సహచరుల ఒత్తిళ్లు భరించలేక పోలీసులను ఆశ్రయించసాగారు. దీనిపై దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాలలో నిత్యం పోలీసులకు ఫిర్యాదులు అందుతూనే వున్నాయి. ఇందులో తెలుగు రాష్ట్రాలు కూడా వున్నాయి. ఈ తరహా మోసాలు దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో వెలుగు చూస్తున్నా పోలీసు విభాగాలు సమిష్టిగా కఠిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వున్నాయి. అన్ని రాష్ట్రాల పోలీసు విభాగా లు ఈ విషయంలో ఇకనైనా కఠిన చట్టాలు తీసుకువచ్చి, నేరగాళ్లకు కఠిన శిక్షలు పడేలా చేయాల్సి వుంది.

**పోలీసులు ఎంత చెబుతున్నా.. మోసపోతూనే ఉన్నారు**

ఇక మోసగాళ్ల ఆగడాలు ఇలావుంటే మోసపోతున్న వారి బాధల గురించి ఒక్కసారి పరిశీలిస్తే...మోసగాళ్ల ఆగడాలు, మాయల గురించి పోలీసులు నిత్యం చెబుతూ నే వున్నా ప్రజలు మాత్రం పోలీసుల మాటలను నమ్మడం లేదు. మోసగాళ్ల తీయని మాటలను నమ్ముతూ నిండా మునుగుతున్నారు. ఈ తరహా మోసాలపై జాగ్రత్త గా వుండాలని పోలీసులు ఆయా ప్రాంతాలలో మైకుల ద్వారా ప్రచారం కూడా చేస్తున్నా ప్రజల్లో మార్పు రావడం లేదని విశ్రాంత అధికారులంటున్నారు. అయితే ఈ తరహా ముఠాలపై పోలీసులు ముందుగానే సమాచారం సేకరించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# అవరోధాలు దాటని ఆన్‌లైన్ మూల్యాంకనం

వచ్చిన టెండర్లు రెండు మాత్రమే

మళ్లీ టెండర్లకు అవకాశం

రెండు మూడు రోజుల్లో నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది నుంచి ప్రారంభించనున్న ఇంటర్ జవాబుపత్రాల ఆన్‌లైన్ వాల్యుయేషన్‌కు సంబంధించిన టెండర్లలో కేవలం రెండు సంస్థలు మాత్రమే టెండర్లను దాఖలు చేశాయి. శనివారం మధ్యాహ్నంతో టెండర్ల సమయం ముగియగా..టెండర్లను ఓపెన్ చేసి చూస్తే కేవలం రెండు సంస్థలు మాత్రమే టెండర్లను దాఖలు చేశాయని ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులు తెలిపారు. ఆన్‌లైన్ వాల్యుయేషన్‌కు సంబంధించి మొదటిసారి టెండర్లను పిలువగా కేవలం ఒక్క సంస్థ మాత్రమే టెండర్లలో పాల్గొన్నది. దీంతో రెండోసారి టెండర్లను పిలవాల్సి వచ్చింది.

రెండోసారి టెండర్లకు సంబంధించి కేవలం రెండే సంస్థలు టెండర్లకు దాఖలు చేశాయి. అయితే వచ్చిన రెండు సంస్థల్లో ఒక సంస్థకు టెండర్లను ఫైనలన చేస్తారా? లేకపోతే మరోసారి టెండర్లను పిలుస్తారా? అనేది సందిగ్ధంలో ఉంది. దీనికి సంబంధించి రెండు, మూడు రోజుల్లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మరో రెండు రోజుల వరకు టెండర్ల ప్రక్రియ ఫైనల్ కాదు కాబట్టి.. ఒకవేళ 8వ తేదిన టెండర్లను ఫైనల్ చేసినా.. వార్షిక పరీక్షలు ఈ నెల 15 నుంచే ప్రారంభం కానున్నాయి. అంటే టెండర్లు ఫైనలన అయిన తరువాత కేవలం వారం రోజుల సమయం మాత్రమే ఉంటుంది.

ఈ వారం రోజుల్లోనే టెండర్లను సొంతం చేసుకునే సంస్థ ఆన్‌లైన్ వాల్యుయేషన్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లను చేసుకోగలుగుతుందా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. వారం రోజుల్లోనే ఆన్‌లైన్ వాల్యుయేషన్‌కు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించుకోవడం.. అలాగే అందుకు సంబంధించిన సాంకేతిక పరికరాలను.. ఇతర యంత్ర సామాగ్రిని ఏర్పాటు చేసుకో గలుగుతాయా? అనే అంశాలపై కూడా సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే వార్షిక పరీక్షల జవాబు పత్రాల ఆన్‌లైన్ వాల్యుయేషన్ సాధ్యం కాకపోతే.. మే, జూన్‌లో జరిగే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల జవాబు పత్రాలను అయినా ఆన్‌లైన్‌లో వాల్యుయేషన్ చేసేలా ఇంటర్ బోర్డు చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.

వార్త

ప్రభుత్వ చర్యలు తాత్కాలికం. ప్రజల మధ్య సంబంధాలు శాశ్వతం-జాన్ రస్కిన్

-సమ్మర్‌వెల్స్

# మారని పుతిన్ ధోరణి!

ఉక్రెయిన్‌పై తన దండయాత్రను నిరాఘాటంగా కొనసాగిస్తున్న పుతిన్ ఇంతటి భారీస్థాయిలో ప్రతిఘటనవస్తుందని తొలినాళ్లలో ఊహించలేదు. ఏడాది పూర్తయిన తర్వాత కూడా ఉక్రెయిన్‌ను తన దారికి తెచ్చుకోలేక పోయామని, ఇందుకు గల కారణాలను అన్వేషించుకోవడంలోనే నిమగ్నం అయ్యారు. ఇపుడు కొత్తగా ఆత్మాహుతి దాడులకు కొత్త ఎత్తుగడ వేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే వాగ్నార్ వంటి తిరుగుబాటుదారులున్న అత్యంత క్రూరమైన ప్రైవేటు ఆర్మీ ఉక్రెయిన్‌లో ఉంది. సుమారు 50వేలమంది వరకూ ఈ ప్రైవేటు సైన్యం ఓపక్క యుద్ధంలో పాలుపంచుకుంటోంది. మరోవైపు నుంచి రష్యా సైనికబలగాలు,యుద్ధట్యాంకులు, వైమానిక దాడులు ఉక్రెయిన్‌పై రష్యా దారుణ మారణహోమం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఏదిఏలాఉన్నా యుద్ధం ముగించేందుకు మాత్రం పుతిన్ అంగీకరించడంలేదు. ఉక్రెయిన్ స్వాధీనంతోనే యుద్ధవిరమణ అన్నట్లుగా తన వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి సైతం ఈ యుద్ధ విరమణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, యుద్ధం వెంటనే నిలిపివేయాలని కోరుతూ తీర్మానాలు చేయడం, మానవహక్కుల ఉల్లంఘనలపై హెచ్చరికలు చేయడం వంటివి చేసినా ఎక్కడా పుతిన్‌లక్ష్యపెట్టలేదు. దీనికితోడు నాటో సైనిక దళాలనుంచి భారీఎత్తున ఉక్రెయిన్‌కు ఆయుధ సాయం అందుతుండటంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అధ్యక్ష పగ్గాలు చేపట్టిన తర్వాత అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తొలిసారి ఉక్రెయిన్‌లో పర్యటించడం, బ్రిటన్‌ప్రధాని రిషిసునక్ కూడా ఉక్రెయిన్‌లో పర్యటించి అన్నివేళల్లోను అండగా ఉంటామని ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మద్దతు ప్రకటించడం వంటి సంఘటనలను పుతిన్ ఎంతమాత్రం జీర్ణించుకోలేకపోయారనే చెప్పాలి. యుద్ధం కారణంగా సాయుధగ్రూపుల ప్రాబల్యం పెరిగిపోయింది. వాగ్నార్ వంటిప్రైవేటు కంపెనీలతోపాటు అనేక ప్రాంతీయ బెటాలియన్లను పుతిన్ ఉక్రెయిన్‌కోసం ఏర్పాటు చేసుకున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధం విరమించేది లేదని, పాత రష్యా కూటమి ఆవిర్భావమే తన లక్ష్యం అంటూ ముందుకుపోతున్న పుతిన్ యుద్ధానికి అమెరికా, ఇతర పాశ్చాత్యదేశాలే కారణమని ప్రత్యారోపణలు చేస్తూ వచ్చారు. ఎలాంటి ప్రతిఘటన ఎదురయినా సరే ఎంత దూరం అయినా పుతిన్ మొండిగా వెళతారని ఆయన సన్నిహితులే చెపుతున్నారు. సైనిక ప్రతిఘటన తప్ప వేరే ఏదీ కూడా పుతిన్‌ను ఆపలేదని అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడంలో తన తప్పు ఎంత మాత్రం లేదని, కేవలం అమెరికా ఇతర పాశ్చాత్య దేశాలే కారణం అని వాదించారు. రష్యా,అమెరికా మధ్య అమలులో ఉన్న అణ్వాయుధ నియంత్రణ చిట్టచివరి ఒప్పందం రద్దుచేసుకోవాలని భావిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇదే జరిగితే అణుయుద్ధం ముప్పు సైతం పొంచి ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. పైగా ఈనిర్ణయం యుద్ధాన్ని ఆపాలన్న ఆలోచన కూడా పుతిన్‌కు లేదని తెలియజేస్తున్నట్లుగా ఉంది. రష్యాపై ఎనలేని ఆంక్షలు విధించడానికి కారణం ఆయన అనుసరిస్తున్న వైఖరే కారణమని పాశ్చాత్యదేశాలు భావిస్తున్నాయి. పుతిన్ అన్ని ఒప్పందాలను ఉల్లంఘించారని, రష్యా ఉక్రెయిన్ మధ్య ద్వైపాక్షిక ఒప్పందం, కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ ఏర్పాటుపై ఒప్పందం వంటివి అన్ని ఉల్లంఘించారని వాదిస్తున్నాయి. యుద్ధంచేస్తున్న ఉక్రెయిన్‌తో ఉన్న అంతర్జాతీయ సరిహద్దు ఒప్పందం, యుఎన్ ఛార్టర్, 1975నాటి హెల్సింకి చట్టం, బుడాపెస్ట్ ఒడంబడిక, ఇలా అన్నీ ఆయన ఉల్లంఘించినవేనని అమెరికా వంటి దేశాలు ఆరోపిస్తున్నాయి. పైగా నాటోకూటమి తూర్పు వైపు విస్తరించరాదన్న 1990నాటి ఒప్పందానికి కట్టుబడి లేవని కూడా ఇపుడు పుతిన్ ఆరోపిస్తున్నారు. అధ్యక్ష పదవికి వచ్చిన తొలినాళ్లలో నాటోను పెద్ద ముప్పుగా చూడని పుతిన్ ఉక్రెయిన్‌పై స్పందించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తన ప్రతిభ, ప్రతిష్ట అంతరించిపోకుండా చూసుకునేందుకే ఇపుడు పుతిన్ పాత యుఎస్ఎస్ఆర్ కూటమిని తెస్తానని చెపుతున్నట్లుగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అదేవిధంగా చైనా అధ్యక్షుడి తరహాలోనే రష్యాకు శాశ్వత అధ్యక్షుడిగా కొనసాగేందుకు రాజ్యాంగాన్ని సైతం మార్చే యత్నంచేసిన పుతిన్ ఇపుడు ఉక్రెయిన్‌పై జరుగుతున్న యుద్ధాన్ని ఐక్యరాజ్యసమితి ఎంత మొత్తుకున్నా నిలిపివేస్తారని భావించడం అర్థరహితమేనని చెప్పకతప్పదు. పైగా ఇపుడు రానున్న ఎన్నికల కోసం ఆయన ఒక వేదికను కూడా సిద్ధం చేసుకుంటున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని భూతద్దంలో చూపిస్తున్నాయంటూ పాశ్చాత్య దేశాలపై ఎదురుదాడికి దిగుతున్నారు. యుద్ధం ప్రారంభించినప్పటి నుంచి లక్షలమంది రష్యన్లు దేశం వీడివెళ్లిపోయారు. యువకులు, నిపుణులు, మేధావులు, విద్యావంతులు ఎంతోమంది వీరిలో ఉన్నారు. వీరందరి వలసల కారణంగా ఆర్థికవ్యవస్థ కొంతమేర దెబ్బతింటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. సేవల రంగం అడుగంటుతుంది. రష్యా ఆర్థికవ్యవస్థ మరింతగా క్షీణించిందనే చెప్పాలి. వీటికితోడు యుద్ధం మాటున రష్యాలో ఇపుడు సాయుధ గ్రూపుల ప్రాబల్యం పెరిగిపోయింది. రష్యారక్షణ మంత్రిత్వశాఖకు ఇక్కడి ప్రైవేటు గ్రూపులతో ఒక విధంగా అంతర్యుద్ధమే నడుస్తున్నదని చెప్పాలి. దేశసుస్థిరతకు, అభివృద్ధికి ఈ ప్రైవేటు సైనికముఠాలు అడ్డంకులుగా మారతాయన్నది అక్కడి ప్రజల వాదన. ఎన్ని విమర్శలు వచ్చినా సరే ఇపుడు ఉక్రెయిన్‌తన దారికి తెచ్చుకోడానికే పుతిన్ మొగ్గుచూపుతున్నాడు. అందుకోసమే ఇపుడు ఆత్మాహుతి దాడులకు కొత్త కుట్రలు పన్నుతున్నట్లు బయట పడింది. అదే జరిగితే ఉక్రెయిన్ మరింత విధ్వంసానికి లోనవుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

బలహీనమైన, వివేకరహితమైన ప్రభుత్వానికి పరిపాలించే హక్కు ఉండదు. అట్టి ప్రభుత్వం వెంటనే ఆ స్థానాన్ని ఇతరులకు వదిలేయాలి.



మహాత్మాగాంధీ

పర్వతం ప్రదేశాన్ని మార్చిందంటే నమ్మవచ్చునేమో కాని, మనిషి తన ప్రవర్తనను మార్చుకున్నాడంటే మాత్రం నమ్మశక్యం కాదు.



మహోమెట్

## ప్రజావాక్కు



### ఓటు వాక్కు దుర్వినియోగం చేసుకోవద్దు!

రాష్ట్రంలో ఒకమంత్రికి ఆదాయం పన్నుశాఖబినామీ లావాదేవీలను ధృవీకరిస్తూ నోటీసులు జారీ చేసింది. మరో మంత్రికి, మాజీ మంత్రికి న్యాయస్థానాలు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీచేయడం చూశాం. అంటే పాలకులు,ప్రభుత్వం, అధికారులు చట్టాలపై ఏమాత్రం గౌరవం భయం లేకుండా పాలన కొనసాగిస్తున్నారు. ఈ విపరీత పోకడలతో న్యాయస్థానాల్లో కేసులు పెరిగిపోవడం, పరిష్కారానికి నోచుకోని దుస్థితి. కొద్ది రోజులక్రితం కేంద్ర న్యాయశాఖమంత్రి కేసులు పెరిగిపోవడానికి జడ్జీల తప్పుకాదు. వ్యవస్థల తప్పు అని చెప్పారు. నిజానికి వ్యవస్థల కంటే కూడా ఈ దుస్థితికి ప్రజలనే తప్పుపట్టాలి. ప్రలోభాలకు లొంగి ఏమాత్రం చట్టాలపై గౌరవం, భయం, వ్యక్తిత్వంలేని వారికి ఓట్లు వేసి అధికారం అప్పగించడం వలన వస్తున్న దుష్పరిణామాలపై అసలు కారణం. ఈ పోకడలతో భావితరాల ముందు దోషులుగా నిలబడక తప్పదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కొడిగట్టిన దీపంలా ప్రభుత్వ విద్య

ప్రాథమిక విద్యారంగాన్ని సముద్ధరించాలన్న సంకల్పం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలనుంచి గట్టిగా వినవస్తున్నా, ప్రభుత్వ పాఠశాలలో దశాబ్దాల తరబడి తిష్ట వేసిన మౌలిక సమస్యలు ఈ యేడాది వెంటాడుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 28 లక్షల మంది,ఆంధ్రప్రదేశ్‌లో 37లక్షలమంది విద్యనభ్యసిస్తున్నారు. ఎప్పటిలాగే ఈ చదువులు వానాకాలం చదువులుగా సాగుతున్నాయనడంలో సందేహంలేదు. రాశిలోతప్ప వాసిలో ఎంతో వెనుకబడినదృశ్యమే.మన విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతున్నది. ప్రాథమికస్థాయి ఉపాధ్యాయ శిక్షణను మెరుగుపర్చడం,పిల్లల్ని కేంద్రీకృత బోధనవైపు మళ్లించడం సంస్థాగత లోపాలుఅనేకం. ప్రైవేట్‌పాఠశాలల్లో నాల్గవవంతుసీట్లను పేద పిల్లలకోసం కేటాయించాలనే నిబంధన అమలు కావడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్,శ్రీకాకుళం

### ర్యాగింగ్ నివారణ కమిటీలు అవసరం

రాష్ట్రంలోనిప్రతివిద్యాసంస్థలలో ఇంటర్మీడియేట్,డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్, యూనివర్సిటీలలో,మెడికల్ కాలేజీలలో ఇంజినీరింగ్ కళాశాలలో తప్పనిసరిగా ర్యాగింగ్ నివారణ కమిటీలు ఏర్పాటుచేయాలి.రోజురోజుకు ఉన్నత విద్యాసంస్థలలో విద్యార్థులపై యాసిడ్ దాడులు,అత్యాచారాలు, వేధింపులు జరుగుతున్నాయి.విద్యార్థి సంఘాలు,లెక్చరర్స్,ప్రొఫెసర్స్, విద్యాశాఖ, పోలీసు శాఖ, మహిళా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ర్యాగింగ్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### భద్రతా పర్యవేక్షణ ఏది?

రాష్ట్రంలో పలుకర్మాగారాల్లో ప్రమాదాలుచేసుకోంటున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. ఈ ప్రమాదాల్లో ఎంతోమంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. వారి మీద ఆధారపడిన కుటుంబాల పరిస్థితి దయనీయం. మరోవైపు ఇలా ప్రమాదాలు జరిగిన కర్మాగారాలు మూతపడటం, ఉత్పత్తి నిలిచిపోవడంతో ప్రభుత్వానికి పన్నులరూపంలో రావాల్సిన ఆదాయం లేకుండా పోతుంది. సమస్యకు మూలకారణం ప్రభుత్వం ఆయా కర్మాగారాల్లో భద్రతాచర్యల పర్యవేక్షణకు తగ్గినంత మంది సిబ్బందిని నియమించకపోవడం. ప్రమాదాలు జరిగిన తర్వాత కూడా నామమాత్రపుకంటితుడుపుచర్యలతో సరిపెడుతున్నారు. మౌలిక సమస్యలపై దృష్టిపెట్టకుండా పెట్టుబడులనుఆహ్వానించడం వల్లపెద్దగా ప్రయోజనంఉండదని పాలకులు తెలుసుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ఎన్నికల కమిషన్

ప్రధానఎన్నికల అధికారి,మిగతా ఎన్నికల అధికారుల నియామకంపై సుప్రీంకోర్టు మంచిసూచన చేసింది. ఇంతవరకూ జరుగుతున్నట్టు ఇకపైప్రభుత్వం సిఫార్సు మేరకు వారిని నియమించడం కాకుండా ఒక ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సు మేరకు నియమించాలని చెప్పింది. ఆ ఉన్నతస్థాయి కమిటీలో ప్రధాని, పార్లమెంటులో ప్రతిపక్షనాయకుడు, ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉంటారు. ఒకవేళ ప్రతిపక్ష నాయకుని హోదా ఏ పార్టీకి దక్కకపోతే ప్రతిక్షానికి చెందిన నేత సభ్యునిగా ఉంటారు. ఈ ప్రక్రియ ద్వారాప్రభుత్వం పాత్ర కుదించబడి, నియమించబడ్డ అధికారిపై ప్రభుత్వపు నీడపడడం తగ్గుతుంది. ఆయన తమని నియమించిన వారిపట్ల కృతజ్ఞత, రుణభారం తగ్గిస్వతంత్రంగా వ్యవహరించే వీలుంటుందన్నది న్యాయపాలిక భావన. ఇది మంచి ఆదేశం. ఈ ఆదేశాన్ని ప్రభుత్వం చట్టం రూపంలోకి తీసుకురావాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### నిధులు లేని కేటాయింపులు ఎందుకు?

రాష్ట్ర బడ్జెట్‌లో అనేకశాఖల్లో కేటాయింపులు జరిగినా పనులకు మోక్షం లభించని దుస్థితి. కారణం ఆర్థికశాఖ నిధులు విడుదల చేయకపోవడం! మరోవైపు చేసిన పనులకు చెల్లింపులు జరగక బకాయిలు పెరిగిపోతున్నాయి. పదకొండు నెలలు గడిచినా నిధులు విడుదల చేయలేని పరిస్థితి అంటే ఇక కేటాయింపులు ఎందుకు?అప్పుతెచ్చుకోవడానికా?మరలలెక్కకుమించి అప్పులు చేస్తున్నారు. ఈ డబ్బంతా ఎక్కడికిపోతుంది? పాలనలో పారదర్శకత, నిజాయితీ పూర్తిగా లోపించాయని చెప్పాలి.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కార్పొరేట్ చదువులకు బలవుతున్న విద్యాకుసుమాలు

ప్రధానంగా ఇంటర్మీడియేట్ నుండి విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. విద్య అనేది భవిష్యత్తుకు కీలకం. దాంతో ఇంటర్మీడియేట్ విద్యార్థులపై ఒత్తిడి తీవ్రంగా ఉంటోంది. లేలేత నూనూగు మీసాలతో పలు విషయాలపై అయోమయంలో పడే వయస్సు అది. దేనిమీద కూడా స్పష్టత వచ్చే వయస్సుకాదు.పైగా బాహ్య ప్రపంచం అనేది లేకపోవడం. ఇతరులతో సామాజిక సంబంధాల్లోకి వచ్చే వెసులుబాటు లేకపోవడం వారిని అంతర్ముఖులుగా తయారు చేస్తోంది. చదువులో పోటీపడలేని నిస్సహాయ స్థితికి విద్యార్థులు చేరుకుంటున్నారు. విద్యాసంస్థలు, తల్లిదండ్రులు వారికి చాయిస్ లేకుండా చేస్తున్నారు.చదవడమో, చావడమో అనే అంతిమస్థితికి వారిని నెట్టేయడమే అసలు కారణం.

**ఎం. సోమేశ్వరరావు**

తెలుగు రాష్ట్రాల్లో కార్పొరేట్ కళాశాలల ధనదాహానికి ముక్కుపచ్చలారని విద్యార్థుల జీవితాలు బలైపోతున్నాయి. తమ పిల్లలు ఉన్నతంగా చదువుకోవాలన్న తల్లిదండ్రులకు చివరకు పిల్లలే లేకుండాపోతున్నారు. కార్పొరేట్ కళాశాలల్లో సెంట్రల్ జైళ్లను తలపించే విధంగా విద్యావ్యవస్థ ఉండడంతో మానసిక ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నారు. విద్యార్థులు హాయిగా చదువుకోవాల్సిన సమయంలో తమ జీవితాలను అర్థాంతరంగా ఆర్పేసుకుంటున్నారు. ఇలాంటి విద్యార్థుల బలవన్మరణాలకు కొన్ని కళాశాలలు అడ్డాలుగా మారుతున్నాయి. అయినా విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కార్పొరేట్ కళాశాలలంటే మార్కులు,ర్యాంకులేకాదు ఆత్మహత్యలు, విద్యార్థుల మరణాలు కూడా వినిపిస్తాయి. చదువుల తల్లి సరస్వతి కొలువై ఉండాల్సిన కళాశాలల్లో మరణ మృదంగాలు మోగుతున్నాయి. తీవ్రమైన ఒత్తిడిని తట్టుకోలేక భవనాలపై నుంచి దూకి చనిపోయే విద్యార్థులు కొంత మందైతే, ఫ్యాన్లకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంటున్న విద్యార్థులు మరికొంత మంది. ఇరుకిరుగు గదుల్లో చాలీచాలని అన్నం పెడుతూ రోజుకు 12గంటలు, 13 గంటలు చదివించేలా తయారైన కార్పొరేట్ కళాశాలల టైంటేబుల్ చూస్తే అమ్మో అనిపిస్తుంది.ఇటు వారిటైం టేబుల్‌కు అనుగుణంగా చదవలేక,అటు ఆ విషయాలను తల్లిదండ్రులకు చెప్పలేక చాలామంది విద్యార్థులు వారిలో వారే కుమిలిపోతున్నారు. మరికొంత మంది ఈ మానసిక ఒత్తిడి నుంచి విముక్తి కలిగించుకోవడం కోసం ప్రాణాలను తీసేసుకుంటున్నారు.ఒకటి కాదు రెండు కాదు తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా కార్పొరేట్ కళాశాలల్లో విద్యావిధానం మాత్రం మారడం లేదు. మార్కుల వేటలో చివరకు తమ ప్రాణాలను బలిపెడుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే విద్యాలయాలు కాస్త స్మశానాలుగా మారే పరిస్థితి ఉంది. ఎంతో మంది భావితరాల పౌరులు తమ భవిష్యత్తును కోల్పోయే పరిస్థితి నెలకొంటోంది. ఇప్పటికైనా ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకోకపోతే ఇంకా చాలామంది పిల్లలు తమప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం అయిన గుంటూరు, విజయవాడ,విశాఖపట్నం లాంటిచోట్ల మొత్తం కూడా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు దండిగా వచ్చాయి. వాటి మధ్య పోటీ కూడా పెరిగింది. ఆ కాలేజీలకు ర్యాంకులు వస్తున్నాయనే ఉద్దేశంతో వాటినే తల్లిదండ్రులు ఎంచుకుని తమపిల్లలను వాటిలో చేరుస్తున్నారు. అయితే ఫలితాల కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీలు విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెడుతున్నాయి.పుస్తకాలు పట్టుకుని చదువుతూ ఉండడం,రోజువారీ లేదా వారంవారీ పరీక్షలు రాయడం మాత్రమే వారి జీవితంగామారిపోయింది.బాహ్య ప్రపంచంతో దాదాపుగా సంబంధాలు, ఓ నిర్బంధ జీవితాన్ని గడుపుతున్న పరిస్థితి ఉంది. దాంతో విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు.ఈ ఒత్తిడివల్ల విద్యార్థులు కోల్పోతున్న మానసిక స్థైర్యాన్ని అటు తల్లిదండ్రులు కానీ, ఇటువిద్యాసంస్థలు కానీ పట్టించుకోవడం లేదు. అలా ఒత్తిడికి గురవుతున్న వారికి కళాశాలలో సైకాలజిస్టతో అవగాహన సదస్సు కార్యక్రమాలు విద్యాసంస్థలు నిర్వహించడం లేదు. తమ పిల్లలు డాక్టర్ కావాలని, ఐఐటి సీటు రావాలని ఆశతో తల్లిదండ్రులు కార్పొరేట్ కాలేజీల వైపు మొగ్గుచూపుతున్నారు. ఇంతకముందు ఇంజినీరింగ్ చదువులపై మోజు చూపేవారు. కానీ ఇంజినీరింగ్ విద్య మామూలు డిగ్రీ విద్యాస్థాయికి దిగజారిపోయింది. లెక్కకు మించి ఇంజినీరింగ్ కాలేజీలు రావడంతో మామూలు విద్యార్థి కూడా ఎలాగో ఇంజినీర్ అవుతున్నాడు. దాంతో నిరుద్యోగం కూడా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్‌ను పీడిస్తోంది. దీంతో తల్లిదండ్రులకు డాక్టర్ చదువుపై మక్కువ పెరిగింది. అదేవిధంగా ఐఐటిపై కూడా మోజు ఉంది. తమ పిల్లల స్థాయిని అంచనా వేయకుండా వారి ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తల్లిదండ్రులు కార్పొరేట్ కాలేజీల్లోకి తమ పిల్లలను నెడుతున్నారు. పిల్లల అభిప్రాయాలను కూడా తల్లిదండ్రులు వినడానికి సిద్ధపడడం లేదు.దీంతో విద్యార్థులకు మరోదారిలేక తనువు చాలిస్తున్నారు. ప్రతిభ గల విద్యార్థులతో తమ పిల్లలను పోల్చుకోవడం కూడా తల్లిదండ్రులు చేస్తున్నారు. ఐఐటి వచ్చిన పిల్లను లేదా మెడిసిన్‌లో చేరిన పిల్లలను చూపించి తమ పిల్లలపై ఒత్తిడి పెంచుతున్నారు. ఇతరపిల్లలకు వచ్చేమార్కులను చూపించి తమ పిల్లలను తల్లిదండ్రులు నిలదీస్తున్నారు.దీంతో పిల్లలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇతరులతో పోల్చడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. మార్కులు సాధించకపోతే జీవితమే లేనట్లుగా తల్లిదండ్రులుభావిస్తున్నారు.దాంతో తమ పిల్లలను 24 గంటలు పుస్తకాలు ముందు పెట్టుకుంటే తప్పవారు శాంతించడం లేదు. టీవీలను, క్రీడలను అటకెక్కిస్తున్నారు. ఇది పిల్లలకు తల్లిదండ్రుల పట్ల వైముఖ్యాన్ని కూడా పెంచుతోంది. ఇందులో తల్లుల ఆగ్రహానికి పిల్లలు తీవ్రంగా గురవుతున్న విషయం కూడా కాదనలేం. కార్పొరేట్ విద్యాసంస్థలు పెట్టె ఒత్తిడివల్ల చాలా మంది పిల్లలు వ్యతిరేకిస్తున్నారు.ఆటలు, పాటలు,సరదాలు అన్నీదూరం. ప్రధానంగా ఇంటర్మీడియేట్ నుండి విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. విద్య అనేది భవిష్యత్తుకు కీలకం. దాంతో ఇంటర్మీడియేట్ విద్యార్థులపై ఒత్తిడి తీవ్రంగా ఉంటోంది. లేలేత నూనూగు మీసాలతో పలు విషయాలపై అయోమయంలో పడే వయస్సు అది. దేనిమీద కూడా స్పష్టత వచ్చే వయస్సుకాదు.పైగా బాహ్య ప్రపంచం అనేది లేకపోవడం. ఇతరులతో సామాజిక సంబంధాల్లోకి వచ్చే వెసులుబాటు లేకపోవడం వారిని అంతర్ముఖులుగా తయారు చేస్తోంది. చదువులో పోటీపడలేని నిస్సహాయ స్థితికి విద్యార్థులు చేరుకుంటున్నారు. విద్యాసంస్థలు, తల్లిదండ్రులు వారికి చాయిస్ లేకుండా చేస్తున్నారు.చదవడమో, చావడమో అనే అంతిమ స్థితికి వారిని నెట్టేయడమే అసలు కారణం.వారికి నచ్చినరంగంలో కాలు పెడితే ఆ రంగంలో పిల్లలు తమప్రతిభను ప్రదర్శించి ఆరంగంలో ఎదుగుతారనే భావన తల్లిదండ్రుల మనసుల నుంచి దాదాపుగా తొలిగిపోయింది. తమ పిల్లల అభిరుచిని బట్టి, చదువులో వారి స్థాయిని బట్టి కోర్సులను ఎంచుకోవాలనే వివేకం పూర్తిగా నశించింది.అందరూ డాక్టర్, ఇంజినీర్లో, కాలేరనే వివేచనా శక్తిని కోల్పోతున్నారు. అందుకే కార్పొరేట్ కాలేజీల వెంటపడుతున్నారు. ఈ విద్యాసంస్థల్లో కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీ జరుగుతున్నా సరైన నిబంధనలను పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోకపోవడం, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్, ఐఐటి లాంటి పేర్లతో తల్లిదండ్రులని మభ్యపెట్టి వారిదగ్గర నుండి లక్షలాది రూపాయలు దండుకుంటున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. దీనితో విద్యార్థులకు ఈ పరిస్థితి నెలకొంది. ఘటన జరిగినప్పుడు మాత్రమే అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి వాటిపై ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు జరిగిన సంఘటనలపై అనేక మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కూడా ఈవిద్యాసంస్థల పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం వల్ల వారికి మరింతగా ఆజ్యంపోస్తున్నారు.విద్యార్థులు జీవితాలతో చెలగాటం ఆడే విద్యాసంస్థలపై అధికారులు కఠినమైనచర్యలు తీసుకున్నప్పుడుమాత్రమే ఇవి సాధ్యం.గతంలో విద్యాసంస్థలకు విశాలమైనఆటస్థలంఉండేది. క్రీడాపరికరాలు విద్యాసంస్థల్లో ఉండేవి. ఓ ఆటల పీరియడ్ కూడా ఉండేది. దానికో టీచర్ కూడా ఉండేవాడు.జనవరి 26 వస్తుందంటే సాంస్కృతి కార్యక్రమాల సందడి ఉండేది. వ్యాసరచన పోటీలు, వక్తృత్వపోటీలుండేవి. ఆటల పోటీలు ఉండేవి. ఇవన్నీ విద్యార్థులు ఆయా రంగాల్లో జాతీయ స్థాయిలోనో, అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధిస్తారని కాదు.పిల్లలు మానసికంగా ఆరోగ్యంగా ఎదగడానికి పనికివస్తాయని మాత్రమేఉండేవి.కానీ ఇప్పుడు అపార్టుమెంట్లలో కూడా విద్యాసంస్థలు నడుస్తున్నాయి. గాలీ వెలుతురు సోకని ఇరుకు గదులు. పిల్లలకు ఏ రకంగానూ ఊపిరాడని వాతావరణం ఉంటోంది. ఏం మాట్లాడితే ఏ ముప్పు వస్తుందో అనే భయం మధ్య విద్యార్థులు చదువుకొంటున్నారు. రేపు తమ తల్లిదండ్రులు కోరుకున్నట్లు సీట్లురాకపోతే తాము ఎదుర్కోబోయే పరిస్థితి ఏమిటనే భయాందోళనలకు గురవుతున్నారు. ఎదురు మాట్లాడడం కాదు, తమ అభిప్రాయాలను వెల్లడించడానికి కూడా అవకాశం లేని నిర్బంధ స్థితిని కార్పొరేట్ విద్యాసంస్థలు తయారు చేశాయి. గతంలో పదో తరగతి తర్వాత ప్రభుత్వ కాలేజీల్లో సీటు వస్తే అదృష్టంగా భావించేవారు. ఎయిడెడ్, ప్రభుత్వ కళాశాలలో సీటు వస్తే గోల్డ్‌మెడల్ సాధించినట్లుఉండేది. ప్రభుత్వ పాఠశాలల్లోనూ కాలేజీల్లోనూ చదివినవారు చాలామంది ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్నారు. పెద్దగా డబ్బులు ఖర్చు కాకుండా గ్రామాల్లో ఉన్నా ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కళాశాలల్లో చదివినవారు సమాజంలో ఉన్నతస్థాయికి చేరుకున్నవారు చాలా మందే ఉన్నారు. తమ పిల్లవాడు చదువులో రాణించలేకపోతున్నాడని భావించినప్పుడు తల్లిదండ్రులు వేరేరంగానికి పంపించేవారు.కానీ ఇప్పుడు కార్పొరేట్ భూతం ఆవహించిన పాడుకాలం దాపురించింది. దీన్ని గుర్తించి తమ పిల్లలను సంఘజీవులుగా మలుచుకోవాలనే కోరిక తల్లిదండ్రులకు కలగకపోతే పరిస్థితి మరింత విషమిస్తుంది. ●



# ఎన్ని చట్టాలున్నా మహిళకు భద్రత కరవే!

**డాక్టర్ ముచ్చుకోట సురేష్‌బాబు**

చట్టాల గురించి కనీస అవగాహన దేశంలో ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యం. మహిళలపై దాడులు, లైంగిక హింసలు, వేధింపులు, భౌతికంగా నిర్మూలించడంలాంటి అఘాయిత్యాల నిరోధించడానికి ఇండియన్ పీనల్ కోడ్‌తోసహా ఎన్నో చట్టాలు ఉన్నాయి. కానీ అనునిత్యం దేశంలో ఎక్కడో ఒక చోట వారి మాన ప్రాణాలను నిలువరించలేకపోతున్నాయి. చట్టాలు ఎంత పటిష్టంగా ఉన్నా ఉన్మాదం వంద రెట్లు అధికంగా ఉంది. గృహహింస నిరోధక చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, సతిసహగమన చట్టం, పోక్సో యాక్ట్, నిర్భయ చట్టం, దిశా, అశ్లీలత వ్యతిరేక చట్టాలు ఎన్నివచ్చినా అమ్మాయిలపై అఘాయిత్యాలను, ప్రేమోన్మాదుల దాడులను, ఆసిడ్, లైంగిక దాడులను నివారించలేకపోయాయి.ఇప్పటికైనా లోపం ఎక్కడుందో గ్రహిస్తే మంచిది.రోజురోజుకు పేట్రేగిపోతున్న అశ్లీల సినిమాలు, సాహిత్యం, ప్రకటనలు,కట్టడి చేయలేని ప్రభుత్వాలు అనవసర విషయాల పట్ల శ్రద్ధ చూపించడం, కేవలం ప్రచార ఆర్భాటాలతో కాలం వెళ్లబుచ్చుతున్నారు తప్ప చేసిందేమి లేదు. దిశ చట్టం అమలులోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే దాదాపు ఇరవై మంది అమ్మాయిలు హత్యకుగురయ్యారు. అంటే వార్తలకందని, నిరక్షరాస్యులైన అబలలు ఎందరో? 'నాకు దక్కనిది మరెవ్వరికి దక్కొద్దు అనే ధోరణి ఇప్పుడు యువతలో బాగా పెరిగిపోతోంది. అదో హీరోయిజంలా ఫీలవుతోంది. శ్రద్ధగా చదువుకొని లైఫ్‌లో సెటిల్ అవ్వాల్సిన వయసులో చెడు ధోరణిలో పయనిస్తోంది. తాము ఏం చేసినా పెద్దగా శిక్షపడేదేమీ ఉండదన్న ఆలోచనలో ఉన్నట్లుగా అర్థమవుతోంది. ముఖ్యంగా ఈ ధోరణి దేశంలోని యువతలో బాగా కనిపిస్తోంది. దేశంలో పెడతోవ పట్టిన యువకుల మైండ్‌లో ఇది బలంగా స్థిరపడిపోయినట్లుగా కనిపిస్తోంది.అందుకే ప్రేమ పేరిట అమ్మాయిలపై నిత్యం దాడులకు పాల్పడుతూనే ఉన్నారు. ఇటువంటి వారిపట్ల సంఘటనలు జరిగినప్పుడే సీరియస్‌గా పరిగణిస్తోంది ప్రభుత్వం. ఏదో కొద్ది రోజులు హడావిడి చేసి వదిలేస్తుండడంతో యువతలో ఆ పెడ ధోరణి నానాటికీ పెరుగుతోంది.తాజాగా ప్రేమోన్మాదానికి మరో యువతిబలైంది. తనకు దక్కని ప్రేమ ఇంకెవరికి దక్కకూడదన్న ఉన్మాదంతో తెలుగు రాష్ట్రాల్లో హింసాప్రవృత్తి నానాటికీ పెరిగిపోతోంది. పరువు, ప్రతీకారం అంటూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని హత్యలకు పాల్పడటం సర్వసాధారణమైంది. మనదేశం సామాజికంగా ఇంకా వెనుకబడే ఉంది. చదువు,సంపాదన కోసం ఆడపిల్లలను కుటుంబాలకు దూరంగా పంపడం, తమకు నచ్చని ప్రేమ వివాహాలు చేసుకున్న వారిపై హత్యాయత్నాలు చేయడం దారుణం. ప్రభుఉసంక్షేమ పథకాల భారాన్ని మద్యం అమ్మకాల ద్వారా పూడ్చుకోవాలని చూస్తుంటే విచ్చలవిడితనం, నేరప్రవృత్తి పెరుగుతుంది. ప్రభుత్వం తరపున ఇదే నిర్లక్ష్య ధోరణి కనిపిస్తే భవిష్యత్తులో మరిన్నిహత్యలు తప్పవేమో.ఇప్పటికైనా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని స్పందించాల్సిన అవసరంఎంతైనా ఉందని దేశ ప్రజలు కోరుతున్నారు. మానవత్వం మరిచి క్రూరంగా ప్రవర్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. ప్రభుత్వం ఎన్ని కఠినమైన చట్టాలు చేసినా,చుట్టూ ఉన్న సమాజం మనుషులలో మార్పురానిది ప్రయోజనం లేదు. ●

# సామాజిక మాధ్యమాల విషవలయంలో సమాజం!



**మేకిరి దామోదర్**

ఆధునిక సాంకేతికపరిజ్ఞానం అందుబాటులోకి వచ్చాక సామాజిక మాధ్యమాలు ఆరంభంలో స్వేచ్ఛాయుత భావ ప్రకటన సాధనాలుగా ప్రాచుర్యం పొందినాయి. ప్రజలమధ్య స్నేహ సంబంధాల నిలయంగా గుర్తింపు పొందినాయి. కానీ వాటిలో నేడు కుప్పలు తిప్పలుగా పొంగిపొర్లుతున్న అర్థసత్యాలు, అసత్యాలు, తప్పుడు, అభ్యంతరకర సమాచారం, దృశ్యాలతో మురికి నీటి గుంటలను తలపిస్తున్నాయి. అంతేకాదు రాజకీయ ప్రేరేపిత పుక్కిటిపురాణాలు, కుల, మత, ప్రాంతాల మధ్య విద్వేష వ్యాఖ్యానాలు రాజ్యాంగ వ్యవస్థలను కూడా వదలకుండా విలువ, స్వయం ప్రతిపత్తి తగ్గించే ఉద్దేశపూర్వక వ్యాఖ్యానాలకు వేదికలవుతున్నాయి. ప్రజాసంఘాల మధ్య వైషమ్యాలు ఏర్పడేలా నకిలీవార్తలు, మహిళా అల్పసంఖ్యాక వర్గాల జీవన, గౌరవ భద్రతలకు ప్రమాదం ఏర్పడేలా సందేశాలు సామాజిక మాధ్యమాల్లో నిత్యం స్వైరవిహారం చేస్తున్నాయి.రాజకీయ వర్గాలు వారి ప్రభావం కోసం, పాలకవర్గాలు అసమ్మతి స్వరాలను అణచివేయడానికి నిఘా నేత్రాలు, వేధింపులు, బూటకపు కథనాలను చూస్తున్నాం. సామాజిక మాధ్యమాలు ఏవైనా సరే వ్యక్తిగత గోప్యతకు తిలోదాకాలిస్తూ కట్టుతప్పుతున్న మాధ్యమాలను నియంత్రించడం అత్యవశ్యకమైంది. సామాజిక మాధ్యమాల ప్రవాహంలో నేటితరం స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లు,కంప్యూటర్ల వినియోగంలో అత్యధిక సమయం అంటే రాత్రి పగలు అనే తేడా లేకుండా ఎక్కువ కాలం గడుపుతుండడంతో మానసిక రుగ్మతల పాలవుతున్నారు. విచక్షణ కోల్పోయి హింసాత్మక సంఘటనలకు వెనుకాడడం లేదు. అంతేకాదు సాంకేతిక పరిజ్ఞానంతో సామాజిక మాధ్యమాల మూలంగా మనుషుల మధ్య, కుటుంబాల మధ్య అంతరాలు పెరిగిపోతున్నాయి. ఈ సమస్య ఎంత తీవ్రతరమైందంటే పొద్దస్తమానం వాటిలోనే తలమునకలై వాటికి బానిసలవుతున్నారు. దాని ఫలితంగా బంధాలు, అనుబంధాలు విచ్ఛిన్నమవుతున్నాయి. విఘాతం ఏర్పడుతుంది. చిన్న,పెద్ద, ఆడ,మగ అనే తేడా లేకుండా అనారోగ్యం, మానసిక రుగ్మతలు, చదువులో ఆసక్తితగ్గి విలువైన భవిష్యత్తును కోల్పోతున్నారు. ముఖ్యంగా యువత వారి లక్ష్యాన్ని, వ్యక్తిగత కుటుంబ బాధ్యతలను విస్మరిస్తున్నారు. తమ అత్యంత విలువైన జీవితాలను వారిచేతుల్లో లేకుండా, సామాజిక మాధ్యమాల చక్రబంధంలో బంధీలవుతున్నారు.వాస్తవానికి ప్రజా సమూహాలు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండలేరా? విజ్ఞతతో ఆలోచించండి. మన చేతుల్లో మనం ఉన్నామా? ఒకసారి సమీక్షించుకోవాలి. వాటి భ్రమలో పడిపోయి విలువైన కాలాన్ని వృధా చేయడం వల్ల ఏం సాధించగలుగుతున్నాం ఆలోచించండి. వాటిలో పడిపోవాల్సిన అవసరంలేదు. వాస్తవాలు ఏమిటి అని విచక్షణతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. నేటితరం సమాజం మీ



చేతుల్లోనే మీరున్నారా!ప్రశ్నించుకోండి?రోజురోజుకు పెరిగిపోతున్న డిజిటల్ ఉపకరణాల వినియోగం మూలంగా సమాజానికి మంచి కన్నా చెడునే ఎక్కువగా అంటగడుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. సామాజిక మాధ్యమాలకు, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలవుతున్న పిల్లలు,యువత వాస్తవ ప్రపంచానికిదూరంగా, బంధాలను బాధ్యతలను విస్మరిస్తున్న తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అలాగే వారిలో సహజసిద్ధ సృజనాత్మకత, వినూత్నత, క్రియేటివిటీ తగ్గిపోతుంది. చదువుల, కెరియర్‌పట్ల ఆసక్తి సన్నగిల్లుతుంది.అంతేకాదుమానసిక ఒత్తిళ్లు, చికాకులు, ఆందోళనలు వంటి మానసిక రుగ్మతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. తన యూట్యూబ్ ఛానల్‌కు వ్యూస్ పెరగలేదని, లైకులు, షేర్లు పెరగలేదని మనోవేదనతో ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు వింటుంటే ఈ సమాజం ఎటుపోతుందని బాధేస్తుంది. ఏమి చేయలేమా? ఇంత తీవ్రంగా పెరిగిపోతున్న స్మార్ట్ తరగతులు పరాకాష్ఠకు చేరి నగరాలు,పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండాపోతుంది. నేటితరాన్ని వీటి భారీనుంచి కాపాడుకోవడానికి కొన్ని నగరాల్లో, పట్టణాల్లో ప్రత్యేకంగా స్మార్ట్‌ఫోన్ డి అడిక్షన్ సెంటర్లు పెట్టుతున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో ఆలోచించాల్సి ఉంది.సామాజిక మాధ్యమాలు స్మార్ట్‌ఫోన్లు, యాప్‌ల పుణ్యమా అని విపరీతమైన సమాచారం కుప్పలు తెప్పలుగా వచ్చిపడుతుంది. అందులో నిజమేదో, అబద్ధం ఏదో, పనికొచ్చేది ఏదో, పనికిరానిదేదో తెలుసుకోలేకపోతున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగ్రామ్ ఒక దాంట్లోనుంచి ఇంకా అకౌంట్లోకి సమాచారాన్ని తోసేస్తూ పనిని,సమయాన్ని వృధా చేస్తున్నారు. ఆ మాధ్యమాల వలలోపడి విలవిలాడుతున్నారు. సమాజమా మీచేతుల్లో మీరు ఉన్నారా! సామాజిక మాధ్యమాలలో బంధీ అయ్యారా ఆలోచించుకోండి. వీటిలోని సమాచారం ఏది మనకు ముఖ్యమో, ఏదికాదో దేనికి స్పందించాలో దేనికి స్పందించకూడదో తెలుసుకోవాల్సిందే మనమే. కనపడిన ప్రతిదాన్ని నమ్ముకుంటూ పోవడం కాదు. ఏది సత్యమో ఏది అసత్యమో తెలుసుకొని మసులుకోవాలి.మన చేతుల్లో మనం ఉన్నామా,మనం ఇంకొకరి చేతిలో కీలు బొమ్మగా మారినామా ప్రశ్నించుకొని పయనించాల్సి ఉంది. యుద్ధంలో వేలమంది వీరులను హతమార్చే వాడికన్నా తన మనసును తానుజయించే ఆధీనంలో ఉంచుకునేవాడే నిజమైన వీరుడు. తనను తాను వశపరుచుకోగలిగిన మనిషిని శత్రువులుసైతం ప్రభావితం చేయలేరు. అంతేకాదు అలాంటి వ్యక్తి విజయాలను అపజయాలుగా మార్చనూలేరు. కాలాన్ని వృధా చేయడమంటే నిన్ను నువ్వు దోపిడీ చేసుకోవడమే అనేవాస్తవాన్ని నేటితరం గ్రహించాలి. కట్టుతప్పుతున్న సామాజిక మాధ్యమాలను కఠిన చట్టాలతో నియంత్రించాలి. సమాజం ఆ మాధ్యమాల విషకౌగిలింంచి బయటపడి, విలువైన కాలాన్ని సద్వినియోగపరుచుకోవాలి. నేనెందు ఓడిపోతున్నాని మనిషి అడిగిన ప్రశ్నకు కాలంచెప్పిన సమాధానం. ఎండా, వాన, కాలరాత్రి, కఠినమైన పరిస్థితి. ఏదైనా రానీ నేడు ఆగక నడుస్తూనే ఉంటాను.అందుకే నేనెప్పుడూ ఓడిపోను. నువ్వు కూడా నాతో నడిచి చూడు ఎప్పటికీ ఓడిపోవు. అన్నదట కాలం. నిర్లక్ష్యంగా కాలాన్ని వృధా చేసే నేటితరమా ఒక్కసారి విచక్షణతో ఆలోచించండి. రాజుకైనా పేదకైనా, ధనవంతుడికైనా దరిద్రుడికైనా కాలం రోజుకు 24 గంటలే. దానిని సద్వినియోగపరుచుకోవాలి. అనవసర సామాజిక మాధ్యమాల విషకౌగిట్లో కాలాన్ని కరగనివ్వకండి. మీ విలువైన జీవితాలకు సార్థకత చేకూర్చండి. ●

## ఇండోనేసియాలో భారీ అగ్నిప్రమాదం
# ఇద్దరు పిల్లలు సహా 16 మంది దుర్మరణం



**జకార్తా, మార్చి 5:** ఇండోనేషియా రాజధాని జకార్తాలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పిల్లలు సహా 16 మందికిపైగా అగ్నికి అహుతి అయ్యారు. 50 మందికి పైగానే తీవ్రంగా గాయపడ్డారని అగ్నిమాపక దళ చీఫ్ సత్రియాడి గుణవన్ చెప్పారు. శుక్రవారం రాత్రి పెర్టామినా ప్రభుత్వం నిర్వహించే ఓ ఫ్యూయెల్ స్టోరేజ్‌లో మంటలు ఎగసిపడి ఈ ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు పెద్ద ఎత్తున ఎగసిపడి శరవేగంగా చుట్టుపక్కల ఇళ్లకు వ్యాపించాయి. స్థానికులు ఆర్తనాలు చేస్తూ తమ ప్రాణాలు రక్షించుకునేందుకు యత్నించారు. ఈ ప్రమాదం కారణంగా ఇంధన డిపో సమీపంలోని ఇళ్లను ఖాళీ చేయించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేసుకుని అగ్నిమాపక సిబ్బంది పలువురిని రక్షించారు. ప్రమాద తీవ్రత కారణంగా మృతుల సంఖ్య మరింతగా పెరిగేలా కనిపిస్తోంది. మంటలను అదుపు చేయడానికి 50కిపైగా అగ్నిమాపక శకటాలు రంగంలోకి దిగాయి. పరిస్థితి అదుపులోకి రావడానికి గంటల తరబడి సమయం పట్టింది. మిలిటరీ చీఫ్ అబ్దురచ్‌మన్ స్వయంగా దగ్గరుంచి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉన్నది. జకార్తా ఇంధన డిపోలో 2009, 2014 సంవత్సరాల్లో రెండు అగ్నిప్రమాదాలు సంభవించాయి. 2021లో పశ్చిమ జావాలోని బలోంగన్ రిఫైనరీలో భారీ మంటలు చెలరేగాయి.

# పాక్ మాజీప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అరెస్ట్‌కు రంగం సిద్ధం

## ఇంటి వద్దకు భారీగా చేరుకున్న పోలీసులు

## అరెస్ట్‌ను అడ్డుకుంటామన్న కార్యకర్తలు..ఉద్రిక్తత




**లాహోర్, మార్చి 5:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్ అరెస్ట్‌కు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఆదివారం మధ్యాహ్నం లాహోర్‌లోని జమాన్ పార్క్‌లో ఉన్న ఆయన నివాసం వద్దకు భారీగా పోలీసులు చేరుకున్నారు. తోషాఖానా కేసులో ఖాన్‌ను అరెస్ట్ చేసే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో పిటిఐ కార్యకర్తలు అక్కడికి భారీ సంఖ్యలో చేరుకొని అడ్డుకునేందుకు ప్రయత్నించడం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఇమ్రాన్‌ఖాన్ ప్రసంగించారు. షెహబాజ్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడకపోతే దేశం బానిసగా మారుతుందన్నారు. అవినీతికి పాల్పడి అరెస్ట్ కావాల్సిన నేతను ప్రధానిని చేయడం వల్లే తమ దేశం దీనస్థితికి (అడుక్కుతినే స్థితికి) చేరిందన్నారు.

తోషాఖానా కేసులో ఇమ్రాన్‌ఖాన్‌కు ఇస్లామాబాద్ అడిషనల్ సెషన్స్ జడ్జి జాఫర్ ఇక్బాల్ నాన్‌బెయిలెబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. ఫిబ్రవరి 28న ఈ వారెంట్ జారీ అయింది. కోర్టుకు గైర్హాజరు అవుతున్నందున ఖాన్‌కు ఈ వారెంట్ జారీ చేసినట్లు తెలుస్తోంది. షెహబాజ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాన్ హయాంలో జరిగిన అవినీతిపై కూపీ లాగడం ప్రారంభించింది. ఖాన్ ప్రధానిగా ఉన్న సమయంలో విదేశీ పర్యటనలు జరిపినపుడు వచ్చిన బహుమతులను అమ్ముకున్నారన్న ఆరోపణలున్నాయి. ఆ బహుమతులను పాక్ చట్టాల ప్రకారం తోషాఖానాలో జమ చేయాలి. అలా చేయలేదన్నది ఖాన్‌పై ఆరోపణ. ఈ కేసులో ఖాన్‌ను మూడుసార్లు పిలిచినా హాజరు కాలేదని కోర్టు ఆయనకు నాన్‌బెయిలెబుల్ వారెంట్ జారీ చేసింది. ఖాన్‌ను మార్చి 7 వరకల్లా కోర్టు ఎదుట హాజరుపరచాలని ఆదేశించింది. ఖాన్‌ను అరెస్ట్ చేసి తీసుకెళ్లేందుకే పోలీసులు సమాయత్తమవుతున్నట్లు తెలుస్తోంది. తాము ఖాళీ చేతులతో వెళ్లేది లేదని పోలీస్ ఉన్నతాధికారి ఒకరు చెప్పినట్లు తెలుస్తోంది. ఒవేళ ఖాన్‌ను అరెస్ట్‌చేస్తే నిరసనల్ని మరింత ఉధృతం చేస్తామని పార్టీ శ్రేణులు హెచ్చరించాయి.

## అయోధ్యలో ధన్నీపుర్ మసీదు నిర్మాణానికి అనుమతి

**అయోధ్య, మార్చి 5:** బాబ్రీ మసీదు - రామజన్మభూమి వివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో భాగంగా అయోధ్యలో దన్నీపుర్ మసీదు నిర్మాణానికి అయోధ్య అభివృద్ధి అధారిటీ' తుది ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఉత్తరప్రదేశ్ సర్కారు ఇచ్చిన అయిదు ఎకరాల స్థలంలో ఓ మసీదు, ఆసుపత్రి, పరిశోధన సంస్థ, గ్రంథాలయం, సామూహిక వంటశాల నిర్మాణాలు చేపడతారు. ఇండో-ఇస్లామిక్ కల్చరల్ ఫౌండేషన్ (ఐఐసిఎఫ్) ట్రస్టు ఆధ్వర్యంలో వీటిని నిర్మిస్తారు. స్థలమార్పిడి సమస్యతోపాటు మరికొన్ని అభ్యంతరాల కారణంగా ఈ ప్రక్రియ గత రెండేళ్లుగా ఆలస్యమవుతూ వస్తోంది. "శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో అయోధ్య మసీదు ప్రాజెక్టుకు ఆమోదం తెలిపాము. శాఖాపరమైన లాంఛనాలు పూర్తయ్యాక మంజూరైన ప్లాన్‌ను రెండు రోజుల్లోన్ల ఇండో - ఇస్లామిక్ ట్రస్టుకు అందజేస్తాం" అని అయోధ్య డివిజనల్ కమిషనర్ గౌరవ్‌దయాళ్ తెలిపారు. ఏప్రిల్ 21తో రంజాన్ నెల ముగిశాక ట్రస్టు సమావేశమై మసీదు నిర్మాణం ప్రారంభ తేదీని నిర్ణయిస్తుంది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 2021లో ఇప్పటికే శంకుస్థాపన రాయి వేశాము" అని ఐఐసీఎఫ్ కార్యదర్శి అతహర్ హుసేన్ వెల్లడించారు. కొత్త నిర్మాణానికి శైలిపరంగా బాబ్రీ మసీదుతో పోలికఉండదు కానీ, విస్తీర్ణంలో అంతకంటే పెద్దగా ఉంటుందన్నారు. అయోధ్య రామాలయానికి ఇది 22 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.

# హనీమూన్ కోసం వెళ్లిన నవజంటను సముద్రం మధ్యలో వదిలేసిన పర్యాటక ఏజెన్సీ
## రూ.40 కోట్ల పరిహారం కోరుతూ కోర్టుకెక్కిన జంట



**వాషింగ్టన్, మార్చి 5:** హనీమూన్ కోసం వెళ్లిన ఓ కొత్త జంటను ఓ పర్యాటక ఏజెన్సీ సముద్రం మధ్యలోనే వదిలేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. అమెరికాకు చెందిన ఆ జంట ఎలాగోలా సముద్రం మధ్య నుంచి ఈదుకుంటూ ఒడ్డుకు చేరింది. తమ ప్రాణాలతో చెలగాటమాడిన పర్యాటక ఏజెన్సీని రూ. 40 కోట్ల భారీ పరిహారం డిమాండ్ చేస్తూ కోర్టును ఆశ్రయించింది..

కాలిఫోర్నియాకు చెందిన ఎలిజెబెత్ వెబ్‌స్టర్, అలెగ్జాండర్ బర్కుల్‌లు 2021లో పెళ్లి చేసుకున్నారు. హవాయి దీవుల్లోని లనాయ్ ప్రాంతానికి హనీమూన్ వెళ్లాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. సెయిల్ మౌయి అనే పర్యాటక ఏజెన్సీని అందుకు సంప్రదించారు. సెప్టెంబర్ 2021లో టూర్‌కు వెళ్లారు. డైవింగ్ మాస్కులు, స్విమ్ సూట్ ధరించి సముద్ర గర్భంలోకి బయలుదేరారు. దాదాపు 44మంది ప్రయాణీకులను తీసుకెళ్లిన పడవను ఓ చోట నిలిపారు. ఈతకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెప్పిన బోట్ కెప్టెన్ ఎక్కడికి, ఎంత సమయంలోపు తిరిగి రావాలో మాత్రం స్పష్టం చేయలేదు. ఓ గంటసేపు నీటిలో గడిపిన ఆ దంపతులు సముద్రంలో అలజడిని గమనించారు. దాంతో, 15 నిమిషాలపాటు ఈదుకుంటూ పడవ దగ్గరకు చేరుకునేందుకు యత్నించగా..ఆ పడవ దూరంగా వెళ్లినట్లు అర్థమైంది. దానిని అందుకునేందుకు చేసిన ప్రయత్నం ఫలించలేదు. దాంతో, ప్రాణాలకు తెగించి ఈదుకుంటూ అతికష్టంమీద ఒడ్డుకు చేరుకోగలిగారు. మధ్యలో ఓ చోట నీరసం ఆవహించగా..ఐలాండ్‌లో నివసించే ఓ వ్యక్తి సాయం చేసినట్లు తెలిపారు. తాము ఆ సమయంలో ఎంతో మానసిక వేదనకు, భయాందోళనకు గురయ్యామని ఆ జంట పేర్కొంది. తమను ఒంటరిగా వదిలేసిన టూర్ ఏజెన్సీపై ఈ యేడాది ఫిబ్రవరి 23న కోర్టులో దావా వేశారు. తమ ప్రాణాలకు ముప్పు కలిగేలా వ్యవహరించిన ట్రావెల్ ఏజెన్సీ నుంచి 5 మిలియన్ డాలర్లు (రూ.40 కోట్లు) ఇప్పించాలని కోర్టును కోరారు.

## విఐటిలో ముగిసిన 'ఐటోపియా-2023'
# క్రీడలు, సాంస్కృతిక ఉత్సవం



ప్రసంగిస్తున్న పివి సింధు

**చెన్నై, మార్చి 5 ప్రభాతవార్త :** వీఐటీ ఎపిలో ఐటోపియా-2023' క్రీడలు, సాంస్కృతిక ఉత్సవం ఆదివారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెండుసార్లు బ్యాడ్మింటన్‌లో ఒలింపిక్ పథకాలు సాధించిన పద్మభూషణ్ పి.వి.సింధు హాజరయ్యారు. ఆమె చేతుల మీదుగా క్రీడలలో విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకడమిక్స్ మరియు స్పోర్ట్స్‌కు సమాన ప్రాముఖ్యత ఇవ్వాలని, జీవితంలో రెండూ ముఖ్యమైనవి కాబట్టి విద్యార్థులు అకడమిక్స్, స్పోర్ట్స్ రెండింటిపై దృష్టి పెట్టాలని అన్నారు. క్రీడలు మనల్ని శారీరకంగా దృఢంగా చేస్తాయని, శారీరక ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనదని తెలిపారు. నేను బ్యాడ్మింటన్ క్రీడాకారిణీగా బిజీ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ ఎంబీఏ పూర్తిచేశానని అన్నారు. ఐటో పియా- 2023 క్రీడా విజేతలను ఆమెఅభినందించారు. విద్యార్థులు కెరీర్‌లో రాణించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.వి.సింధు తండ్రి పి.వి.రమణ గౌరవ అతిథిగా హాజరయ్యారు. విఐటీ-ఏపి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌డాక్టర్ కోటారెడ్డిమాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో క్రీడలు కీలక పాత్రపోషి స్తాయని, విద్యార్థులు తమనైపుణ్యాలను పెం పొందించుకోవడానికి చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు.

# ఇక్కడి ప్రజలు మంచివారు, ప్రభుత్వం రక్షణ కల్పిస్తుంది
## ఉత్తరాది కార్మికులకు తమిళనాడు గవర్నర్ భరోసా



**చెన్నై, మార్చి 5:** ఉత్తరాది రాష్ట్రాల నుంచి తమిళనాడుకు వచ్చిన వలస కార్మికులపై దాడులు జరుగుతున్నాయంటూ సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి కావడం కలకలం రేపింది. దాంతో, బీహార్‌లాంటి రాష్ట్రాల నుంచి వలస వచ్చి తమిళనాడులో ఉంటున్న కార్మికుల్లో భయాందోళనలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో తమిళ నాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఇప్పటికే బీహార్ ముఖ్యమంత్రితో మాట్లాడి వివరణ ఇచ్చారు. ఇదే అంశంపై తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి స్పందించారు. తమిళనాడు ప్రజలు మంచివారని, స్నేహపూర్వ కంగా ఉంటారని ఉత్తరాది కార్మికులకు భరోసా ఇచ్చారు. ఉత్తరాది రాష్ట్రాల నుంచి తమిళనాడులో ఉంటున్న కార్మికులు ఎలాంటి భయాందోళనలకు గురి కావొద్దని, వారి రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. గవర్నర్ తరఫున తమిళనాడు రాజ్‌భవన్ ఈమేరకు ట్వీట్‌చేసింది. బీహార్‌తోపాటు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వలసకార్మికులపై తమిళనాడులో దాడులు జరుగుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వైరలైన వీడియోలతో భయానక పరిస్థితి నెలకొంది. దాంతో, తమిళనాడు సిఎం స్టాలిన్‌కు బీహార్ సిఎం నితీశ్‌కుమార్ ఫోన్ చేసి పరిస్థితిపై ఆరా తీశారు. తమ రాష్ట్ర కార్మికులకు భద్రత కల్పించాలని స్టాలిన్‌ను నితీశ్ కోరారు. అయితే, వైరల్ అయిన వీడియోలు తమ రాష్ట్రానికి చెందినవి కావని స్టాలిన్ తెలిపారు. ఈ నేపథ్యంలో వదంతులు సృష్టించిన ఇద్దరు హిందీ పత్రికల జర్నలిస్టులపై కేసులునమోదు చేసినట్లుతమిళనాడు అధికారులు తెలిపారు.

## విమానంలో తోటి ప్రయాణికుడిపై మూత్ర విసర్జన
# ఈసారి అమెరికన్ ఎయిర్‌లైన్స్‌లో..

**న్యూఢిల్లీ, మార్చి 5 :** ఎయిరిండియా మూత్ర విసర్జన ఘటన మరువకముందే అమెరికన్ ఎయిర్‌లైన్స్‌లో అదే తరహాలో మరో ఘటన వెలుగు చూసింది. న్యూయార్క్ నుంచి ఢిల్లీకి వస్తున్న ఓ ప్రయాణీకుడు పక్కనే కూర్చున్న మరో వ్యక్తిపై మూత్ర విసర్జనకు పాల్పడ్డాడు. ఎఎ 292 నెంబర్ విమానంలో ఈ ఘటన జరిగింది. ఈ విమానం శుక్రవారం రాత్రి 9..16కు న్యూయార్క్‌లో బయలుదేరింది. దాదాపు 14 గంటలు ప్రయాణించి ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. ఈ ఘటనలో నిందితుడు అమెరికాలోని ఓ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థి అని గుర్తించారు. మూత్రం పోసే సమయంలో అతడు తాగిన మైకంలో నిద్ర మత్తులో ఉన్నట్లు చెబుతున్నారు. ఆ మూత్రం పక్కనే ఉన్న తనపై పడినట్లు తోటి ప్రయాణీకుడు వెంటనే విమాన సిబ్బందికి తెలియజేశాడు. ఆ తర్వాత నిందితుడు క్షమాపణ చెప్పడంతో బాధితుడు మనసు మార్చుకొని పోలీసుల దాకా తీసుకెళ్లేందుకు ఆసక్తి చూపలేదని తెలుస్తోంది. అయితే, విమాన సిబ్బంది మాత్రం ఈ విషయాన్ని వెంటనే పైలట్ ద్వారా ఇందిరాగాంధీ విమానాశ్రయంలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ దృష్టికి తీసుకెళ్లారు. మూత్ర విసర్జన చేసిన భారత విద్యార్థిని భవిష్యత్‌లో తమ విమానాల్లో అనుమతించబోమని అమెరికన్ ఎయిర్‌లైన్స్ తెలిపింది. మూత్ర విసర్జనే కాకుండా అంతకుముందు ఆ విద్యార్థి తమ సిబ్బందితో వాగ్వాదానికి దిగినట్లు పేర్కొంది.



# కులాంతర వివాహం చేసుకున్న జంటకు రూ.6 లక్షలు జరిమానా విధించిన గ్రామ పెద్దలు

**చామరాజనగర్, మార్చి 5:** కులాంతర వివాహం చేసుకున్న ఓ జంటకు గ్రామ పెద్దలు రూ.6 లక్షల జరిమానా విధించిన ఘటన కర్నాటకలో జరిగింది. చామరాజనగర్ జిల్లాలో కులాంతర వివాహం చేసుకున్న ఓ జంటను గ్రామ పెద్దలు తమ గ్రామం నుంచి బహిష్కరించడంతోపాటు రూ.6 లక్షల జరిమానా విధించారు. వివరాలు ఇలా ఉన్నాయి. కునగల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు వేరే కులం అమ్మాయిని ప్రేమించి కుటుంబ పెద్దల అంగీకారంతో ఐదేళ్ల క్రితమే వివాహం చేసుకున్నాడు. అయితే, ఇద్దరూ వేర్వేరు కులాలకు చెందినవారని గ్రామ పెద్దలకు ఇటీవలే తెలియడంతో వారి పట్ల అమానుషంగా వ్యవహరించారు. దాంతో, ఆ జంట మార్చి 1న పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఉప్పరశెట్టి కులానికి చెందిన గోవిందరాజు..మాండ్యాకు చెందిన శ్వేత అనే దళిత యువతిని ప్రేమించాడు. ఇరు కుటుంబాల అంగీకారంతో ఈ జంట ఐదేళ్ల క్రితమే రిజిస్టర్ట్ మ్యారేజ్ చేసుకుంది. అయితే, వారిద్దరూ వేర్వేరు కులాలకు చెందినవారని ఇటీవలి వరకూ గ్రామస్థులకు తెలియదు. ఓ సందర్భంలో శ్వేత తాను దళిత కులానికి చెందిన వ్యక్తినని ఒకరితో చెప్పడంతో..అది గ్రామమంతా తెలిసింది. దాంతో, ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామ పెద్దలు ఈ యేడాది ఫిబ్రవరి 23న సమావేశం ఏర్పాటు చేసి..వారి తల్లిదండ్రులను పిలిపించారు. రూ.3 లక్షల జరిమానా చెల్లించాలంటూ హుకుం జారీచేశారు. దాంతో, గోవిందరాజు తమ గ్రామంలోని 12మందిపై కేసు పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న పెద్దలు జరిమానాను రెట్టింపు చేస్తున్నట్లు ప్రకటించారు. రూ.6 లక్షలు జరిమానా చెల్లించడంతోపాటు గ్రామం నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై దర్యాప్తు జరుపుతున్నామని అధికారులు తెలిపారు.

# టాయిలెట్‌లో రూ.2 కోట్ల విలువైన బంగారు కడ్డీలు!

**న్యూఢిల్లీ, మార్చి 5:** టాయిలెట్‌లో రూ.2 కోట్ల విలువ చేసే బంగారు కడ్డీలు కనిపించడం కలకలం సృష్టించింది. ఈ ఘటన ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఆదివారం చోటుచేసుకుంది. ఎయిర్‌పోర్టు అధికారులు ఆగి ఉన్న విమానాన్ని తనిఖీ చేస్తుండగా..వాష్‌రూంలో సింక్‌కు దిగువన టేప్‌తో అతికించిన బూడిద రంగు పర్సు కనిపించింది. దాంతో, వెంటనే అధికారులు ఆ పర్సును స్వాధీనం చేసుకొని చూడగా..అందులో మూడు వేల గ్రాముల బరువున్న బంగారు కడ్డీలు లభించాయి. వాటి విలువ రూ.2 కోట్లపైనే ఉంటుందని అధికారులు తెలిపారు. దీనిపై కస్టమ్స్ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 324, మృతులు జీరో

## దేశంలో మొత్తం బాధితులు 4,46,87,820

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 324కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,87,820కి చేరిందని కేంద్రఆరోగ్య,కుటుంబసంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తంబాధితుల్లో ఇప్పటివరకు 4,41,54, 254 మంది కోలుకోగా 2791 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకుదేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,30,775కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్‌బారినపడి కోలుకుంటున్న వారి(రిక వరీ రేటు) 98.81శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,824కి చేరగా, 79,89,127 మంది వరకు కోలుకున్నారు. 1,48,423మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,014కి చేరింది. అందులో 67,58,033మంది కోలుకున్నారు. 71,588 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,74,135కి చేరింది. అందులో 40,33,433 మంది కోలుకున్నారు. 40,311 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,974కి చేరింది. అందులో 35,56,791 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



వైజాగ్ సమ్మిట్‌లో ప్రముఖులతో శ్రీసిటీ ఎండి రవీంద్ర సన్నారెడ్డి

# శ్రీసిటీ పారిశ్రామికవాడలో మరో ఐదు కొత్త పరిశ్రమలు
## 14 ప్లాంట్ల విస్తరణ, 7,075 కోట్ల పెట్టుబడికి ప్రతిపాదనలు
## అన్నీ అనుకూలిస్తే ఇంకా 17,500 ఉద్యోగాలు
## వైజాగ్ సమ్మిట్‌తో శ్రీసిటీ పరిసర ప్రాంతాల్లో నూతనోత్సాహం

**తడ, మార్చి 5 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా ప్రచారంలో ఉన్న విశాఖపట్నంలో రెండురోజుల గ్లోబల్ ఇన్వస్టర్ల సమ్మిట్ అక్కడికి సుదూరంలో ఉన్న శ్రీసిటీకి నూతనోత్సాహం తీసుకొచ్చింది. వైజాగ్ పారిశ్రామిక సదస్సు కారణంగా శ్రీసిటీ పారిశ్రామికవాడలో కొత్త పరిశ్రమలకు ప్రతిపాదనలు వచ్చాయి. గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ 2023లో మరో ఐదు కొత్త పరిశ్రమలకు ప్రతిపాదనలు వచ్చినట్లు శ్రీసిటీ అధికారులు ఆదివారం తెలిపారు. ఇప్పటికే ఉన్న పరిశ్రమలలో 15 ప్లాంట్లు విస్తరించనున్నట్లు కూడా చెప్పారు. విశాఖపట్నం పెట్టుబడుల సదస్సు వేదిక నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో 14 పరిశ్రమలను వర్చువల్‌గా ప్రారంభించగా, అందులో సగం అంటే 7 పరిశ్రమలు శ్రీసిటీకి చెందినవి ఉండటం విశేషం. కేంద్ర, రాష్ట్రమంత్రుల సమక్షాన శ్రీసిటీ ఎండి డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఇతర ప్రముఖులు పెట్టుబడుల ఒప్పంద పత్రాల మార్పిడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఎంఓయులపై డాక్టర్ రవీంద్ర రవీంద్ర సన్నారెడ్డి ఆదివారం స్పందించారు. చురుకైన విధానాలతో రాష్ట్రంలో బలమైన పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. రాష్ట్రప్రభుత్వ ప్రోత్సాహం, మార్గదర్శకత్వంలో తిరుపతిజిల్లా శ్రీసిటీ అత్యంత ప్రాధాన్య పెట్టుబడి గమ్యస్థానాలలో ఒకటిగా ఆవిర్భవించిందన్నారు. ఈకారణంగా పెద్దఎత్తున ఉద్యోగాల కల్పనతోపాటు ఈ ప్రాంతం ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేయడానికి వీలు కలిగిందని రవీంద్ర సన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఉపాధి కల్పన ఆవశ్యకతను గుర్తించి పలు కంపెనీలు ఇక్కడ ప్రజలకు ఉపయోగపడుతున్నట్లు పేర్కొన్నారు. శ్రీసిటీకి సంబంధించి వర్చువల్ ప్రారంభోత్సవాలు జరిగిన పరిశ్రమలలో కింబర్లీ క్లార్క్, బ్లూస్టార్ ఉన్నాయి. నిర్మాణంలో ఉన్న డైకిన్ పరిశ్రమ స్కిల్‌డెవలప్‌మెంట్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఇవికాకుండా జపాన్, యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దక్షిణ కొరియా, జర్మనీలతో పాటు మన దేశానికి చెందిన కంపెనీలు పెట్టుబడి ప్రతి పాదనలు చేశాయి. వీటిలో లైట్ ఇంజినీరింగ్, ఫార్ములేషన్స్, టెక్స్‌టైల్స్, ఎఫ్ఎంసిజి, కన్జుమర్ డ్యూరబుల్స్ తదితరవి ఉన్నాయి. ఇవన్నీ పూర్తయితే ఏకంగా 7,075కోట్లవిలువైన పెట్టుబడితోపాటు 17,500 ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు.

# పుల్వామా అమర జవాన్ల భార్యలకు తీరని అవమానం
## కారుణ్య మరణాలకు అనుమతివ్వాలంటూ రాజస్థాన్ గవర్నర్‌కు వినతిపత్రం

**జైపూర్, మార్చి 5:** పుల్వామా దాడిలో అసువులు బాసిన సిఆర్‌పిఎఫ్ అమరజవాన్ల భార్యలకు తీరని అవమానం ఎదురైంది. తమకు న్యాయం చేయాలని కోరుతూ రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లోని సాహిద్ స్మారకం వద్ద ధర్నాకు దిగిన ముగ్గురు సిఆర్‌పిఎఫ్ అమర జవాన్ల భార్యల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. రాష్ట్రంలోని అశోక్‌గెహ్లాట్ ప్రభుత్వం ఇంతగా తమను అవమానించడం భరించలేకపోతున్నామని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం తమకు న్యాయం చేస్తామని మాటిచ్చి నిలబెట్టుకోలేదని వాపోయారు. కారుణ్య మరణాలకు అనుమతించాలని కోరుతూ బాధితులు గవర్నర్‌కు వినతిపత్రం సమర్పించారు.

**ప్రభుత్వ ఉదాసీన వైఖరిపై అమర జవాను భార్య కంటతడి:** రాష్ట్ర ప్రభుత్వం తమ గోడును పట్టించుకోకపోవడమే కాకుండా పోలీసు బలగాలతో తమను చెదరగొట్టారని పుల్వామా అమరవీరుడు రోహితేశ్ లంబా భార్య మంజు లంబా (23)వాపోయారు. ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్‌కు తమ బాధలు చెప్పుకునేందుకు వెళ్లే ప్రయత్నం చేసినా తమను పట్టించుకోలేదని, ఆ మాత్రం సమయం కూడా ఆయనకు లేదా అని మంజులంబా ప్రశ్నించారు. పోలీసు అధికారులు కనీస గౌరవం కూడా ఇవ్వకుండా తమ పట్ల కరకుగా వ్యవహరించారని ఆమె వాపోయారు. " మేం ప్రాణాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నాము. మా పట్ల ఇంత అమర్యాదగా ప్రవర్తించడం ఇది తొలిసారి కూడా కాదు" అని ఆమె అన్నారు. తమ పట్ల దురుసుగా ప్రవర్తించిన రాజస్థాన్ పోలీసులపై ముఖ్యమంత్రి చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రపోలీసు అధికారులు పుల్వామా అమరవీరుల భార్యలను ఈడ్చుకువెళ్తున్న ఫోటోలు కూడా వెలుగు చూశాయి. మరోవైపు అమర వీరుల భార్యలకు న్యాయం చేయాలని కోరుతూ బిజెపి ఎంపి కిరోడిలాల్ మీనా జైపూర్‌లో నిరసన చేపట్టారు.



**గవర్నర్‌కు వినతిపత్రం:** రాజస్థాన్ ప్రభుత్వం తమ గోడు పట్టించుకోవడం లేదంటూ పుల్వామా అమరవీరుల భార్యలు ముగ్గురు రాష్ట్ర గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రాను కలుసుకున్నారు. తమను కారుణ మరణాలకు అనుమతించాలని కోరుతూ ఓ విజ్ఞాపన పత్రాన్ని ఆయనకు అందజేశారు.

## నాయకపోడ్ ఆదివాసీలకు భూమిహక్కు పత్రాలు ఇవ్వాలి

### గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌కి సిపిఎం విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** దండేపల్లి మండలం కోయపోచగూడెంలో అటవీ భూమిని సాగుచేసుకుంటున్న నాయకపోడ్ ఆదివాసీ కుటుంబాలకు భూమిహక్కు పత్రాలను ఇవ్వాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కమిటీ సబ్యులు పి ఆశయ్యతోపాటు సాగుదారులు ఆదివారం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతిపత్రం సమర్పించారు. దండేపల్లి మండలం కోయపోచగూడెంలో 52 నాయకపోడ్ ఆదివాసీ కుటుంబాలు మాకులపేట శివారు సర్వే నంబర్ 25, 26లలోని 150 ఎకరాల విస్తీర్ణం గల భూమిని 2002 నుంచి సాగుచేసుకంటున్నారని.. అట్టి భూమిని సాగు చేయకూడదని అటవీ శాఖ అధికారులు పోలీసులతో కలిసి గ్రామంపై దాడి చేసి చిత్రహింసలకు గురిచేశారని వారు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అక్రమ కేసులు పెట్టారని.. మహిళలని కూడా చూడకుండా 12 మందిని ఆదిలాబాద్ జైలులో ఉంచారని ఆందోళన వ్యక్తం చేశారు. వారు జైలు నుంచి విడుదలైన తరువాత తిరిగి అదే భూమిని వారు సాగుచేస్తున్నారని సీపీఎం నాయకులు మంత్రికి వివరించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పోడుభూముల సర్వే చేసి హక్కు పత్రాలు పంపిణీ చేస్తామని సర్వేపనులు ప్రారంభించిందని.. అయితే ఆ సర్వేలో ఈ గ్రామాన్ని చేర్చలేదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ.. అక్కడే నివసిస్తున్న గిరిజనులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని నాయకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కాబట్టి మంత్రిగా జోక్యం చేసుకొని ఆ భూమిని సర్వే జాబితాలో చేర్చి వాస్తవ సాగుదారులకు పట్టాలు ఇప్పించేందుకు మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు తగు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా సీపీఎం నాయకులు, సాగుదారులు మంత్రిని కోరారు.

## పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న 100 మంది డిఎస్‌పిలు

### వారికి ప్రమోషన్లు కల్పించండి

### సిఎం కెసిఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి లేఖ

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 1996 సబ్‌ఇన్‌స్పెక్టర్ బ్యాచ్ వాళ్లు కొన్ని సంవత్సరాలుగా డిఎస్‌పి పదోన్నతల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి పదోన్నతలు కల్పించాలని సిఎం కెసిఆర్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కోరారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌కు లేఖ రాసారు. గత 26సంవత్సరాలుగా వీళ్ల ఎదురుచూస్తున్నారన్నారు. 26 సంవత్సరాలలో వీరికి కేవలం ఇన్‌స్పెక్టర్‌గా ఒక్కటే ప్రమోషన్ వచిందన్నారు. ఇన్‌స్పెక్టరన అయిన తరువాత వీరిలో కొందరికి మాత్రమే డిఎస్‌పిలుగా పదోన్నతులగా వచ్చాయన్నారు. ఇంకా 100మందికిపైగా డిఎస్‌పి పదోన్నతులుగా ఎదురుచూసున్నారన్నారు. మూడు సంవత్సరాలుగా డిఎస్‌పి ప్రమోషన్ కోసం వేచిచూస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ వీరికి పదోన్నతలు ఇవ్వాలని కోరుతున్నానన్నారు. ఈ అంశాన్ని ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సైతం ప్రస్తావించినట్లు తెలిపారు. ఈ అంశంపై సభలో మంత్రి మహముద్ అలీ స్పందించి ఈ అంశాన్ని పరిశీలిస్తామని సిఎం దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పారన్నారు. అందుకే నేను మీకు గుర్తు చేసేందుకు లేఖ రాస్తున్నానన్నారు. వీరి అభ్యర్థతను పరిశీలించి డిఎస్‌పిలుగా పదోన్నతులు ఇవ్వాలనికోరుతున్నానన్నారు.

## గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశానికి నోటిఫికేషన్

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** తెలంగాణలోని గురుకుల జూనియర్ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాలకు తెలంగాణ స్టేట్ రెసిడెన్షిల్ జూనియర్ కాలేజ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టిఎస్‌ఆర్జేసీ) సెట్-2023 నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 2,996 సీట్లు ఉండగా, ఇందులో ఎంపీసీలో 1,496 సీట్లు, బైపీజీలో 1,440 సీట్లు, ఎంఈసీలో 60 సీట్లు ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరగనున్న 10వ తరగతి పరీక్షలో మొదటి ప్రయత్నంలో ఉత్తీర్ణులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులకు చివరి తేదీ ఈ నెల 31వ తేదీ కాగా, ప్రవేక్ష పరీక్షను మే 6వ తేదీన నిర్వహించనుంది. ఈ ప్రవేశ పరీక్షను రాష్ట్రంలోని ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, నల్లగొండ, మహబూబ్‌నగర్, హైదరాబాద్, సంగారెడ్డి, సిద్ధిపేట్, మెదక్ జిల్లా కేంద్రాల్లో నిర్వహిచనున్నట్లు గురుకుల విద్యాలయాల సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

## రాష్ట్రంలో విద్యావిధానాన్ని జాతీయం చేయాలి

### ప్రాథమికవిద్య నుంచి ఉన్నతవిద్య వరకు ఉచితంగా అందించాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 5, ప్రభాతవార్త:** విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు ఫీజులను దండుకుంటున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ విద్యా సంస్థలు ర్యాంకుల కోసం విద్యార్థులను మానసికంగా హింసించడం వల్లనే ప్రతి ఏడాది వందలాది మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అయిన సిఎం కెసిఆర్ గుండె కరగడం లేదని, చనిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులను పరామర్శించిన దాఖాలాలు లేవని ఆరోపించారు. ఆదివారం తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన బిసి విద్యార్థి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు కార్పోరేట్, ప్రైవేటు విద్యా సంస్థలతో కుమ్మకై భాగస్వామ్యులైనారని అందువల్లనే ఆ సంస్థలపై ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. గత మూడేళ్ల నుంచి ప్రభుత్వం విద్యార్థుల ఫీజుల రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా వారి జీవితాలతో చెలగాట మాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థుల చదువులు మానేసి వేరే పనులు చేసుకుంటున్నారని, విద్యార్థులను చదువులకు దూరం చేసేందుకు బర్రెలు, గొర్రెలు, చేప పిల్లలు పంపిణి చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. విద్యను జాతీయం చేయాలని ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. వారంపదిరోజుల్లోగా ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే సహించేది లేదని సిఎం కుర్చీ కోసం ఉద్యమిస్తామని జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. అనంతరం ఆయన తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా గిడుగు మహేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సాయితేజను నియమించారు. వారం రోజుల్లో పూర్తి కార్యవర్గాన్ని ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, నాయకులు విక్రమ్‌గౌడ్, గుడూరు భాస్కర్, బడేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం

### బస్తీ దవాఖానాలు పేదల దోస్తీ దవాఖానాలు

### ఆర్థిక, ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి హరీశ్‌రావు



బస్తీ దవాఖానను ప్రారంభిస్తున్న ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక, మార్చి 5, ప్రభాతవార్త:** మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి కోరిక మేరకు దుబ్బాక 100 పడకల ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య,వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ఆదివారం దుబ్బాక పట్టణంలో 16 వార్డులో వార్డు కౌన్సిలర్ దేవుని లలిత వార్డులో వంద పడకల ఆసుపత్రలో డయాలసిస్ సెంటర్‌తో పాటుగా రింగ్ రోడ్డు నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు. అలాగే రామ సముద్రం కట్టపై వీధి లైట్లు, బెస్తా సంఘం అభివృద్ధికి నిధులతో పాటుగా డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద బస్తీ దవాఖానను ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, ఫారుక్ హుస్సేన్, జెడ్పీ చైర్మన్ రోజాశర్మలతో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించే క్రమంలో ఆసుపత్రికి డయాలసీస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి కోరగా 100 పడకల ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ కు తగినా ఏర్పట్లు చేపిస్తాన్నాని మాట ఇచ్చాను, అదే మాట ప్రకారం ఈ రోజు డయాలసిస్ సెంటర్ ను ప్రారంభిచుకున్నామని తెలిపారు. కిడ్నీ సంబందిత వ్యాధులు ఉన్న రోగులు గతంలో కరీంనగర్, సిరిసిల్ల, సిద్దిపేట, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వైద్యం కోసం వెల్లె వారిని నేటి నుండి కిడ్నీ సంబంధిత రోగుల సమస్యలు తీరుతాయన్నారు. దయాలసిస్ సెంటర్ దయాలసిస్ రోగులకు వరంగా మారిందన్నారు. దయాలసిస్ రోగులకు ఆసర పెన్షన్, ఉచిత బస్‌పాస్ అందిస్తున్న ఘనత కేవలం కేసిఆర్ సర్కార్‌దే నన్నారు. త్వరలో వంద పడకల ఆసుపత్రిలో రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. వంద పడకల ఆసుపత్రిలో రోగులకు మేరుగైన వైద్యం అందిస్తున్నట్లు మంత్రి కితాబు ఇచ్చారు. అన్ని వసతలుతో కూడిన వెజ్, నాన్ వెజ్ ఇంటిగ్రెటేడ్ మార్కెట్ పనులను వారంలో ప్రారంభిస్తామని వెల్లడించారు. తెలంగాణ సర్కార్ పేద ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా బస్తీదవాఖానాలను ఏర్పాటు చేసి 57 రకాల పరీక్షలు, 154 రకాల మందులని ఉచితంగా ఆందిస్తున్నది ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కాశీనంధం, మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ చింతల జ్యోతికృష్ణ, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్, ఏఈ పృద్వీరాజ్, ఎంపిడిఓ భాస్కర శార్మ, బిజెపి నాయకులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దివంగత సాయన్న సేవలు మరువలేనివి

### ● మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మార్చి 5, ప్రభాతవార్త:** నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే దివంగత మాజీ ఎమ్మెల్యే జి. సాయన్న ఆశయ సాధనకు కృషి చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం కంటోన్మెంట్‌లోని సిల్వర్ కాంపౌండ్‌లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే జి. సాయన్న విగ్రహాన్ని మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డిలు ఆవిష్కరించారు. సాయన్న 72వ జయంతి సందర్భంగా కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ఘనంగా సాయన్న జయంతి వేడుకలు జరుపుకోవాల్సిన సమయంలో ఆయన భౌతికంగా మనమధ్య లేకపోవడం చాలా భాదాకరమన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా 5 పర్యాయాలు పని చసిన సాయన్న నిరంతరం ప్రజల మధ్యనే ఉంటు సమస్యల పరిష్కారంతో పాటు నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యాక్రమంలో బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్, సాయన్న కుమార్తె నివేదిత, టీఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణలో పాల్గొన్న మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి తదితరులు

## మద్యం విక్రయాల్లో 20.11 శాతం వృద్ధి

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకూ మద్యం విక్రయాల్లో 20.11 శాతం వృద్ధి రేటు నమోదైంది. రాష్ట్రంలో గత ఏడాది ఏప్రిల్ నుండి ఈ ఏడాది ఫిబ్రవరి నెల వరకూ రికార్డు స్థాయిలో 28, 894 కోట్ల రూపాయల మేర మద్యం విక్రయాలు జరిగి నట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఇందులో లిక్కర్ వాటా 80 శాతం కాగా, బీర్ వాటా 20 శాతం గా ఉంది. గత ఏడాది ఇదే సమయానికి బీర్ల విక్ర యాలతో పోలిస్తే ఇప్పుడు 20 శాతం పెరుగుదల నమోదైంది. ఇప్పటివరకూ 3.50 కోట్ల లిక్కర్, 4.52 కోట్ల బాక్సుల బీర్లు అమ్ముడయ్యాయి. గత ఏడాది కాలంలో తెలంగాణలో 2,467.36 బల్క్ లీటర్ల బీర్‌ను సేవించడంతో తలసరి బీరు వినియోగం 6.99 శాతంగా రికార్డయింది.

## నిలిచిన పప్పు శనగ కొనుగోళ్లు

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పప్పు శనగ కొనుగోళ్లు నిలిచిపోయాయి. ప్రధానంగా మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వారం రోజులుగా జరుగుతున్న పప్పు శనగ కొనుగోళ్లు నిలిపివేశారు. మార్కెట్‌లో అలంపూర్, కలుగొట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఈ మేరకు అలంపూర్‌కు 5,900 క్వింటాళ్లు, కలుగొట్ల సహకార సంఘానికి 2,600 క్వింటాళ్లకు అనుమతులు రాగా శనివారం మధ్యాహ్నమే ఈ కోటా పూర్తయినట్లు అధికారులు ప్రకటించారు. కోటా పూర్తి కావడంతో అప్పటి నుండి పప్పు శనగ కొనుగోళ్లను నిలిపివేసినట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు.

## మరో రూ.1,000 కోట్ల అప్పునకు ఇండెంట్

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ మరో 1,000 కోట్ల రూపాయల మేర రుణం చేసేందుకు ఇండెంట్ పెట్టింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ రిజర్వ్ బ్యాంక్‌కు తెలిపింది. ఈ నెల 6వ తేదీన రిజర్వ్ బ్యాంక్ నిర్వహించే బహిరంగ వేలంలో సెక్యూరిటీ బాండ్లను తనఖా ద్వారా ఈ మొత్తాన్ని సమీకరించుకోనుంది. ఇందులో 500 కోట్ల రూపాయలు 11 ఏళ్ల కాలానికి, మరో 500 కోట్ల రూపాయలు 23 ఏళ్ల కాల పరిమితితోను రుణాన్ని సమకూర్చుకోనుంది.

## కృత్రిమ కండల కోసం హార్మోన్ ఇంజక్షన్లు

### ● హైదరాబాద్ జిల్లాలో అడ్డగోలు వ్యవహారాలు




కృత్రిమ కండల కోసం హార్మోన్ ఇంజక్షన్లు, ట్యాబ్లెట్లను విక్రయిస్తూ టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నేరగాళ్లు

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** నగరంలోని జింలు అక్రమాలకు కేరాఫ్‌గా మారాయి. జింలలో వ్యాయామం చేసేందుకు, దేహదారుడ్యం పెంచుకునేందుకు వచ్చే యువతకు కృత్రిమంగా కండలు పెరిగేందుకోసం నిర్వాహకులు హార్మోన్ ఇంజక్షన్లతో పాటు ట్యాబ్లెట్లను వాడుతున్న వైనాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు నేరగాళ్లు పట్టుబడగా వారి వద్ద నుంచి 180 హార్మోన్ ఇంజక్షన్లతో పాటు 1100 ట్యాబ్లెట్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి శుక్రవారం మీడియాకు వెల్లడించారు. వైజాగ్‌కు చెందిన దాల్‌సెట్టి ఓంప్రకాష్ (40) కొంతకాలంగా నగరంలోని సనత్‌నగర్‌లో వుం టూ ఫ్రీలాన్స్ జిం ట్రైనర్‌గా కొనసాగుతున్నాడు. కూకట్‌పల్లిలో జిం ట్రైనర్‌గా వుంటున్న ఇతను తన వృత్తిలో ఆశించిన మేరకు ఆదాయం రాకపోవడంతో పక్కదారి ప ట్టాడు. తన వద్ద జింలో శిక్షణకు వచ్చే వారికి కృత్రిమంగా కండలు పెంచుకునేందుకు హార్మోన్ ఇంజక్షన్లతో పాటు ట్యాబ్లెట్లను వాడాలని సూచించేవాడు. ఓంప్రకాష్ మాటలను కొంతమంది విశ్వసించి, వీటిని తమకు ఇవ్వాలని కోరేవారు. దీంతో హార్మోన్ ఇంజక్షన్లతో పాటు ట్యాబ్లెట్లను సమకూర్చుకునేందుకు ఓం ప్రకాష్ వైజాగ్‌కు చెందిన తన చిన్ననాటి స్నేహితుడు అవినాష్‌తో మాట్లాడాడు. అవినాష్ ఫార్మా రంగంలో వుండడం, అతను కూడా ఈ తరహా గోల్‌మాల్ వ్యాపారాలు చేస్తుండడంతో ఇద్దరి మధ్య డీల్ కుదిరింది. దీని తరువాత అవినాష్ హార్మోన్ ఇంజక్షన్లతో పాటు ట్యాబ్లెట్లను ఓం ప్రకాష్‌కు తక్కువ ధరకు ఇస్తుండగా దీనిని అతను ఎక్కువ ధరకు తన వద్దకు వచ్చే యువకులకు అమ్మేవాడు. ఇదే సమయంలో అంబర్‌పేట్‌కు చెందిన సరోడె నరేష్ (38)తోనూ ఓం ప్రకాష్ పరిచయం పెంచుకున్నాడు. ఇతని వద్ద నుంచి హార్మోన్‌లకు సంబంధించిన ట్యాబెట్లను కొనేవాడు. దీంతో పాటు చాంద్రాయణగుట్టకు చెందిన మరో జిం ట్రైనర్ సయ్యద్ ఫారుక్ (27)తోనూ ఓం ప్రకాష్ పరి చయం పెంచుకుని అతని వద్దకు వచ్చే యువకులకు హార్మోన్ ఇంజక్షన్లతో పాటు ట్యాబ్లెట్లను అమ్మసాగాడు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండ ల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలోని పోలీసు బృందం, సంజీవరెడ్డి నగర్ పోలీసులతో కలిసి గురువారం రాత్రి ఎస్ఆర్ నగర్ పరిధిలో దాడిచేయగా ఓం ప్రకాష్, నరేష్, సయ్యద్ ఫారుఖ్‌లు పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి హార్మోన్లకు సంబంధించి దురడెక్స్ 250 ఎంజి ఇంజక్షన్లు 120, సిజెట్ 250, ఎంజి ఇంజక్షన్లు 60, స్టాంబియర్ 10 ఎంజి ట్యాబెట్లు 500, ఎయిర్ క్లీన్ 40 ఎంజి మాత్రలు 500, డెబోలన్ 10 ఎంజి మాత్రలు 100 పట్టుబడ్డాయి. పట్టుబడ్డ నిందితులను త దుపరి విచారణ నిమిత్తం ఎస్ఆర్ నగర్ పోలీసులకు అప్పగించారు.

## ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు

### నేటి సాయంత్రంలోపు పరీక్షా కేంద్రాల వివరాలు ఇవ్వాలి

### డిఇఓలకు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఆదేశం

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న ఎస్ఎస్‌సీ పరీక్షా కేంద్రాల దగ్గర సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు జిల్లా విద్యాశాఖాధికారుల(డీఈవో)ను ఆదేశించారు. జిల్లాల్లో ఎన్ని పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారో తెలుపుతూ నేటి(సోమవారం) సాయంత్రం వరకు వివరాలను డైరక్టర్ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోని చీఫ్ సూపరింటెండెంట్ రూమ్‌లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలుగా గుర్తించిన వాటిలో సీఎస్ రూమ్‌లలో రెంటల్ పద్ధతిలో గానీ, పర్మినెంట్‌గా గానీ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్ని పరీక్షా కేంద్రాలను ఎంపిక చేశారు.. వాటిలో ఇప్పటికే సీసీటీవీ కెమెరాలు ఉన్న పరీక్షా కేంద్రాలు ఎన్ని.. సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సిన కేంద్రాలు ఎన్ని అనే పూర్తి వివరాలను డైరక్టర్ కార్యాలయానికి సోమవారం సాయంత్రంలోగా పంపించాలన్నారు. డీఈవోలు పంపించే వివరాల ఆధారంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. అయితే ప్రైవేటు విద్యాసంస్థల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తే.. ఆయా పరీక్షా కేంద్రంలోని సీఎస్ రూమ్‌లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటును ప్రైవేటు విద్యా సంస్థలే ఏర్పాటు చేసేలా చూడాలని డీఈవోలను డైరక్టర్ ఆదేశించారు. ఈ ఏడాది ఏప్రిల్ 3 నుంచి 13 వరకు ఎస్ఎస్‌సీ పరీక్షలు జరగనున్నాయి. గత ఏడాది రాష్ట్రంలో 2861 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 2022-23లో జరిగిన పరీక్షలకు 5,09,275 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు.

## శిక్ష తక్కువవుతుందని లొంగిపోయిన హరిహరకృష్ణ

### నిందితుడిని మానసిక వైద్యునితో పరీక్షించే అవకాశం

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), మార్చి 5, ప్రభాతవార్త:** బిటెక్ విద్యార్థి నవీన్ హత్య కేసు నిందితుడు హరిహరకృష్ణ పక్కా ప్రణాళికతో హత్యచేసి సాక్ష్యాధారాలను మార్చే ప్రయత్నాలు చేసి చివరకు పోలీసులకు లొంగిపోయినట్లు కస్టడీలో వెల్లడించినట్లు సమాచారం. హత్య చేసిన అనంతరం పోలీసులకు స్వయంగా లొంగిపోతే శిక్ష తగ్గుతుందని, హత్య ప్రణాళిక కూడా పలు వీడియోలలో చూసి పథకం పన్ని హత్య చేసినట్లు తెలుస్తుంది. హరిహరకృష్ణ ఇచ్చే సమాధానాలతో పోలీసులే విస్తుపోయారు. ఇంత క్రూరంగా తన స్నేహితుడిని హత్య చేసినప్ప టికీ హరిహరకృష్ణలో ఎలాంటి పశ్చాతాపం లేకపోవడంతోపాటు మామూలుగా ఉండడంతో పోలీసులు మానసిక స్థితిని సైకాలజిస్ట్‌కు చూపించే ఆలోచనలో కూడా ఉన్నట్లు తెలుస్తుంది. హరిహరకృష్ణ హత్య జరిగిన అనంతరం ఖమ్మం, వరంగల్ తదితర ప్రాంతాలకు వెళ్లిరావ డంతో పోలీసులు ఆయా ప్రాంతాలకు హరిహరకృష్ణను తీసుకెళ్లి విచారించనున్నట్లు తెలుస్తుంది.

## అమ్మ అందరికీ స్ఫూర్తిదాయకం

### 'విజయలక్ష్మి శతకం' ఆవిష్కరణలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**గజ్వేల్, మార్చి 5, ప్రభాతవార్త:** కొవ్వొత్తి తాను కరుగుతూ లోకానికి వెలుగునిస్తుంది.. అమ్మ కూడా అంతే అని... కుటుంబానికి నిలువెత్తు ప్రేమ, ఆప్యాయత చూపుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్‌లో రాగ ఆర్ట్స్ అకాడమీలో హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర్‌నారాయణ రచించిన రాయారావు విశ్వేశ్వర్‌రావు మాతృమూర్తి అయిన 'విజయలక్ష్మి శతకం' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్



యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలు మాట్లాడుతూ అమ్మ గురించి మా ట్లాడేంత సాహిత్యం నా దగ్గర లేకపోవచ్చు కానీ అమ్మ అందరికీ ఆదర్శప్రాయురాలని పేర్కొ న్నారు. హాస్యబ్రహ్మ శంకర్‌నారాయణ విజయలక్ష్మి అమ్మ గురించి రాసిన పుస్తకంలో అందరికి అర్థమయ్యే రీతిలో.. 3వ తరగతి చదువుకున్న పిల్లలకు సైతం అర్థమయ్యే భాషలో రాయడం అభినందనీయమన్నారు. 7వ తరగతి వరకు చదువుకున్న విజయలక్ష్మి ఎన్నో కవితలు, సాహిత్యాలను రచించడం అభినందనీయమన్నారు.

విశ్వేశ్వరరావు అమ్మ గురించి పుస్తకాన్ని రాయించడం ఆయన గొప్పతనానికే నిదర్శనమన్నారు. రాబోయే రోజుల్లో విజయలక్ష్మి అమ్మ శతకం అందరికి స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు. హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర్‌నారాయణ మాట్లాడుతూ గజ్వేల్ గడ్డ రుణం తీర్చుకోవడం కోసమే మాతృమూర్తి విజయలక్ష్మి శతకం రాసినట్లు తెలిపారు. అమ్మతనం కమ్మగా ఉంటుందని, ఇవే కాకుండా 21 శతకాలు రాశానని అందులో ఒక శతకం విజయలక్ష్మి అమ్మ గురించి రాయడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి విజయలక్ష్మి శతకం పుస్తకాలను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షుడు రాయారావు విశ్వేశ్వర్‌రావు, ఆత్మీయ అతిథులు దేవునూరి రాజేశ్వర్‌రావు, దోర్బల బాలశేఖరశర్మ, ముత్యంపేట గౌరిశంకరశర్మ, లోక్‌సత్తా ఉభయ రాష్ట్రాల కన్వీనర్ బండారు రాంమోహన్‌రావు, రాజశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలి

### ● అక్టోబర్ 1న ఢిల్లీలో భారీ బహిరంగ సభ: స్థితప్రజ్ఞ

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్స్ స్కీం సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ అన్నారు. నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ జాతీయ కార్యవర్గ సమావేశం ఆదివారం ఉదయం ఢిల్లీలోని ఎన్‌డి తివారీ భవన్‌లోని యూత్ సెంటర్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ అక్టోబర్ 1న ఉద్యోగులతో ఢిల్లీలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఎన్నికలు జరుగనున్న హర్యానా, మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో సిపిఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంతోపాటు ఓట్‌ఫర్‌ఓ పి ఎస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. నాడు కా ంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం కూడా పిఎఫ్ఆర్‌డి ఏ చట్టాన్ని అమలు చేస్తూ ఉద్యోగుల సొమ్మును కార్పొరేట్ల పాలు చేస్తోందని ఆరోపించారు. ఇటీవల హర్యానాలో ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులపై లాఠీ చార్జీ చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈచర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్.ఎం.ఓపిఎస్ దేశంలోని ప్రతి జిల్లాలో ఏప్రిల్ 16న పెన్షన్ రాజ్యాంగ మార్చ్‌ను నిర్వహించాలన్నారు. జూన్ 1 నుంచి పాత పెన్షన్ స్కీం జాతీయ ఉద్యమం క్విట్ ఇండియా రథయాత్రను దేశంలోని అన్ని రాష్ట్రాల్లో నిర్వ హిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 1 నుండి ఆగస్టు 9 వరకు జాతీయ కార్యవర్గం పాత పెన్షన్ పునరుద్దరణ కోసం ఘంటి బజావో, పెన్షన్ దిలావో, ఎంపి, ఎంఎల్‌ఏ కార్యక్రమాలను అదే విధంగా అక్టోబర్ 1న వ తేదీన ఢిల్లీ రాంలీల మైదానంలో పెన్షన్ శంఖ్ నాద్ భారీ బహిరంగ సభను నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశానికి 22 రాష్ట్రాల అధ్యక్ష, కార్యదర్శులతోపాటు రైల్వే ఆర్డినెన్స్, పోస్టల్, సీపీడబ్ల్యూడీ తదితర శాఖల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రతినిధులు హాజరయ్యారు. తెలంగాణ సిపిఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్‌గౌడ్‌లతోపాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు విజయ్‌కుమార్ బందు, సుబ్జిత్‌సింగ్, దారివాల్, వితేష్ కండెల్కర్, పరమానంద దహేరియా, అమ్రిక్ సింగ్ పెమజోన్గజె తదితరులు పాల్గొన్నారు.




ఢిల్లీలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్స్ స్కీం ప్రధాన కార్యదర్శి స్థితప్రజ్ఞ

## అవినాశ్‌రెడ్డికి సిబిఐ నుంచి మరోసారి పిలుపు

### హాజరుకాలేనన్న ఎంపి.. సర్వత్రా ఉత్కంఠ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 5:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సోమవారంనాడు కీలక విచారణ జరగనుంది. వివేకా హత్య జరిగినప్పటి నుంచి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, ఆయన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డిని సిబిఐ మరోసారి నోటీసులు ఇచ్చి విచారణకు రమ్మని పిలిచింది. సోమవారం ఉదయం హైదరాబాద్ సిబిఐ కార్యాలయంలో విచారణకు రావాలని అవినాష్‌రెడ్డికి నోటీసులు ఇచ్చింది. అయితే తాను హాజరు కాలేనని అవినాష్‌రెడ్డి చెప్పినప్పటికీ తప్పనిసరిగా హాజరు కావాల్సిందేనని సిబిఐ అధికారులు స్పష్టం చేశారని సమాచారం. పులివెందుల నియోజకవర్గంలో ముందస్తు కార్యక్రమాలు ఉన్నందున విచారణకు హాజర కలేదని అవినాష్‌రెడ్డి ఆదివారం సిబిఐకి లేఖ రాశారు. కాగా, వైఎస్ భాస్కర్‌రెడ్డిని కూడా సిబిఐ అధికారులు సోమవారం కడపలో విచారించనున్నారు.

## వైజాగ్ సమ్మిట్ అంతా జగన్నాటకమే

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**పీలేరు, మార్చి 5 ప్రభాతవార్త:** గత రెండు రోజులు క్రితం వైజాగ్‌లో జరిగిన పారిశ్రామిక వేత్తల (సమ్మిట్) అంతా జగన్నాటకమేనని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా పీలేరులో ప్రవేశించి పీలేరులో జరిగిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరాచకాలకు అడ్డాగా మారిందని, గుండాగిరి, దౌర్జన్యాలతో కాలం గడుపుతున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రజలను మభ్యపెట్టడానికి ఎన్నికలు సమీపిస్తున్న విషయాన్ని గ్రహించి పారిశ్రామిక వేత్తల కాళ్ల పట్టుకుని ఇండస్ట్రీయల్ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి సభ ఏర్పాటుచేయడం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆక్రమించుకున్న భూములు రేట్లు పెంచుకోవడానికే అదేవిధంగా సొంత కంపెనీలు అభివద్ధి చేసుకోవడానికి ఎత్తుగడ వేసి పారిశ్రామిక వేత్తల సభను నిర్వహించడం చూస్తే రాష్ట్ర ప్రజలను ఎంతమోసం చేస్తున్నారో గ్రహించవచ్చునని లోకేష్ అలన్నారు. టిడిపి హయాంలో రాష్ట్రంలో బడా కంపెనీలు ప్రారంభిస్తే వైఎస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉన్న కంపెనీలను తరిమివేయడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉద్యోగ భద్రత కల్పిస్తున్న గల్లా కంపెనీలను సైతం అనేక ఇబ్బందులకు గురిచేసి రాష్ట్రం నుంచి తరిమివేయడం కూడా ఆయన చేస్తున్న అరాచకాలకు చిరునామా అని ఆయన అన్నారు.
టిడిపి పరిపాలనలో విదేశాల నుంచి వివిధ రకాల పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి రాష్ట్రంలో ఇండస్ట్రీల్ కంపెనీలను ప్రారంభించిన ఘనత గత టిడిపిదే అనిఆయన గుర్తుచేశారు. రాబోయే ఎన్నిక లలో టిడిపి విజయఢంకా మోగించడం ఖాయం అని తిరిగి రాష్ట్రంలో పేద ప్రజలకు కూడు, గుడ్డతో పాటు ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత కల్పించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. గతంలో ప్రభుత్వం ఇండస్ట్రీల్‌ను ఏర్పాటు చేసేందుకు వేల ఎకరాల కొనుగోలు చేసిన భూములలో టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే పీలేరు నియోజకవర్గంలో కంపెనీలను ఏర్పాటు చేసి నియోజకవర్గ నిరుద్యోగ సమస్యను పూర్తిగా తీరు స్తామని కిషోర్‌కుమార్‌రెడ్డి తో కలిసి పీలేరు నియో జకవర్గంలో పూర్వవైభవం కల్పిస్తామని అన్నారు.

## కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని, రాష్ట్రంలోని కెసిఆర్ పరిపాలనను గద్దె దించాలి

### కాంగ్రెస్ పార్టీ ఒబిసి చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** కేంద్రంలోని మోడి ప్రభుత్వాన్ని, రాష్ట్రంలోని కెసిఆర్ పరిపాలనను గద్దెదించాల్సిన సమయం సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. ఆదివారం రాష్ట్ర కో ఆర్డినేటర్ ప్రదీప్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో మాట్లాడారు. కేంద్రంలోని మోడి ప్రభుత్వం ఇష్టానుసారంగా పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలన్నారు. ఎనిమిది సంవత్సరాల క్రితం రూ.400రూపాయలు ఉన్న వంటగ్యాస్ సిలిండర్ ధర రోజురోజుకు పెరుగుతుందన్నారు. ప్రస్తుతం వంట గ్యాస్ ధర రూ.1176.50లకు పెరిగిందన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ విధానం చూస్తుంటే మహిళలను మళ్లీ కట్టల పొయ్యిపై వంట చేసి కన్నీరు తెచ్చేలా ఉందన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా భారతదేశంలో అధిక ధరకు వంటగ్యాస్ పెంచడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగరావు, పిసిసి సెక్రటరీ సర్వరాజ్, కరీం, హజ్జులు పాల్గొన్నారు.

## దక్షిణాది రాష్ట్రాల్లో కమలం అడుగులు

### ఈశాన్యం గెలుపుతో బిజెపిలో జోష్...

### అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించిన ఎంఐఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 5:** భారతీయ జనతా పార్టీ చూపు దక్షిణాది పడింది. ఇటీవలే జరిగిన మూడు ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల్లో రెండింట్లో బిజెపి విజయకేతనం ఎగురవేసింది. అలాగే మరోచోట కూడా ప్రభుత్వంలో భాగస్వామ్యం తీసుకోనుంది. ఇప్పుడు అదే జోష్‌ను కొనసాగిస్తూ దక్షిణాదిలోనూ పాగా వేయాలని యోచిస్తోంది. అందుకు తగ్గట్లుగానే వ్యూహ రచన ప్రారంభించింది. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో దక్షిణాదిలోని 129 స్థానాల్లో కేవలం 29 నియోజకవర్గాల్లోనే బిజెపి విజయం సాధించింది. 2019 నుంచి 2024 వరకు చూస్తే దక్షిణాది రాష్ట్రాల్లో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. అనేక ప్రాంతాల్లో కమలం పార్టీకి బలం పెరిగింది. ఈ మేరకు వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో దక్షిణాదిలో పాగా వేసి... ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఉవ్విళ్లూరుతోంది. దక్షిణాదిలో బిజెపి అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటక,దీంతో పాటు బిఆర్ఎస్ అధికారంలో ఉన్న తెలంగాణలోనూ ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. కాగా, 2024లో పరిస్థితులు బిజెపికి అనుకూలిస్తాయో లేదో అన్నది ఈ ఎన్నికల ఫలితాలపై ఆధారపడుతున్నది. తెలంగాణలో వరుసగా రెండు ఉప ఎన్నికలు, హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటిన బిజెపి, అదే జోష్‌తో 2024లోనూ గెలవాలని భావిస్తోంది. కానీ బిఆర్ఎస్... బిజెపికి సవాల్‌గా మారింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో దక్షినాదిలో గెలుపొందిన 29 స్థానాలు బిజెపి అధికారంలో ఉన్న కర్ణాటక సహా తెలంగాణలోనే ఉన్నాయి. కర్ణాటకలో ఉన్న 29 స్థానాల్లో 25 గెలవగా, తెలంగాణలో నాలుగు చోట్ల గెలుపొందింది. తమిళనాడు,కేరళ సహా ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. 2021లో తమిళనాడులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకే జోరును తట్టుకొని 4 నియోజకవర్గాల్లో కమలం పార్టీ విజయం సాధించింది. అక్కడ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 15 సీట్లు గెలుపొందడమే లక్ష్యంగా బిజెపి ప్లాన్ చేస్తోంది. మిగతా 24 ఎంపీ స్థానాలను భాగస్వామ్య పక్షాలకు కేటాయించనుంది. ఏపీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ,టిడిపి బలంగా ఉండటంతో బిజెపికి పొలిటికల్ గ్యాప్ దొరకడం లేదు. వామపక్ష భావజాలం ఉన్న కేరళలో బిజెపి గెలువడం కష్టమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కర్ణాటకలో ఈ ఏడాది మేలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార బిజెపి ప్రచారాన్ని మొదలు పెట్టింది. అక్కడ యడియూరప్ప పేరుతోనే ఎన్నికల బరిలోకి బిజెపి దిగుతోంది. ఆ రాష్ట్రంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలు పలుమార్లు పర్యటించారు. త్వరలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల కోసం ఎంఐఎం పార్టీ సన్నాహాలు చేపట్టింది. ఎవరూ ఊహించని విధంగా ఎంఐఎం కర్ణాటక బరిలో నిలిచే తమ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. పార్టీ అధినేత ఎంపీ అసదుద్దీన్ ఒవైసి ముగ్గురు అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించారు.

## రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలతోపాటు

# వేములవాడ రాజన్నను కెసిఆర్ మోసం చేశారు..

- మిడ్‌మానేరు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి
- పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**వేములవాడ, ప్రభాతవార్త :** తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజలతో పాటు వేములవాడ రాజన్నను ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశారని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా రేవంత్‌రెడ్డి ఆదివారం వేములవాడలో పర్యటించారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు కళ్యాణ మండపంలో వేదోక్త ఆశీర్వచనం అందించగా ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే భక్తుల అవసరాలకు అనుగుణంగా వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి జరిగిందన్నారు. భక్తుల కోరికలు తీర్చే వేములవాడ రాజన్నను దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని కేసీఆర్ మాట తప్పారని మండిపడ్డారు. ప్రభుత్వం మిడ్ మానేరు బాధితులకు పరిహారం ఇచ్చే విషయంలో కొర్రీలు పెట్టడం బాధాకరమన్నారు. పెళ్లయిన ఆడపిల్లలకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబానికి పూర్తిగా పరిహారం చెల్లించుకుని మిగతా బాధితులను విస్మరించడం దొరల అహంకారానికి నిదర్శనం అన్నారు. దొరలకు ఒక నీతి గిరిజనులకు ఒక నీతా అని ప్రశ్నించారు. పోరాటానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. జర్మనీలో ఉంటూ విలాసవంతమైన జీవితం గడుపుతున్న వేములవాడ ఎమ్మెల్యేకు బుద్ధిచెప్పి ఈ ప్రాంత అభివృద్ధిని కాంక్షించే స్థానికుడిని ప్రజలు గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్, వేములవాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



వేములవాడ దేవస్థానంలో కోడెమొక్కు చెల్లించుకుంటున్న పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

# పకడ్బందీగా 'దిశ' అమలు

### అత్యాచారాల నిందితులను వెంటనే అదుపులోకి..
### కఠిన శిక్షలు పడేవిధంగా 'దిశ' పరిధిలో విచారణ
### కేసుల పరిష్కారానికి ప్రత్యేక కోర్టులు: ఎపి సిఎం జగన్



**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా రక్షణకు భద్రతకు మరింత పకడ్బంది దిశ చట్ట పరి ధిలో కేసుల విచారణ చేపట్టనున్నారు.నిందితులను తక్షణం అరెస్ట్ చేయడంతో పాటు వారి విచారణను దిశచట్ట తరహాలో జరపనున్నారు.నేరస్తులపై వెంటనే చర్యలు తీసుకునేందుకు వేగవంతంగా కచ్చితమైన సాక్షాధారాలు, ఇతర అంశాలతో ఎఫ్ఐఆర్‌లు, చార్జీషీట్లు ఫైల్ చేస్తారు. బాలికలు, యువతులు విధిగా దిశ యాప్‌ను తమ స్మార్ట్ ఫోన్లుల్లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని తీసుకునేందుకు ఎపి ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. ఇప్పటికే ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం, అవగాహన సద స్సుల నిర్వాహణతో సుమారు రెండు కోట్ల వరకు స్మార్ట్ ఫోన్ యాప్ డౌన్‌లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు.
మహిళలకు రక్షణ కల్పించే దిశలో ఈ యాప్‌ను దాదాపు స్మార్ట్ ఫోన్ అక్కచెల్లెమ్మలు డౌన్‌లోడ్ చేసుకునే విధంగా విధిగా ప్రతిపాఠశాల,కళాశాలపై, ఆపై విద్యాసంస్థలతో పాటుగా, బస్‌స్టాప్‌లు,కీలక కూడళ్లు,మార్కెటింగ్ సెంటరుల్లో ప్రత్యేక పోలీసు బృందాల ద్వారా చర్యలు చేపట్టాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.వర్కింగ్ ఉమెన్ నుంచి మాల్స్ పనిచేసే సెల్స్ గరల్స్,భవన ఇతర కార్మికరంగాల్లో వున్న మహిళలకు,చిరు వ్యాపారాలు చేసే స్త్రీలకు దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలని నిర్ణయించింది.ఎస్‌వోఎస్ గురించి వివరించాలని నిర్ణయించింది. ఇతర మహిళా రక్షణ సదుపాయాల వివరించాలని సిఎం ఆదేశాల మేరకు చర్యలు చేపట్టింది.ఈ అంశంపై పోలీసు, స్త్రీ సంక్షేమశాఖ, సిఎంవో అధికారయంత్రాంగం అందించిన వివరాలను అనుసరించి అక్క చెల్లెమ్మల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారు లకు జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసారు.తమ ప్రభుత్వం స్త్రీల పక్షపాత ప్రభుత్వమని,వారి రక్షణ కల్పించే విషయంలో రాజీపడేప్రస్తావనే లేదన్నారు. ఎపిమహిళ దేశానికే ఆదర్శవంతంగానిలిచే విధంగా ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోందన్నారు. దిశ యాప్ మొబైల్‌యాప్‌లో ఉంటే చాలు, అక్క చెల్లెమ్మలకు అనుక్షణ ఓ అన్నయ్య తోడు ఉన్నట్లే నని వ్యాఖ్యానించారు. సిఎం జగన్ మాట్లాడుతూ దిశ పరిధిలో కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా కోర్టులు ఏర్పాటు చేయాలనుకుంటున్నా మన్నారు. ఇప్పటికే ఇందుకోసం గౌరవనీయ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపేందుకు సిఎం జగన్ ఆదేశాలు మేరకు చర్యలు తీసుకున్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణాలో దిశ అనే యువతి దారుణంగా అత్యాచారానికి గురై, హత్య గురైన సందర్భంలో అటువంటి పరిస్థితి మన రాష్ట్రంలో చోటుచేసుకోకూడదనుకున్నామ న్నారు. ఆ ఉద్దేశంతోనే దిశ చట్టం చేసా మన్నారు. ఇది కేంద్ర,రాష్ట్రల పరిధిలోని అంశంగా ఉందన్నారు. ఈ చట్టానికి కేంద్రం నుంచి అనుమతి రావాల్సి వుందన్నారు.అయితే రాష్ట్రంలో దిశ పరిధిలో మహిళలకు రక్షణను కల్పించే చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఇందులో భాగంగానే దిశ యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.దీనికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంతో పాటుగా నాలుగు అవార్డులు లభించాయన్నారు.ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే యువతులు,మహిళలు ఆపదలో ఉన్నామని భావించినప్పుడు దీని ద్వారా పోలీసులతో పాటుగా ఐదుగురు కుటుంబ సభ్యులు,స్నేహితులకు సమాచారం ఇచ్చే వెసులుబాటు కల్పించే అవకాశం కలుగుతుందన్నారు. ప్రయాణ సమయాల్లో రక్షణ మార్గనిర్దేశనం కోసం "ట్రాక్ మై ట్రావెల్" ఆప్షన్ ఏర్పాటు యాప్‌లో ఉందన్నారు. తాము చేరాల్సిన గమ్యస్థానాన్ని అందులో నమోదు చేస్తే అనుక్షణం ట్రాకింగ్ జరుగుతుందన్నారు. ప్రయాణిస్తున్న వాహనం దారి తప్పితే వెంటనే ఆ సమాచారాన్ని దిశ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు, వారి బంధుమిత్రులకు చేరవేసి రక్షణ కల్పించే అవకాశం ఉందన్నారు, దిశ యాప్‌తో డయల్100, డయల్ 112 నంబర్లతో పాటుగా పోలీసు ఉన్నతాధికారుల, సమీపంలోని పోలీసు స్టేషన్లు, ఆసుపత్రులు, మెటర్నిటీ(ప్రసూతి కేంద్రాలు) సెంటర్లు, అత్యవసర వైద్యసేవలను అందించే ట్రామా కేర్ సెంటర్లు, బ్లడ్‌బ్యాంకులు, మందుల దుకాణాల వివరాలను సైతం తెలుసుకునేందుకు ప్రత్యేక ఆప్షన్లు అందుబాటులో ఉంటాయన్నారు.పోలీసు ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోలు సెంటరు పరిధిలో పుషబటన్ ఆప్షన్ ఉంటుందన్నారు.ఈ ఆప్షన్ ద్వారా పోలీసులు యాప్ వినియోగదారులకు ఏకకాలంలో సూచనలు,సలహాలు అందించి,వారిని జరుగబోయే ప్రమాదాల గురించి అప్రమత్తం చేసే ఏర్పాటు ఉంటుందన్నారు.దిశ యాప్ పరిధిలో ఉన్న ప్రతి సదుపాయాన్ని ప్రయోజనాన్ని గ్రామవాలంటరీలు,గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు,పోలీసు మిత్రలు విస్తృతంగా ఇంటింటికి తిరిగి అవగాహనే కలిగించాలన్నారు.ప్రకాశం బ్యారెజీ వద్ద జరిగిన సంఘటన గమనించినప్పుడు ఎంతగానో బాధకలిగిందన్నారు.ఒక అమ్మాయి ఏ టైంలోనైనా బయటకు వెళ్ళినప్పుడు అనుకోకుండా ఏదైనా సంభవించివచ్చునన్నారు.జనసందోహం లేనప్పుడు వాళ్ళ పరిస్థితి ఏమిటనేదానికి నిదర్శనం తాడేపల్లి సంఘటన అన్నారు.విజయవాడ,గుంటూరులో యువతులను ప్రేమ పేరిట కామోనా్మదులు దాడి చేసిన ఘటనల్లో నిందితులను వెంటనే అదపులో తీసుకుని,క్రిమినల్ చర్యలు తీసుకున్నా మన్నారు. ఇటువంటి నేరాలు మనం ఏలా ఆపగలమనే ఆలోచన నుంచి దిశ యాప్‌ను అభివృద్ధి చేసా మన్నారు. అలా అభివృద్ధి చేసిన ఈ దిశాయాప్‌ను ఎంత ఎక్కువమంది అక్కచెల్లెమ్మలతో డౌన్లోడ చేయించగలిగితే అంత ఎకు క్వగా అక్క చెల్లెమ్మలకు సహాయం చేయగలుగుతామన్నారు.ఆంధ్ర రాష్ట్రంలో స్మార్ట్ ఫోన్ వాడుతున్న ప్రతి అక్క,చెల్లెమ్మ వాళ్ళందరి ఫోన్లో దిశయాప్ డౌన్‌లోడ్ కావాలనా న్నరు.. మన ప్రభుత ్వంలో ప్రతి అడుగు కుడా అక్కచెల్లెమ్మలకు మేలు చేసే విషయంలో ఎక్కడా కుడా వెనకడుగు వేసే ప్రసక్తి ఉండకూడదని సీఎం జగన్ స్పష్టీకరించారు.900 మొబైల్ పెట్రోలింగ్ ద్విచక్ర మోటారు వాహనాల ఇటీవల అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఈ వారంలో మరిన్ని వాహనాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.దీని ద్వారా మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను అరికట్టే దిశలో మరింత నిఘాను ఏర్పాటు చేస్తున్నామన్నారు.
అట్టడుగు వర్గాల్లో తమ ప్రభుత్వం అత్యంత విశ్వసనీయతను కలిగిస్తోందన్నారు.ఈ రాష్ట్రంలో హోంమంత్రి ఒక దళితురాలన్నారు.తన చెల్లెలన్నారు.,అట్ట డుగు వర్గాల్లో విశ్వాసం కలిగించేందుకు తాను ఈ విషయాన్ని చెప్పాల్సి వుందన్నారు.అట్టడుగు వర్గాల్లో కుడా తమకు పోలీసులు దగ్గరకు వెళ్ళితే న్యాయం కలుగుతుందనే విషయాన్ని తెలియచేయడానికి ఈ ప్రస్తావనన్నారు. పోలీసులు దగ్గరకు వెళ్లడానికి భయపడాల్సిన అవసరం లేదు, పోలీసులు మనకు మేలు చేసే ఆప్తులు అనే సందేశం పోవడానికి ఈ విషయం ఉపయోగపడుతుం దన్నారు. ఈయాప్‌ను అభివృద్ధి చేసే విషయంలో సుచరితమ్మ కుడా కీలక పాత్రను వహించారన్నారు. దిశకు సంబంధించిన ఇద్దరు మహిళా అధికారులు నియమించామన్నారు.పోలీసు నుంచి ఐపీఎస్ అధికారి దీపికా పాటిల్, మహిళా సంక్షేమం నుంచి ఐఎఎస్ అధికారి కృతికా శుక్లా వీరిద్దరిని నియమించామన్నారు. ప్రత్యేకంగా దిశకు సంబంధించిన కార్యక్రమాల పైనే వీరు పనిచేస్తున్నారన్నారు. అక్కచెల్లెమ్మలకు భద్రతకు సంబంధించి అధిక ప్రాధాన్యతనిచ్చే విషయంలో ఎక్కడాకుడా జాప్యం లేకుండా అడుగులు వేస్తున్నామ న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 13జిల్లాల్లో జిల్లాకొకటి తక్కువగా కాకుండా 18 దిశా పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేసామన్నారు.వీటిలో పోలీసు ఉద్యోగులందరు మహిళలేనన్నారు. ఎవరికైనా సైబర్ క్రైమ్‌గాని, ఎటువంటి సమస్యఉన్నా అక్కడికివెళితే సిబ్బంది అంతా మహిళలుకాబట్టి మనస్ఫూర్తిగా ఫిర్యాదిదారులతో మాట్లాడుతూ వారి సమస్యలు వింటారన్నారు.ఫిర్యాదును స్వీకరిస్తారన్నారు. దిశ కేసులను ప్రత్యేకంగా చూడ్డానికి ప్రతి జిల్లాలోను మహిళా పబ్లిక్ ప్రాసిక్యూటర్లును నియమించామన్నారు.మహిళ రక్షణ కోసం ప్రభుత్వ కట్టుబడి వుందని స్పష్టంచేసారు.

# మోడీ వల్లే విద్యాసంస్కరణలు

### వినూత్న మార్పులు తెచ్చిన ఘనత ప్రధానిదే
### రాష్ట్రంలో నిరుద్యోగులకు న్యాయం జరగడంలేదు
### -కేంద్రమంత్రి లోకనాథన్ మురుగన్




మీడియా సమావేశం సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**నెల్లూరు మార్చి 5, ప్రభాతవార్త:** ఏ దేశంలోని విధంగా మన దేశంలో విద్యారంగంలో వినూత్నంగా, పెనుమార్పులను తీసుకొచ్చిన ఘనత ఒక్క ప్రధానమంత్రి నరేంద్రమోడీకే దక్కుతుందని కేంద్ర పశుసంవర్ధక, మత్స్య, సమాచార ప్రసార శాఖామాత్యులు లోకనాథన్ మురుగన్ కొనియాడారు. ఆదివారం రూరల్ నియోజకవర్గం గాంధీనగర్ రోడ్డులో ఉన్న బిజెపి నాయకుడు, ఎమ్మెల్సీ వాకాటి.నారాయణరెడ్డి నివాసానికి లోకనాథన్ విచ్చేశారు. ఆ ప్రాంతంలో పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ఇంటింటికి ప్రచారం చేస్తూ భారతీయ జనతా పార్టీ బలపరచిన అభ్యర్థి సన్నారెడ్డి.దయాకర్‌రెడ్డిని మీ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి తిరుగులేని మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. నూతన విద్యా విధానంలో మాతృ భాషకు అధిక ప్రాధాన్యం ప్రధాని ఇచ్చారని లోకనాథన్ వెల్లడించారు. అలాగే వైద్య రంగంలో కూడా విప్లవాత్మకమైన మార్పులను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోందని ఆయన వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇప్పటి ఏ పార్టీ చేయని విధంగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు 10లక్షల పైచిలుకు ఉద్యోగాలను నిరుద్యోగులకు అందించి మాట మీద నిలబడిన వ్యక్తి ఏవరైనా ఉన్నారంటే అది ప్రధాని నరేంద్రమోడీకే సాధ్యమైందన్నారు. మోడీ పాలన ప్రజారంజకంగా సాగుతోందన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు 15 అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలను మోడీ నెలకొల్పారన్నారు. 2014 వరకు ఏడు ఎయిమ్స్ సంస్థలు మాత్రమే ఉండేవని మంత్రి గుర్తుచేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత 219 వైద్య కళాశాలలు దేశంలో ఏర్పడ్డాయన్నారు. అదే విధంగా గతంలో 16 ఐఐటిలు ఉండగా కొత్తగా ఏడు ఐఐటిలను కేంద్రం నెలకొల్పిందన్నారు. ఐఐఎంలలలో కూడా ఏడు సంస్థలను ఏర్పాటు చేసిందని మురుగన్ తెలిపారు. అలాగే క్రీడలను ప్రోత్సాహించేందుకు ఖేలో ఇండియా కార్యక్రమాన్ని చేపట్టి గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్నవారిని గుర్తించి శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయికి ఎదిగేలా చూస్తున్నామన్నారు. ప్రతి నెల రోజ్‌గారి మేళాను నిర్వహిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయకపోవడం కడు శోచనీయమన్నారు. దాని వలనే త్రిపుర, నాగాలాండ్‌లలో బిజెపి మొన్న జరిగిన ఎన్నికల్లో విజయఢంకా మోగించిందన్నారు. ఆంధ్రాకి మోడీ మత్స్య, పశుసంవర్ధక శాఖ రంగాల అభి వృద్ధి కోసం అన్ని రకాలుగా సహకరిస్తూ, అనేక నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. పాడి పరిశ్రమ, విద్యారంగానికి సంబంధించి అనేక సంస్కరణలను ఏనలేనికృషి చేస్తూ, అనేకమార్పులను తీసుకురావడం జరిగిందన్నారు. నేడు దేశంలో ప్రతి పేద విద్యార్థి చదువుకుంటున్నాడంటే అది మోదీ తీసుకొచ్చిన మోడీ తీసుకొచ్చిన మార్పుతోనేనన్నారు. జగన్ పాదయాత్రలో నిరుద్యోగులకు ప్రతి ఏడాది ఉద్యోగాలను ఇస్తానని హామీ ఇచ్చి మాట తప్పాడన్నారు. జాబ్ క్యాలెండర్‌ని విడుదల చేస్తానని చెప్పి భారీఎత్తున ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని కల్లబొల్లి మాటలు, అబద్ధాలతో అధికారంలోకి వచ్చాడన్నారు. జగన్ రాష్ట్రంలోని నిరుద్యోగులను నిలువునా ముంచేసి జాబ్ క్యాలెండర్‌ని అడ్రస్సు లేకుండా చేశాడని దుయ్యబట్టారు. ప్రతి ఏడాది కేంద్రం జాబ్ క్యాలెండర్‌ని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ప్రత్యేక జాబ్ క్యాలెండర్ ద్వారా ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తున్న ఘనత మోదీకే దక్కుతుం దన్నారు. అంతేకాక పదవీ విరమణ వయస్సును చంద్రబాబునాయుడు 60 ఏళ్లకు పెంచితే జగన్ 62కు పెంచి యువతకి అన్యాయం చేశాడని విమర్శించారు. దేశం అన్ని రంగాల్లోత ముందుకు సాగుతోందనడంలో ఏలాంటి అతిశయోక్తి లేదన్నారు.

## డయాఫ్రం వాల్ మరమ్మతు ఈ సీజన్‌లోనే చేపడతాం

### పోలవరంలో ఎపి మంత్రి అంబటి



**పోలవరం, మార్చి 5, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టు అతి ముఖ్యమైన డయాఫ్రమ్ వాల్ పారదర్శకంగా అక్కడక్కడ మాత్రమే పోయిందని డ్యాం డిజైన్ రివ్యూ ప్యానెల్ నిపుణులు తేల్చి చెప్పారని జలవనురుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం ప్రాజెక్టులోని డయాఫ్రమ్ వాల్ పనులను ఆయన పరిశీలించారు.అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ డయాఫ్రమ్ వాల్ గత వరదలకు ఎంత వరుకు పోయింది,లేక మొత్తం పోయిందా అనే విషయాన్ని ప్రజలు ఆసక్తికరంగా చూస్తున్నారని వారికి సామాధానం చెప్పవలసిన బాద్యత ప్రభుత్వానికి ఉందన్నారు.400 వందల కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన డయాఫ్రం వాల్ వల్ల 2 వేల కోట్లు నష్టం జరిగిందన్నారు. వరద సమయంలో ఎగువ,దిగువ కాపర్ డ్యాం పనులు పూర్తి చేయకుండా డయాప్రమ్ వాల్ కట్టడం వల్ల ఇంత నష్టం జరిగిందన్నారు.వరదల సమయంలో నీటిని దిగువకు కాపర్ డ్యాం ద్వారా తరలించే ప్రయత్నంలో డయాఫ్రం వాల్ ప్రాంతం వద్ద గుంతలు పడి ఇసుక,సమాగ్రీ అంతా కొట్టుకుపోయిందని దీని వల్ల 2 వేల కోట్లు నష్టం జరిగిందన్నారు.ఇదంతా గత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పిదమేనన్నారు.
ఈ సీజన్‌లో డయాఫ్రం వాల్ పనులు మొదలు పెట్టి ప్రతిష్టాత్మకంగా చేపడతామన్నారు.ఈ పనులకు ఇప్పటికే 48 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసర ఉండగా 28 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తరలించడం జరిగిందని అన్నారు.డయాఫ్రం వాల్ గ్యాప్ 2లో నాలుగు చోట్ల దెబ్బ తిన్నా ఎంత ఖర్చు అవుతుందో ఇప్పటి రేట్లును బట్టి చెప్పలేమని ఎస్టిమేషన్ వేస్తారని అది త్వరలో చెబుతామన్నారు.ఈఎంసీ పి నారాయణరెడ్డి,ఇఇ ఆదిరెడ్డి ఉన్నారు.

# బసవతారకరామ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం:1గా 'బ్రీత్' టైటిల్ పోస్టర్

నందమూరి జయకృష్ణ బసవతారక రామ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం1గా తన కుమారుడు చైతన్యకృష్ణను హీరోగా పరిచయంచేస్తూ వంశీకృష్ణ ఆకెళ్ల దర్శకత్వంలో ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రం టైటిల్ పోస్టర్‌ను నందమూరి కళ్యాణ్‌రామ్ లాంచ్ చేశారు. ఈచిత్రానికి బ్రీత్ అనే టైటిల్‌ను ఖరారుచేశారు.. ఈసందర భంగా



నందమూరి కళ్యాణ్‌రామ్ మాట్లాడారు. బసవతారక రామ క్రియేషన్స్‌పై ప్రొడక్షన్ నెం1 సినిమా బ్రీత్ టైటిల్‌ను లాంచ్ చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమాతో మా పెదనాన్న నందమూరి జయకృష్ణ గారు నిర్మాతగా పరిచయంఅవుతున్నారని అన్నారు. మా అన్నగారైన నందమూరి చైతన్యకృష్ణగారు ఈసినిమాతో హీరోగా అరంగేట్రం చేస్తున్నారని తెలిపారు. టైటిల్ పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉందని అన్నారు. ఇది ఎమోషనల్ థ్రిల్లర్‌గా ఉంటుందన్నారు. ఈచిత్రం ప్రేక్షకులం దరినీ అలరిస్తుందని అన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని పేర్కొన్నారు. నిర్మాత నందమూరి జయకృష్ణ మాట్లాడుతూ, బ్రీత్ ఎమోషనల్ థ్రిల్లర్ అన్నారు. చైతన్య ప్రధాన పాత్రలో నటించారని, సినిమా అద్భుతంగా వచ్చిందన్నారు. ఈచిత్రంలో చైతన్యకృష్ణకు జోడీగా వైదిక సెంజలియా నటించారు.. మార్క్ కె.రాబిన్ సంగీతం అందిస్తున్నారు.

# సినీరంగంలో తొలితరం కృష్ణుడు రఘురామయ్య

ఈల పాటలోని మాధుర్యాన్ని తెలుగు ప్రజలకు అందించిన తొలితరం కృష్ణుడు ఈలపాట రఘురామయ్య అని తెలంగాణ ఎమ్మెల్సీ, తొలిశాసన సభస్పీకర్ సిరికొండమధుసూదనాచారి అన్నారు.ఆదివారం బేగంపేటలోని కుందంబాగ్‌లో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో జరిగిన ఈలపాట రఘురామయ్య 122వ జయంతి సభలో ఆయనముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భం




గా ఈలపాట రఘురామయ్య బాటలో ఈలపాట గాయనిగా విశేషాదరణ పొందిన ఈలపాట గాయనిని సత్కరించి ఈలగాన సరస్వతి బిరుదును ప్రదానంచేశారు. ఈసందర్భంగా మధుసూదనా చారి మాట్లాడారు.. ఈలపాట ఒక వినూత్న ప్రక్రియ అన్నారు. నేటితరం గాయనీగాయకులు రఘురామయ్య స్ఫూర్తితో ఈలపాట సాధన చేయటం సంతోకరమని అనానరు. ఈలపాట విశిష్టత ఈ తరానికి తెలియకపోవచ్చని, కానీ పాతతరంలో ఈలపాటకు ఎందరో అభిమానులు ఉన్నార న్నారు. సుప్రసిద్ధ రంగస్థల నటులు పద్యగాయకులు అక్కిరాజు సుందర రామ మూర్తి మాట్లాడుతూ రఘురామయ్య ఎంత గొప్ప గాయకుడో అందరికీ తెలుసనిఅన్నారు. ఆయన వేసిన కృష్ణ పాత్ర రంగస్థలంలో విశేష ఆదరణ సొంతంచేసుకుందన్నారు. ఎండోమెంట్స్ మాజీ జాయింట్ కమిషనర్ ఎల్.వెంకట్ చారీ, ఆకృతి సుధార్,విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మదన్‌మోహన్, పలువురు రంగస్థల నటీనటులు పాల్గొన్నారు.

# కృష్ణతత్వాన్ని అద్భుతంగా చాటేలా 'అరి'

పేపర్ బాయ్ చిత్రంతోప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో రూపొందిన కొత్తచిత్రం 'అరి'. ఆర్‌వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి , శేషు మారంరెడ్డి నిర్మిస్తున్నారు. అనసూయ భరద్వాజ్, సాయికుమార్, సుమన్, ఆమని, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, శ్రీనివాసరెడ్డి, చమ్మక్‌చంద్ర తదితరులు నటించారు. వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో ఆకట్టుకునే అంశాలతో రూపొందుతున్న సినిమా 'అరి'.. ఈచిత్రానికి




సంబంధించితాజాగా ప్రముఖ గాయని మంగ్లీ పాడిన తొలిపాటను విడుదల చేశారు. కాసర్ల శ్యామ్ గీతాన్నిరాశారు. అనూప్‌రూబెన్స్ సంగీతం అందించారు. శ్రీకృష్ణుడుపై సాగే అద్భుతమైన మెలొడీగా ఆకట్టుకుంటోంది.. ఈ గీతాన్ని తెలంగాణలోని మొదటి హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్ ప్రెసిడెంట్ సత్య గౌరవ్ చంద్రదాస్ చేతులమీదుగా ఈ పాటను రిలీజ్ చేశారు. ఈసందర్భంగా నటుడు సాయికుమార్ మాట్లాడారు.. పవిత్రమైన లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువుగారి చేతులమీదుగా ఈ పాటను విడుదలచేయటం చాలా సంతోషంంగాఉందన్నారు. దర్శకుడు జయ శంకర్ మంచికాన్సెప్ట్‌తోవచ్చారన్నారు.. అరిషడ్వర్గాల నేపథ్యంలో తీసిన మా నిర్మాతలకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నానని అనానరు.ఈసినిమాలో తాను కూడ మంచిపాత్ర చేశానని అన్నారు. ప్రేక్షక దేవుళ్ల ఆశీస్సులతో ఈచిత్రం ఘనవిజయంసాధించాలని కోరుకుంటు న్నానని అన్నారు. కార్యక్రమంలో గేయ రచయిత కాసర్ల శ్యామ్, నిర్మాత శేషు మారంరెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్ రాజీవ్‌నాయర్, నటి,యాంకర్ అంజలి, హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్ ప్రెసిడెంట్ సత్యగౌరవ్ చంద్రదాస్, దర్శకుడు జయశంకర్ మాట్లాడారు. ఈమూవీ ఇప్పటికేచిత్రీకరణ పూర్తిచేసు కుంది. మరిన్ని వివరాలను త్వరలోవెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# దర్శకుడు తేజ 'అహింస' రిలీజ్ డేట్


వెండితెరపై వైవిధ్యమైన ప్రేమకథలను ఆవిష్కరించి ఘన విజయాలను అందుకునన క్రియేటివ్ జీనియస్ డైరెక్టర్ తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్నయూత్‌ఫుల్ లవ్, యాక్షన్‌ఎంటర్‌టైనర్ అహింస మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. అలాగే ఆర్పీ పట్నా యక్ సంగీతం అందిస్తు న్నారు. మేకర్స్ అహింస రిలీజ్ డేట్‌ను ప్రకటిం చారు. ఏప్రిల్ 7న ప్రపంచ వ్యాప్తం గా థియేటర్లలో విడుదల కానుంది.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో సినిమాకు సంబంధించిన డిఫరెంట్ యాస్పెక్ట్స్ కన్పిస్తున్నాయి.. ప్రమోషన్లను త్వరలో ప్రారంభిస్తారు..






# 'మరోసారి తన స్పెషాలిటీ చాటుకున్న స్టార్‌హీరో

బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్.. ఆయన సాధించిన విజయాలు తెలిసిందే.తాజాగా సెల్ఫీ అనే సినిమాతో ప్రేక్షకులముందుకు వచ్చారు. ఇదిలా ఉండగా, చాలా రియాలిటీ షోల్లో అక్షయ్ పాల్గొంటారనే సంగతితెలిసిందే. తాజాగా ఓ కార్యక్రమంలో అక్షయ్‌కుమార్ డాన్స్ చేశారు. తాను స్టార్‌అనే అటిట్యూడ్ ఆయనలో ఎక్కడా కన్పించదు.. అంతేకాదు స్టేజ్‌పై డాన్స్ చేయా లని అడిగితే కాదనకుండా చేస్తా రు.అంతేకాదు తాజాగా ఆయన తన స్పెషాలిటీని మరోసారి నిరూపించు కున్నారు. ఎంటర్‌టైనర్స్ టూర్‌లో భాగంగా అమెరికా అట్లాంటాలో బాలీవుడ్ సెలబ్రిటీలు స్టేజ్ పెర్ఫామెన్స్ ఇచ్చారు. ఇందులో అక్షయ్ కూడ ఉన్నారు. నోరా ఫతేహితో కలిసి ఎరుపురంగు లెహంగా వేసుకుని స్టేజ్‌పై డాన్స్‌చేసి అందర్నీ ఆశ్చర్య పరిచారు.. దీనికి సంబంధించిన వీడియో ఇపుడు సోషల్‌మీడియలో వైరల్ అవుతోంది.. ఒకస్టార్ హీరో సింపుల్‌గా లేడీస్ డ్రెస్ వేసుకుని స్టేజ్‌పై డాన్స్‌చేయటం ఆసక్తికరం అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.



# నా పాత్రలో మంచి,చెడూ రెండూ ఉన్నాయి: రానా దగ్గుబాటి

బాబాయ్‌అబ్బాయి వెంకటేష్, రానా తొలిసారి కలిసి నటించిన వెబ్‌సిరీస్ రానానాయుడు.. గ్రిప్పింగ్ కథాంశం, హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు, పవర్‌హౌస్ పెర్ఫామెన్స్‌లు ఉన్న ఈసిరీస్ ఈనెల 10 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. ఈసిరీస్‌లో వెంకటేష్,రానా తండ్రీకొడు కులుగా నటిస్తున్నారు. ఇద్దరూ పోటీపోటీగా పాత్రలు చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌సిరీస్‌పై ఆసక్తి పెంచింది.. తాజాగా ఈసిరీస్‌లో తనపాత్ర గురించి విశేషాలను రా



నా పంచుకున్నారు. నేను సాధారణంగా గుడ్‌లేదా బ్యాడ్ పాత్రలను చేస్తుంటాను.. కానీ రానా పాత్రలో ఈరెండూ కలిసి ఉంటాయి.. రానా డార్క్‌లైఫ్ గడుపుతుంటాడు..కానీ తన కుటుంబాన్ని పోషించటానికి కూడ కష్టపడతాడు.. పేరు తప్పిస్తే, ఆ పాత్రతో నాకు పెద్దగా సారూప్యత లేదని అన్నారు.. రానాకు సంక్లిష్టమైన గతం ఉంది.. తను కోపాన్ని చాలా తీవ్రంగా ప్రదర్శిస్తాడు.. ఇది నాకు సవాలుగా అన్పించింది.. ఎందుకంటే నేను సాధారణంగా ప్రశాంతంగా ఉంటాను. అదృష్టవ శాత్తూ మా బాబాయ్, నాకు ఆఫ్‌స్క్రీన్ కూడ మంచి బాండింగ్‌ఉంది.. వైరం ఉన్న పాత్రలో మెప్పించటం ఒక సవాల్‌తో కూడుకున్నప్పటికీ మేం కేవలం రానా, నాగా పాత్రలు , వాటి మధ్య ఉండే ఆవేశం, భావోద్వేగాలపై దృష్టిపెట్టాం..' అంటూ రానా పేర్కొన్నారు.

# ఉపేంద్ర, కిచ్చా సుదీప్ 'కబ్జ' ట్రైలర్

బాలీవుడ్ షెహన్‌షా అమితాబ్ బచ్చన్ ఇండియన్ రియల్‌స్టార్ ఉపేంద్ర పాన్‌ఇండియా మూవీ కబ్జ. ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. తెలుగు, కన్నడ, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ట్రైలర్‌ను అమితాబ్‌విడుదలచేసి సినిమా సక్సెస్ కావాలనియూనిట్‌కు అభినందనలు తెలిపారు. కబ్జ పాన్‌ఇండియా మూవీగా మార్చి17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఆర్ చంద్రు దర్శక,నిర్మాణంలో సిద్దేశ్వర ఎంటర్‌ప్రైజెస్, ఆనంద్ మోషన్ పిక్చర్స్, ఇన్‌వెనియో అరిజన్, బ్యానర్‌పై కబ్జ చిత్రం రూపొందింది.. దీన్ని తెలుగులో ప్రముఖ నిర్మాత ఎన్.సుధాకర్



రెడ్డి సమర్పకుడిగా హీరో నితిన్ సొంత బ్యానర్స్ రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎన్ సినిమా స్ పతాకాలపై రిలీజ్ చేస్తున్నారు.. బిగ్‌బి అమితాబ్ బచ్చన్, కబ్జ ట్రైలర్‌ను చూసి ఇంప్రెస్ అయ్యా రు. సినిమాడైరెక్టర్ చంద్రుని కలవాలనుకుంటున్నానని అన్నారు.దీంతో దర్శకుడు ఆర్. చంద్రు ముంబై వెళ్లి అమితాబ్‌ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. అయిదు భాషల్లో ట్రైలర్‌ను అమి తాబ్ రిలీజ్ చేసి మేకింగ్ గురించి అప్రీషియేట్ చేశారు.. అన్ని భాషల నుంచి కబ్జ ట్రైలర్‌కు మంచి స ్పందన వస్తోంది.. ఈచిత్రంలో ఉపేంద్ర, సుదీప్, శివరాజ్‌కుమార్ నటించారు. 1960 కాలంలో జరిగిన అండర్ వరల్డ్ కథాంశంతో ఈచిత్రాన్నిరూపొందించారు. ఇందులో ఉపేంద్ర గ్యాంగ్‌స్టర్ పాత్రలో కన్పించనున్నారు.

# టైగర్ నాగేశ్వరరావు తాజా కబుర్లు

మాస్ మహారాజా రవితేజ తొలి పాన్‌ఇండియాచిత్రం టైగర్ నాగేశ్వరరావు.. ఈ ఏడాదివిడుదల కానున్న క్రేజీ ప్రాజెక్టుల్లో ఇదొకటి.. వంశీ దర్శకత్వంలో అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై నిర్మాత అభిషేక్ అగర్వాల్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలు, అత్యు న్నత సాంకేతిక ప్రమాణాలతో భారీ బడ్జెట్‌తో చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 5 ఎకరాల స్థలంలో సినిమా కోసం స్టువర్టుపురం గ్రామాన్ని రూపొందించటానికి భారీ బడ్జెట్‌ను కేటాయించారు. కాగా



శనివారం రాత్రి వైజాగ్‌లోయూనిట్ చివరి షెడ్యూల్‌ను ప్రారంభించింది. చివరిషెడ్యూల్‌లోకోర్ టీమ్‌పై కీలక సన్నివేశాలనుచిత్రీకరిస్తున్నారు. సినిమా అనౌన్స్‌మెంట్ చేసినప్పటి నుంచి క్యూరియాసిటీ పెంచింది.. ఇప్పటికే విడుదలైన టైటిల్‌తోపాటుప్రీలుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. టైగర్ నాగేశ్వరరావు స్టూవర్టుపురంలోని గజదొంగ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతోంది.. 1970 నేపథ్యంలో సాగే కథ ఇది.. ఈ పవర్‌ఫుల్ పాత్ర పోషించేందుకు రవితేజ కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు. ఇదివరకు ఎన్నడూచూడని విధంగా సరికొత్త బాడీ లాంగ్వేజ్, యాసతో అలరించ నున్నా రు. ఈసినిమాలో రవితేజ సరసన నూపుర్ సనన్ గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# హిల్ ఏరియా నేపథ్యంలో సాగే కథ

సంతోష్ శోభన్, మాళవిక నాయర్, రాజేంద్రప్రసాద్ , గౌతమి, రావు రమేష్, నరేష్ వికే, బివి నందినిరెడ్డి , స్వప్న సినిమా, క్రేజీ కాంబినేషన్‌లో అన్ని మంచి శకునములే.. అనే మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కోసం వీరంతా కలిసి పనిచేశారు. ఇప్పటికే విభిన్నమైన పాత్రలుచేసి తన ప్రతిభ చాటిన సంతోష్ శోభన్, నందిని రెడ్డి గతచిత్రం ఓ బేబీ బ్లాక్ బస్టర్ కాగా, స్వప్న సినిమాస్ ఎవడే సుబ్రహ్మణ్యం, మహానటి, సీతారామం వంటి క్లాసికల్ హిట్‌లను అందిం చింది. టీజర్‌ను విడుదల చేసిన యూనిట్ ప్రమో షన్స్‌ను ప్రారంభించింది.. సీతా రామం స్టార్ దుల్కర్ సల్మాన్ టీజర్‌ను విడుదల చేశారు. రెండు విభిన్నమైన, ప్లజంట్ కుటుం బాల ను, వారిమధ్య అందమైన బృం దాన్ని టీజర్ పరిచయం చేస్తుంది.. ఈనెల 78 సెకన్ల వీడియోలో భావోద్వేగాలతో కూడిన రోలర్ కోస్టర్ రైడ్‌లా ఉంది. హిల్ ఏరియా నేపథ్యంలో సాగే కథ ఇది.. విజువల్స్ బ్యూటిఫుల్‌గా ఉన్నాయి. సంతోష్ శోభన్, మాళవిక నాయర్ మెయిన్‌లీడ్ చాలా బాగుం ది.. రాజేంద్రప్రసాద్, రావు రమేష్, నరేష్, గౌతమి, షావుకారుజానకి ప్రజన్స్ కంప్లీట్ నెస్‌ను తీసుకొ చ్చింది..ప్యూర్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌లుచేయటంలో పేరొందిన నందిని రెడ్డి అందమైన భావోద్వే గాలతో కూడిన మరో బ్రీజీ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌తో ముందుకు వచ్చారు. సన్నీ కూర పాటి కెమెరా తీరు ఆకట్టు కుంది.. మిక్కీ జేమేయర్ సంగీతం అందించారు.. మిత్రవిందా మూవీస్ తో కలిసి ప్రియాంక దత్ చిత్రాన్ని నిర్మించారు. దావూద్ స్క్రీన్‌ప్లే అందించారు. సమ్మర్‌లో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్స్‌లో ఒకటిగా మే 18న సినిమా విడుదల చేస్తామని టీజర్ ద్వారా మేకర్స్ ప్రకటించారు.



# 'ఇఎంఐ ఈ అమ్మాయి' ట్రైలర్

ప్రపంచంలో అన్ని వస్తువులు ఇఎంఐలో దొరుకుతున్నాయి.. అలాగే అమ్మాయి కూడ ఇఎంఐలో దొరికితే ఎలా ఉంటుందనేదే ఇఎంఐ ఈ అమ్మాయి..అని మేకర్స్ తెలిపారు. దొంతు బుచ్చయ్య బమ్మిడి సంగీత సమర్పణలో శ్రీ అవదూత వెంకయ్యస్వామి ప్రొడక్షన్స్ పతాకంపై నోయల్‌సీన్, బిగ్‌బాస్ ఫేమ్ భానుశ్రీ, చమ్మక్‌చంద్ర, సత్తిపండు,ధనరాజ్ తిదతరులు నటిస్తున్నారు. దొంతు రమేష్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ డి.రమేష్ గౌడ్ ఈచిత్రాన్ని నిర్మించారు. అన్ని కార్యక్ర మాలు పూర్తిచేసుకుని ఈనెల 10న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది. దర్శకుడు నవీన్ మేడారం, అజయ్ స్మామాట్, గోపీ గణేష్, నిర్మాత బుర్రా ప్రశాంత్ గౌడ , హీరో నిమ్మల శ్రీరామ్, నటి సంగీత, నటి సంధ్య జనక్, జర్నలిస్టు



ప్రభు, నిర్మాత కీర్తి లత గౌడ్, నటుడు దిల్ రమేష్, సునామి సుధాకర్, గంగాధర్, నవీన్, క్రిష్, దర్శకుడు తండ్రి దొంతు బుచ్చియ్య, ఈస్ట్‌వెస్ ఎంటర్‌టైన్‌మెంట్ రాజీవ్, మోడల్ ఉదయశ్రీ, బింబిసారచైల్డ్ ఆర్టిస్టు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. చిత్రసమర్పకుడు దొంతు బుచ్చయ్య మాట్లా డుతూ, వివిధ దశల్లో అమ్మాయిలు ఎదుర్కొనే రకరకాల సమస్యలను కథాంశంగా తీసుకుని రూపొందించిన చిత్రమ న్నారు. సినిమా చేయటానికిన చాలా ఇబ్బంది పడ్డామని అన్నారు. అందరూ సపోర్ట్ చేయటంతో చాలా బాగా వచ్చిందన్నారు. ఈనెల10న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబో తోందని తెలిపారు. దర్శకుడు దొంతు రమేష్ మాట్లాడుతూ, సినిమా చాలాబాగా వచ్చింద న్నారు. రాజీవ్, బుర్రా ప్రశాంత్‌గౌడ్ గార్లుచాలా సపోర్ట్‌చేశారన్నారు. అందరినీ ధన్యవాదాలు అని అన్నారు. కార్యక్రమంలో హీరో నోయల్, హీరోయిన్ భాను తదితరులుమాట్లాడారు.



▸ ఎండ కారణంగా చర్మం కమిలిపోయినట్లు అయిపోయిందా. రెండు చెంచాల టొమాటో రసంలో నాలుగు చెంచాల మజ్జిగ, చెంచా పెసరపిండి, కాస్త తేనె కలపాలి. దీన్ని ముఖానికి రాసి, మృదువుగా మర్దన చేయాలి. పూర్తిగా ఆరిపోయాక కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే సమస్య అదుపులోకి వస్తుంది. అతినీలలోహిత కిరణాల ప్రభావం చర్మంపై పడకుండా ఉంటుంది.

▸. ముఖం నిర్జీవంగా మారిందా.. రెండు చెంచాల పెరుగులో సగం టొమాటో రసం, చెంచా నానబెట్టి రుబ్బిన బాదం పేస్ట్ కలిపి రాసుకోవాలి. ఇరవై నిమిషాల తరవాత గోరువెచ్చని నీళ్లతో కడిగేయాలి. పెరుగులోని పోషకాలు చర్మాన్ని బిగుతుగా మార్చి మెరిసేలా చేస్తే,

# మొటిమలు తగ్గించే టొమాటో..

**మన వంటింటోల్లో టొమాటోలు ఎప్పుడూ ఉంటాయి. వాటిని అవసరానికి తగినట్లుగా పప్పులో, కూరలో వేయడమే కాదు. అప్పుడప్పుడూ చర్మ సంరక్షణకూ ఉపయోగించండి. ఎందుకంటే..**

▸ కొందరి ముఖంపై చర్మగ్రంథులు కాస్త పెద్దగా కనిపిస్తాయి. ఓపెన్‌పోర్స్‌గా చెప్పే ఈ సమస్యకు టొమాటో మంచి పరిష్కారం రెండు చెంచాల టొమాటో రసంలో రెండు చుక్కల నిమ్మరసం, కాస్త తేనె కలిపి ముఖమంతా రాసుకోవాలి. పదిహేను నిమిషాలయ్యాక గోరుమెచ్చని నీళ్లతో కడిగేస్తే సరిపోతుంది.

▸ ఓ టొమాటోను గుజ్జుగా చేసి దానిలో రెండు చెంచాల కీరదోస రసం కలపాలి. దీన్ని ముఖానికి రాసుకుని ఇరవై నిమిషాల తరవాత కడిగేసి వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోఆలి. ఇలా రోజూ చేయడం వల్ల మొటిమలు తగ్గుముఖం పడతాయి. టొమాటోలో ఉండే కూలింగ్. యాస్ట్రింజెంట్ గుణాలు చర్మానికి సాంత్వన అందించి, అధిక జిడ్డును పీల్చుకుంటాయి. అలా మొటిమలు తగ్గుముఖం పడతాయి.

టొమాటో ఉపశమనం అందించి, తాజాగా కనిపించేలా చేస్తుంది. బాదం చర్మాన్ని కాంతి మంతంగా మారుస్తుంది. ❑



# ఓ మహిళా వందనం

యత్రనార్యస్తు పూజ్యంతే, రమంతే, తత్ర దేవతా' మనుస్మృతి శ్లోకం ప్రకారం స్త్రీలను ఉన్నత స్థానంలో ఉంచి గౌరవించారు. అంటే స్త్రీలు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ దేవతలు సంతోషిస్తారు. స్త్రీ యొక్క గౌరవం మరియు దైవత్వం విలసిల్లుతుందని భావం. ఎక్కడ స్త్రీలను గౌరవించరో అక్కడ సత్కర్మలకు విలువ అనేది ఉండదు. మాతృదేవోభవ అని తల్లిని ప్రత్యక్షదైవంగా ప్రథమ ప్రాముఖ్యతను ఇచ్చారు మునులు. ఋగ్వేదంలోని దేవిసూక్తం స్త్రీని విశ్వశక్తిగా తెలియజేశారు.

సీతను అపహరించి రావణుడు, ద్రౌపదిని అవమానించి కౌరవులు ఎలా పతనమయ్యారో మనకు విదితమే. అయినా ఈ నవనాగరిక సమాజంలో అన్ని చోట్ల స్త్రీలు ఎలా అవమానాల పాలవుతూ వేధింపబడుతున్నారో మన చూస్తున్నాం. అసలు స్త్రీల గురించి వేదాలు ఏమన్నాయో గమనిస్తే కొంతవరకైనా మన దృక్పథంలో మార్పు రావచ్చు. స్త్రీలు ధైర్యవంతులుగా ఉండాలి. ( యజుర్వేదం ) స్త్రీలు మంచి కీర్తి గడించాలి.(అథర్వణ వేదం స్త్రీలు పండితులవ్వాలి (అథర్వణ వేదం ( స్త్రీలు ఎప్పుడూ సంపదలతో సుఖంగా ఉండాలి. ( అథదర్వణ వేదం ) దేశపరిపాలన సామాజిక సంస్కరణలు ప్రభుత్వ కార్యకలాపాలను స్త్రీలు ముందుండి నడిపించాలి (ఋగ్వేదం ) ఓ స్త్రీలారా! పురుషులతో సమానంగానే మీకు ఈ మంత్రాలు ఇవ్వబడ్డాయి. మీ భావాల్లో సామరస్యం ఉండుగాక మీరు ఎంటువంటి వివక్ష చూపక, అందరికీ జ్ఞానాన్ని పంచాలి. మీ మనసు చైతన్యం సమన్వయంతో పనిచేయాలి. నేను (ఋషి) పురుషులతో సమానంగా మీకు ఈ మంత్రాలను ఇవ్వడమేగాక వీటిని అర్థం చేసుకునే శక్తిని మీకు ప్రసాదిస్తున్నాను. ఇంత ఉన్నత స్థానాన్ని వేదాలు చాటి చెబుతున్నా స్త్రీలపై అత్యాచాలు, ఆమ్లదాడులు ఆత్మహత్య ప్రేరణలు ఇంకా సమాజంలో పెరిగి పోవడానికి కారణం చెడు దృక్పదమే కాకుండా క్రమశిక్షణారాహిత్యం అని కూడా చెప్పవచ్చు. నేటి సమాజంతో స్త్రీ పాత్ర ఎంతో ఉన్నతమైందిగా భావించవచ్చు. అక్కగా చెల్లిగా అమ్మగా, ఆలిగా, ఉద్యోగిని స్త్రీ పోషిస్తున్న పాత్ర ఎంత విలువైనదేకాక ఉదాత్తమైనది కూడా. అందుచేతనే ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం జరుపుకుంటారు. మొట్టమొదట ఈ రోజును అంతర్జాతీయ మహిళా శ్రామికదినోత్సవంగా జరిపేవారు. మహిళల ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో స్త్రీల పాత్ర గుర్తించి ఎంతో ఉన్నతమైన ఆలోచన్లు, ఆవిష్కరణకు వేదిక ఈ దినోత్సవం. అంతర్జాతీయ మహిళాదినోత్సవం ప్రపంచవ్యాప్తంగా వివిధ మార్గాలలో మహిళల విజయాలను జరుపుకోవడానికి మరియు ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది. మొదటి సారిగా ఫిబ్రవరి 28, 1909న న్యూయార్క్‌లో ఈ దినోత్సవం జరుపబడింది. కాని అనేక పోరాటాలు నినాదాల అనంతరం ఐక్యరాజ్యసమితి 1975లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరపటం ప్రారంభించడమే కాక ఆ సంవత్సరాన్ని అంతర్జాతీయ మహిళా సంవత్సరంగా ప్రకటించింది. ఇది ప్రపంచంలోని చాలా దేశాలలో ఏటా స్మారకంగా జరుపబడుతూ స్త్రీల హక్కులలో ఒక నిర్దిష్ట ప్రణాళిక లేదా సమస్యపై ఆధారపడి ఉంటుంది. పాశ్చాత్య దేశాలలో వేడుకలు తక్కువగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క 100వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 2011, మరాఇ్చ 8న 100 కంటే ఎక్కువ దేశాలలో అనేక కార్యక్రమాలు జరగడమే కాక అమెరికా అధ్యక్షుడు తన దేశంలో మార్చి, 2011ని మహిళల చరిత్ర నెలగా ప్రకటించారు. 2023వ సంవత్సరంలో అధికారిక ఐక్యరాజ్యసమితి థీమ్ 'లింగ సమానత్వం కోసం ఆవిష్కరణ మరియు సాంకేతికగా ప్రకటించడం జరిగింది. సాంకేతికతను మహిళలకు చేరువచేయడానికి చేసే ప్రయత్నాల వల్ల మరింత సృజనాత్మక పరిష్కారాలు అందుబాటులోకి వస్తాయి. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించే ఆవిష్కరణకు ఎక్కువ ప్రోత్సాహాన్ని ఇవ్వడం ఈ సంవత్సరం ప్రాధ్యానత. ఏది ఏమైనా స్త్రీలు అన్ని రంగాలలో ముందుకు సాగుతూ అభివృద్ధి ఫలాలను అందిస్తూ తమ ప్రాధాన్యతను చాటుకుంటాం ఇటు దేశానికి తమ తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెడుతుండటం శుభ పరిణామం. వారిలో నిత్య స్ఫూర్తిని కల్గించి విజయపథంవైపు అడుగులు వేయించే మహిళా శిరోమణులకు వందనం అభివందనం.



**- కాయల నాగేంద్ర**

## సోయా ఆలూ కూర్మా

**కావలసిన పదార్థాలు :** ఉల్లిగడ్డ ముక్కలు - రెండు కప్పులు, ఆలు గడ్డ ముక్కలు- కప్పు, సోయా చంక్స్-100 గ్రాములు, జీలకర్ర-అర స్పూను, పచ్చి మిర్చీ- రెండు, ధనియాల పొడి, ఆవాల పొడి-చెరో స్పూను, కారం, పసుపు-అర స్పూను, గరమ్ మసాలా పొడి-అరస్పూను, అల్లం వెల్లుల్లీ పేస్టు-అరస్పూను, మిరియాలు- పది, చెక్క-ఒకటి, పెరుగు-అరకప్పు, టొమాటో ప్యూరీ-కప్పు, ఉప్పు, నూనె, నీళ్ల - తగినంత.



**తయారు చేసే విధానం :** ముందుగా సోయాను ఉడికించి నీళ్లన్నిటినీ తొలగించి, నూనెలో వేయించి పెట్టుకోవాలి. అలాగే ఉల్లిని కూడా దోరగా వేయించి పక్కన పెట్టాలి. ఓ పాన్‌లో నూనె వేసి జీలకర్ర, చెక్క, పచ్చి మిర్చి, మిరియాలు వేయించాలి. అందులోనే అల్లం వెల్లుల్లి పేస్ట్ కూడా జత చేయాలి. రెండు నిమిషాల తరవాత టొమాటో ప్యూరీ, పొడులు వేసి బాగా కలపాలి. ఆ తరవాత పెరుగు కూడా వేయాలి. అన్ని పదార్థాలు బాగా కలిసిపోయాక సోయా, ఆలూ ముక్కలు వేసి ఉప్పు వేసి మూతపెట్టాలి. రెండు విజిల్స్ తరవాత స్టవ్ కట్టేస్తే సోయా బీన్ ఆలూ కూర్మా రెడీ. ❑

## అనారోగ్యాలను నివారించే..

▸ దానిమ్మ రసానికి ప్రధానమైన తొమ్మిది రకాల అనారోగ్యాలను నివారించే గుణం ఉంది. ప్రతిరోజూ ఒక గ్లాసు దానిమ్మరసం తాగినట్లయితే..

▸ ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ను నియంత్రించి ఆరోగ్యాన్ని కాపాడడనికి సహకరిస్తాయి. క్యాన్సర్ వంటి రోగాలను నివారిస్తాయి.

▸ రక్తనాళాలు, గుండె గదులు పటిష్టమవు తాయి. గుండె సంబంధిత రోగుల మీద చేసిన పరిశోధనలో ఈ విషయం స్పష్టమైంది. కరోనరీ హార్ట్ డిసీజ్ పేషెంటు మూడు నెలలపాటు రోజుకు 250 మి.లీ. దానిమ్మ రసం ఇచ్చినప్పుడు వారిలో రక్తనాళాల పనితీరు, రక్తప్రసరణ 17 శాతం వృద్ధి చెందినట్లు ఇటలీలోని హెల్త్ యూనివర్సిటీ నిర్ధారించింది.

▸ కీళ్ల మధ్య ఉండే జిగురు వయసు పై బడేకొద్దీ తగ్గుతుంటుంది. దాంతో ఆస్టియె ఆర్థరైటిస్ వంటి వ్యాధులు వస్తుంటాయి. దానిమ్మ రసం తీసుకుంటే జిగురు తగ్గకుండా ఉంటుంది.

▸ ప్రోస్టేట్ క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. ఇందులో ఉండే శరీరానికి అవసరమైన రసాయనాలు క్యాన్సర్ నివారిణిగా పనిచేస్తాయి. ❑









## దారప్పోగులే ఆభరణాలు

దుస్తులు సంప్రదాయమైనా, పాశ్చాత్యమైనా ఒక్కోదానికి ప్రత్యేకంగా నగలుంటాయి. అలాకాకుండా అన్నింటికీ సరిపోయేలా ఉంటే బాగుంటుంది కదా! అందుకే తయారయ్యాయి ఈ టస్సెల్ జ్యూవెల్లరీ. జుంకీల నుంచి గాజులు, బ్రాస్‌లెట్లు, నెక్‌లెస్‌లు ఇలా అన్నింటిలో ఒదిగిపోతున్నాయి. ఓసారి చూసేయండి. నచ్చితే ఆన్‌లైన్‌లో కొనుక్కోవచ్చు. కాస్త శ్రమ పడితే మీరే తయారుచేసుకోవచ్చు.











### చెలి చిట్కా

ఇడ్లీలకి మినప్పప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి. ❑

## ఇందులో పోషకాలు మెండు

**రేగు** పళ్లలో పోషకాలు, ఔషధ గుణాలు ఎక్కువ. వీటిలో విటమిన్ సి,కె, పొటాషియం అధికం. వీటితో రోగనిరోధకశక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు వంటివి దూరమవుతాయి. ఒత్తిడిగా ఉన్నప్పుడు నాలుగు పండ్లు తింటే ఫలితం ఉంటుంది. రేగులోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతాయి. కాలేయం పని తీరును మెరుగుపరుస్తుంది. మనికి అవసరమయ్యే 24 రకాల అమైనో ఆమ్లాలలో 18 రేగులో లభిస్తాయట. వీటిల్లోని సుగుణాలు.. చర్మానికి మేలు చేస్తాయి. జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. మలబద్ధకం ఉండదు. ఆకలిని



పెంచుతుంది. నీరసంగా ఉన్నప్పుడు కొన్ని రేగు పళ్లు తిని చూడండి. వీటిల్లోని ఎనర్జీ బూస్టర్లు తక్షణ శక్తినిస్తాయి. పిల్లలకు చాలా మంచివి. మందమతులుగా ఉన్న పిల్లలచేత రోజూ కాసిన్ని రేగపండ్లు తినిపిస్తే బుద్ధి వికసిస్తుందట. ఈ చెట్టు ఆకులు, బెరడు, గింజల్లో కూడా ఔషధ గుణాలున్నాయి. ఆకు పసరును పండ్లకి పై పూతగా వాడితే త్వరగా తగ్గుతాయి. వీటిఓల్నాఇ క్యాల్షియం పొటాషియం, ఫాస్పరస్, మెగ్నీషియం వంటి ఖనిజాలు కండరాలనూ, దంతాలనూఇ, ఎముకల్నీ దృఢంగా మారుస్తాయి. రక్తం శుద్ధి అవుతుంది. గొంతునొప్పిని, ఆస్తమా, కండరాల నొప్పిని తగ్గించే గుణం వీటిలో ఉంది. రేగు గింజలను పొడి చేసి నూనెతో కలిపి రాసుకుంటే కీళ్ల నొప్పులు తగ్గుతాయి.

**చెరకు గడలు...** దీనిలో గ్లూకోజ్ శాతం ఎక్కువ.



శరీరంలో తేమ కోల్పోయినప్పుడు డీ హైడ్రేట్ అవుతుంది. ఈ గడల్లో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఇనుము, మాంగనీసు ఉంటాయి. ప్రొటీన్లూ ఎక్కువే. మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లూ, మంట, నొప్పి వంటి సమస్యలతో బాధపడేవారు గ్లాసు చెరకు రసంలో కొద్దిగా నిమ్మరసం, కొబ్బరి నీళ్లూ కలిపి తీసుకోవడం మంచిది. ఇవి శరీరంలోని రకరకాల ఇన్ఫెక్షన్లతో పోరాడతాయి. రోగనిరోధకశక్తి పెరుగుతుంది. జీర్ణవ్యవస్థ కూడా శుభ్రపడుతుంది. ❑

## ఆవిశగింజల జెల్‌తో..

**ఏదైనా వేడుకకు హాజరరు కావాలంటే అప్పటికప్పుడు ముఖాన్ని మెరిసేలా చేసే శక్తి ఆవిశగింజల జెల్‌లో ఉంది. ఇంట్లోనే నిమిషాల్లో తయారు చేసుకోగలిగే ఈ జెల్‌తో మ్యాజిక్ ఎలా చేయొచ్చో తెలుసుకుందాం.**

**తయారీ :** పావుకప్పు అవిశగింజలకు రెండు కప్పుల నీటిని కలిపి పదినిమిషాలు ఉండికించాలి. చాల్లారాక చిక్కగా వచ్చిన జెల్‌ను విడిగా వడకట్టి పొడి సీసాలో భద్ర పరచుకోవాలి. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టుకుని వారం పాటు వినియోగించుకోవచ్చు.

**మొదటి దశలో ..** ముఖాన్ని శుభ్రపరచుకున్నాక రెండు చెంచాల ఆవిశ జెల్‌ను తీసుకుని, చెంచా తేనె/పాలు వేసి, అప్లై చేసి, మర్దన చేయాలి. తర్వాత చల్లనినీటితో కడిగేయాలి. దీంతో చర్మంపై మురికి పోతుంది.

**రెండో దశలో..** స్క్రబ్బింగ్ కోసం రెండు చెంచాల అవిశగింజ లను మిక్సీలో మెత్తగా పొడిగా చేయాలి. ఇందులో జెల్‌ను రెండు చెంచాలు వేసి పేస్టులా చేసుకొని ముఖానికి పట్టించాలి. మృదువుగా 5 నిమిషాలు మర్దనా చేసి కడిగేస్తే చాలు. చర్మ రంధ్రాల్లోని మురికి పోతుంది.

**మూడో దశలో ..** చర్మ రంధ్రాలను మూయడానికి ఓ గిన్నెలో చెంచా జెల్‌ను తీసుకోవాలి. దీనికి సమాన పరిమాణంలో గ్లిజరిన్/కలబంద గుజ్జు/రోజ్‌వాటర్‌ను కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మృదువుగా రాసి మద్దన చేయాలి. దీంతో చర్మం బిగుతుగా మారుతుంది.



**నాలుగవ దశలో..** రెండు చెంచాల గోధుమపిండికి సరిపడినంత జెల్ వేసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి అయిదు నుంచి పది నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత చేతివేళ్లను తడిచేసొసుకుని మృదువుగా మర్దనా చేసి, చల్లని నీటితో శుభ్రం చేసుకుంటే మెరిసే మోము మీ సొంతమవుతుంది. నలుగురిలోనూ మిమ్మల్ని ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుంది. ❑

## మోక్షానికి మార్గం

ధాన్యం జీవన విధానంలో ఎన్నో వడిదుడుకుల నడుమ ముందుకు సాగిపోతుంటాడు. మరెన్నో సమస్య ల మధ్య సతమతమౌతుం టాడు. కలియుగ జీవితం యొక్క పరిమాణం మానసిక బలంపై ఒత్తిడి తెచ్చే విధంగా వుంటుంది. దీనికి తోడు శారీరక శ్రమతో అనేక రకాలు గా కూడా ఒక తాత్వికంగా మనిషిలో ప్రేరణ కలిగించి, ఆధ్యాత్మిక ఆలోచనలపైన మనిషిని కేంద్రీకరించడానికి దోహదపడుతుంది. ధ్యానమంటే తగ్గిపోతుంది. ఈ వత్తిడి నుంచి మనిషి ఉపశమనం పొందడం వలన, జ్ఞానం సిద్ధిస్తుంది. దీని వలన మనిషిలో క్రమశిక్షణ మెరుగు పడుతుంది. ఎప్పుడైతే మనిషి ధ్యానం వలన వీటన్నింటినీ పొందుతాడో అప్పుడు మంచి, చెడ్డ, సుఖం, దుఃఖం, కష్టం నష్టం వీటి యొక్క తేడాలను స్పష్టంగా తెలుసుకోగలుగుతాడు. అలా తెలిసి మసలుకున్నప్పుడు మనిషిలో మానవత్వం స్థిరత్వం పొందుతుంది. ఒక్క ధ్యానం వలన భగవంతునిపై భక్తిభావం, చక్కటి మనో చింతన, పాప పుణ్యాల యొక్క తేడాలు మనిషికి అవగతం అవడం వలన పూజ్యనీయుడు అవుతాడు, ధ్యానమనేది ఒక సాధన, మనస్తిష్కానికి వ్యాయామం, జ్ఞాపకశక్తితోబాటు, దైవారాధన వలన మోక్షం లభిస్తుంది. మోక్షమనేది మంచి పరివర్తన నుంచి లభిస్తుంది. ఊపిరి క్రమపద్ధతిలో తీసుకోవడం వలన శరీరానికి అలసటతో బాటు, దేహం తేలిక బడుతుంది. పూర్వం మునులు, యోగులు, సిద్ధ గురువులు, ధ్యానం వలన దీర్ఘ ఆయుస్సును పొందారు, ఆరోగ్యాన్ని మెరుగు పరుచు కున్నారు వనం పలికే భగవంతుని ప్రతి శ్లోకంలోను మనకు తెలియకుండానే జిహ్వకు వ్యాయామం జరుగుతుంది. అందులోని తాత్పర్యం వలన మనిషికి దైవసంకల్ప సిద్ధి చేకూరుతుంది. ధ్యామనేది అత్యంత శక్తివంతమైన ప్రక్రియ, ధాన్యం అనేక రకాలుగా చేస్తారు. ఉదయం సూర్య నమస్కారాలతో వివిధ భంగిమల్లో నిలుచుని, కూర్చుని, మరో విధంగా ఏకాంత ప్రదేశంలో నిశ్చింతగా కూర్చుని భగవంతున్ని ధ్యానిస్తూ, మానసిక ప్రశాంతతను పొందమే కాకుండా, శారీరక రుగ్మతల నుంచి కూడా విముక్తి పొందుతారు. ధ్యాన మనేది దైవారాధనలో ఒక ముఖ్య మైన ఘట్టం, దీని వలన మనిషికి అనేక ప్రయోజనాలు చేకూరడమే కాకుండా, మానవ జీవితానికి ఒక వెలుతురై సన్మార్గంలో నడిపిస్తూ, మనిషిని చక్కగా తీర్చిదిద్దుతుంది. ధ్యాన మంటే మోక్షానికి మార్గం వంటిది. చాలా పవిత్రమైనది, ఆచరణా యోగ్యమైనది. ❑

ఆధ్యాత్మికం



# సానియా స్టార్ ఛాంపియన్: కెటిఆర్

## జర్నీ మొదలు పెట్టిన చోటే ముగించిన సానియా

### ఫేర్‌వెల్ మ్యాచ్‌లో టెన్నిస్ క్వీన్ కంటతడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5:** టెన్నిస్ క్రీడలో ఎందరో రాణించేందుకు ప్రేరణగా స్టార్ ఛాంపియన్ సానియా మీర్జా నిలిచారని రాష్ట్ర మున్సిపల్,ఐటీ,పరిశ్రమల శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. జనవరిలో టెన్నిస్ కేరియర్‌కు వీడ్కోలు పలికిన భారతీయ టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా కోరిక మేరకు హైదరాబాద్‌లో ఎల్‌బి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫేర్‌వెల్ మ్యాచ్ ఆదివారం సాయంత్రం ముగిసింది. కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా కెటిఆర్‌తో పాటు క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజర య్యారు. ఈ సందర్భంగా సానియా మీర్జాకు జ్ఞాపికను అందజేసి మంత్రి కెటిఆర్ మాట్లాడారు. అంతకు ముందు... తాను ఓనమాలు నేర్చుకొన్న ఎల్‌బీ స్టేడియంలో స్థానిక అభిమానుల కేరింతలు,చప్పట్ల మధ్య వీడ్కోలు మ్యాచ్‌లో హుషారుగా ఆడారు. మ్యాచ్ పూర్తయిన తర్వాత సానియా మీర్జా ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. 20 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో జరిగిన సంఘ టనలను గుర్తు చేసుకుంటూ కంటతడి పెట్టారు. కాగా, ఈ మ్యాచ్‌లో గతంలో తాను జోడీ కట్టిన గ్రాండ్స్లామ్ చాంపియన్లు రోహన్ బోపన్న,ఇ వాన్ డోడిగ్,మాటెక్ శాండ్స్,కారా బ్లాక్,మరియన్ బర్తోలీలతో సానియా పోటీ పడింది. తన ట్రేడ్ మార్క్ షాట్లతో అభిమానులను అలరించారు. సానియా చివరి మ్యాచ్ కావడంతో అభిమానులు పెద్ద సంఖ్యలో ఎల్బీ స్టేడియానికి తరలి వచ్చారు. చప్పట్లు,కేరింతలతో సానియాను ఉత్సాహపరిచారు.

**ఇక భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దేందుకే నా సమయం..**

మ్యాచ్ అనంతరం సానియా మీర్జా మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు. బ్యాడ్మింటన్ తరహాలో టెన్నిస్ లోనూ సమర్థమైన వ్యవస్థ నిర్మితం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఇక భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దడం కోసం తన సమయాన్ని వెచ్చిస్తానని ఆమె చెప్పారు. వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకు రావడానికి పాలనలో భాగస్వామిని కావాలనుకుంటున్నా, సినిమా రంగం వైపు అడుగులు వేయాలని అనుకోలేదని, బాలీవుడ్ అవకాశం వచ్చినా తిరస్కరించానని మీర్జా వెల్లడించారు. తన కుమారుడు ఇజాన్‌కు బ్యాడ్మింటన్ అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. వింబుల్డన్ జూనియర్ ఛాంపియన్‌షిప్ నెగ్గి తొలిసారి ఇక్కడకు వచ్చినప్పు లభించిన అపూర్వ స్వాగతం తన జీవితంలో మరువలేని ఘట్టమని వివరించారు. సొంత గడ్డపై నన్ను ఎంతగానో అభిమానించే ఫ్యాన్స్ మధ్య తుది మ్యాచ్‌తో కెరీర్‌కు వీడ్కోలు పలకాలని ఎంతగానో కోరుకున్నా,గొప్ప ప్రయాణాన్ని పూర్తి చేసుకుని మొదలు పెట్టిన చోటికే వచ్చానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాట్స్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్, క్రీడా శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్, టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్, సిక్సర్ల కింగ్ యువరాజ్‌సింగ్, సీతారాం హీరో దుల్కర్ సల్మాన్‌తో పాటు పలువురు ప్రముఖులు ఈ మ్యాచ్ ప్రత్యక్షంగా వీక్షించారు.సానియా మీర్జా తల్లిదండ్రులు, చాముండేశ్వ రినాథ్ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగిన రెడ్ కార్పెట్ ఈవెంట్‌కు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, హీరోలు మహేశ్‌బాబు, అల్లు అర్జున్, ఎఆర్ రహమాన్, సురేష్ రైనా, జహీర్‌ఖాన్, ఇర్ఫాన్ పఠాన్‌తో పాటు మరికొందరు ప్రముఖులు హాజరయ్యారు.

# గుజరాత్ జెయింట్స్‌కు దడ పుట్టించిన లెఫ్ట్‌హ్యాండ్ బౌలర్ సైకా ఇషాక్!



**ముంబయి, మార్చి 5:** మహిళల ప్రీమియర్ లీగ్ తొలి మ్యాచ్‌లో ఓ అమ్మాయి అందరి దృష్టినీ ఆకట్టుకుంది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ జట్టుపై హర్మన్‌ప్రీత్ సారథ్యంలోని ముంబయి ఇండియన్స్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 207 పరుగులు చేయగా, గుజరాత్ జెయింట్స్ 64 పరుగులకే కుప్పకూలింది. దాంతో, 143 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ ఘన విజయం అందుకుంది. గుజరాత్ జెయింట్స్‌ను తక్కువ పరుగులకే ఔట్ చేయడం వెనుక ముంబయి ఇండియన్స్ జట్టులోని బౌలర్ల కృషి కీలకమైంది. అందులోనూ ఓ అమ్మాయి బౌలింగ్ తీరు గుజరాత్ జెయింట్స్‌ను గడగడలాడించింది. ఆ అమ్మాయి పేరు సైకా ఇషాక్..3.1 ఓవర్లలో 11 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీసింది. దాంతో, ఎవరా సైకా ఇషాక్ అంటూ నెటిజన్లు వెతకడం ప్రారంభించారు.

సైకా ఇషాక్.. బెంగాల్‌లోని ఓ దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటర్, లెఫ్ట్‌హ్యాండ్ ఆర్థోడాక్స్ బౌలర్ అయిన 27 యేళ్ల ఇషాక్..టీమిండియా తరఫున ఇప్పటివరకూ ఆడలేదు. ఇండియా డి ఉమెన్, ట్రైల్ బ్లేజర్స్, బెంగాల్ అండర్ 19,బెంగాల్ అండర్ 23, ఇండియా ఎ ఉమెన్ జట్ల తరఫున ఆమె ఆడింది. 2022లో జరిగిన టి 20 ఛాలెంజ్ టవర్నమెంట్‌లో ట్రైల్ బ్లేజర్స్ తరఫున కూడా ఆమె ఆడింది. సీనియర్ ఉమెన్ టి 20లో బెంగాల్ తరఫున పంజాబ్‌తో ఆడినపుడు భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్‌తోపాటు యాస్తికాభాటియా వికెట్లను పడగొట్టిన రికార్డు ఆమెకుంది. 2021 డిసెంబర్ 24న ఇండియా సితో ఆడిన ఓ మ్యాచ్‌లో ఆమె తన సామర్థ్యాన్ని మొదటిసారి క్రికెట్ ప్రపంచానికి చూపింది. ఆ మ్యాచ్‌లో అమేలియా కెర్రీ, హేలీ మాథ్యూస్‌లాంటి అంతర్జాతీయ స్పిన్నర్లను కూడా ఇషాక్ ఫేడవుట్ చేసి సత్తా చాటింది. అంతేగాక, ఆ మ్యాచ్‌లో ఇషాక్ ఐదు ఫోర్లతో వేగంగా 24 పరుగులు చేసి అందరి దృష్టినీ ఆకర్షించింది. ఆ ఒక్క మ్యాచ్‌లో ప్రదర్శనతో ఇషాక్ రాత్రికి రాత్రే స్టార్‌గా అవతరించింది. ఇప్పుడు ముంబయి ఇండియన్స్ జట్టు కోసం ఆమెను రూ.10 లక్షలకు కొనుగోలు చేశారు.

# నాలుగో టెస్టుకూ ఆసీస్ కెప్టెన్ స్మితేనా..?



**అమ్మదాబాద్, మార్చి 5:** బోర్డర్..గావస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్..ఆస్ట్రేలియా జట్ల మధ్య నాలుగో టెస్ట్ ఈ నెల 9న అమ్మదాబాద్‌లో ప్రారంభం కానున్నది. ఇప్పటివరకూ జరిగిన మూడు టెస్టుల్లో.. వరుసగా రెండు టెస్టుల్లో టీమిండియా విజయం సాధించగా, ఇండోర్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో మాత్రం ఆసీస్ గెలిచింది. కాగా, నాలుగో టెస్ట్‌కు ఆసీస్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించేది ఎవరు అన్న దానిపై ఇంకా స్పష్టత రానప్పటికీ..మూడో టెస్ట్‌కు స్టాండిన్ కెప్టెన్‌గా వ్యవహరించిన స్టీవ్ స్మిత్‌పైనే మరోసారి ఆ బాధ్యత మోపనున్నట్లు భావిస్తున్నారు. ఆస్ట్రేలియా జట్టుకు రెగ్యులర్ కెప్టెన్ అయిన పాట్ కమిన్స్ రెండో టెస్ట్ తర్వాత స్వదేశానికి వెళ్లాడు. దాంతో, మూడో టెస్ట్‌కు స్మిత్ సారథ్యం వహించాడు. అనారోగ్యంతో బాధపడుతున్న తన తల్లిని చూసేందుకు కమిన్స్ సిడ్నీ వెళ్లాడు. కమిన్స్ ఇంకా అక్కడే ఉన్నాడు. దాంతో, నాలుగో టెస్ట్‌కు స్టీవ్ స్మిత్ మరోసారి స్టాండిన్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 9నుంచి 13 వరకు అమ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో జరిగే నాలుగో టెస్ట్ కోసం ఇప్పటికే ఏర్పాట్లు సిద్ధం చేశారు.

**నాలుగో మ్యాచ్‌ని తిలకించనున్న ఇద్దరు ప్రధానులు**

తన సొంత రాష్ట్రంలో, అదీగాక తన పేరుతో నిర్మించిన స్టేడియంలో జరగనున్న మ్యాచ్‌ని తిలకించేందుకు ప్రధాని మోడీ హాజరు కానున్నట్లు చెబుతున్నారు. ఆ స్టేడియంలో ప్రధాని మోడీ.. క్రికెట్ మ్యాచ్‌ని తిలకించడం ఇదే మొదటిసారి కాగలదని కూడా అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఆయనతోపాటు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ కూడా నాలుగో మ్యాచ్‌ని తిలకించేదుకు రానున్నట్లు తెలుస్తోంది. మూడు రోజుల భారత పర్యటన కోసం మార్చి 8న ఆల్బనీస్ రానున్నారు. మార్చి 11న ఆయన భారత ప్రధాని మోడీతో కలిసి మ్యాచ్ తిలకించనున్నట్లు ఆస్ట్రేలియా ప్రభుత్వం శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. భారత, ఆస్ట్రేలియన్లకు క్రికెట్ పట్ల ఉన్న అనురక్తి, స్నేహం సుదీర్ఘమైనదని ఆ ప్రకటనలో గుర్తు చేశారు.

# రాయల్ ఛాలెంజర్స్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం

**60 పరుగుల ఆధిక్యంతో గెలుపు.. 223 పరుగుల భారీ స్కోర్‌తో రికార్డు**

**కెప్టెన్ మెగ్‌లానింగ్ 72, షఫాలీ వర్మ 84 పరుగులతో రాణింపు**



**ముంబయి, మార్చి 5:** మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపిఎల్ 2023)లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 223 పరుగులు చేసింది. కెప్టెన్ మెగ్‌లానింగ్(43 బంతులకు 14 ఫోర్లతో 72 పరుగులు), షఫాలీ వర్మ(45 బంతులకు 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 84 పరుగులు) అర్థ శతకాలతో జట్టును విజయ తీరాలకు చేర్చారు. ఈ భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 163 పరుగులకే పరిమితమైంది. రాయల్ జట్టులోని స్మృతి మంధాన(23 బంతులకు 5 ఫోర్లు, ఒక సిక్స్‌తో 35 పరుగులు),హీథర్ నైట్(34 పరుగులు), ఎల్లీస్ పెర్రీ(31 పరుగులు), మెగన్ స్కట్(30 పరుగులు) మాత్రమే చెప్పుకోదగిన స్కోర్ చేశారు.

ఢిల్లీ బౌలర్లలో తారా నోరీస్ ఐదు వికెట్లు, ఆలిస్ కాప్సే రెండు, శిఖాపాండే ఓ వికెట్ తీశారు. రాయల్ తరఫున బౌలింగ్‌లో హీథర్ చెప్పుకోదగిన ప్రతిభ కనబరిచింది. వరుస బౌండరీలతో విరుచుకుపడిన ఢిల్లీ బ్యాటర్లు షఫాలీ, మెగ్‌లానింగ్‌లను ఒకే ఓవర్‌లో ఔట్ చేయడం కొంత ఊరటనిచ్చింది. లానింగ్ క్లీన్‌బౌల్డ్ కాగా, షఫాలీ..వికెట్ కీపర్ రిచాఘోష్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ దారి పట్టింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేపట్టిన మెరిజన్నే 39 పరుగులు, జెమీమా 22 పరుగులతో రాణించారు. మొత్తమ్మీద ఢిల్లీ జట్టు 223 పరుగులతో ఓ రికార్డు నెలకొలిపింది. డబ్ల్యూపిఎల్ 2023కు సంబంధించి మొదటిరోజు 207 స్కోర్‌తో విజయం సాధించిన ముంబయి ఇండియన్స్‌కన్నా ఢిల్లీ క్యాపిటల్స్ అధిక స్కోర్ చేయడం గమనార్హం.

# విజయానికి వారెట్ బఫెట్ సూత్రాలు!

**ముంబై, ఫిబ్రవరి 5:** స్టాక్ మార్కెట్లో వారెన్ బఫెట్ అంటే తెలియని ఇన్వెస్టర్ ఉండరు. అంతటి గొప్ప వ్యక్తి, బిలియనీర్. ఆయన చెప్పే సూత్రాలను పాటిస్తూ, పెద్ద మొత్తంలో ఆర్జించే ట్రేడర్స్ ఉన్నారంటే ఆయన విలువేంటో అర్థం చేసుకోవ



చ్చు. యేడాదికోసారి ఇన్వెస్టర్లకు ఆయన సలహాలు ఇస్తుంటారు. ఓ లేఖ ద్వారా తన ఆలోచనలు, సూచనలను పంచుకుంటూ ఉంటారు. దానిపై మార్కెట్లో పెద్ద చర్చ నడుస్తుంది. పెట్టుబడిదారులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న వారెన్ బఫెట్ లేఖను వార్షిక నివేదికతో పాటు తన కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే విడుదల చేసింది. కోకో-కోలా, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ కంపెనీల్లో తన పెట్టుబడుల గురించి ఆయన అందులో పేర్కొన్నారు. 2.6 బిలియన్ డాలర్లను రెండు దశాబ్దాల్లో 47 బిలియన్లుగా ఎలా మార్చారో వివరించారు. 1994 ఆగస్టు నాటికి 400 మిలియన్ల కోకో-కోలా షేర్లను కొనుగోలు చేసి ఏడేళ్ల గడచినట్లు బఫెట్ చెప్పారు. అప్పటికి వాటి విలువ 1.3 బిలియన్ డాలర్లుగా ఉందని వెల్లడించారు. అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌లోనూ దాదాపు ఇదే మొత్తాన్ని పెట్టినట్లు తెలిపారు. అదే యేడాది కోకో-కోలా నుంచి 75 మిలియన్ డాలర్లను క్యాష్ డివిడెంట్ కింద అందుకున్నట్లు లేఖలో వెల్లడించారు. 2022 నాటికి ఆ డివిడెంట్ విలువ 704 మిలియన్ డాలర్లకు పెరిగినట్లు తెలిపారు. వయసు ఏ విధంగా పెరుగుతుందో అలాగే యేడాదికేడాది డివిడెండ్ కూడా పెరుగుతూ వచ్చినట్లు చెప్పారు. కేవలం తాము త్రైమాసికానికి ఒకసారి వస్తున్న ఆదాయాన్ని లెక్క వేసుకోవడం తప్ప, చేసింది ఏమీ లేద న్నారు. భవిష్యత్తులో ఈ షేర్ల విలువ ఎలా ఉంటుంది అనే విషయాన్ని పెట్టుబడి పెట్టక ముందు క్షుణ్ణంగా పరిశీలించి, విలువ పెరుగుతుందని ముందే ఊహించినట్లు వివరించారు. అమెరికన్ ఎక్స్‌ప్రెస్ విషయంలోనూ దాదాపు ఇదే విధంగా జరిగినట్లు బఫెట్ వెల్లడించారు. 1995లో దాదాపు 1.3 బిలియన్ డాలర్లతో షేర్లు కొన్నట్లు చెప్పారు. 41 మిలియన్ డాలర్ల నుంచి మొదలైన వార్షిక డివిడెండ్, 302 మిలియన్లకు పెరిగాయన్నారు. కొన్న విలువతో పోలిస్తే ఇది అంతపెద్ద మొత్తం కానప్పటికీ, స్టాక్ విలువ పెరగడంలో డివిడెండ్ల పాత్ర ఎంతో ఉందని గమనించాలని సూచించారు. ఈ సంవత్సరాంతానికి కోక్‌లో పెట్టుబడి విలువ 25 బిలియన్ డాలర్లు కాగా, అమెక్స్ విలువ 22 బిలియన్లకు చేరినట్లు పేర్కొన్నారు. వీటి నికర విలువ తన కంపెనీలో హోల్డింగ్స్‌లో దాదాపు 5శాతం ఉందని స్పష్టం చేశారు. అయితే ఇదే మొత్తాన్ని అమెక్స్, కోకో-కోలాలో కాకుండా 30యేళ్ల హై గ్రేడ్ బాండ్స్‌లో పెట్టినట్లయితే బెర్క్‌షైర్‌లో వాటి విలువ కేవలం 0.3శాతం మాత్రమే ఉండేదన్నారు. 1990లలో ఈ పని చేసి ఉంటే, 2022 నాటికి పెట్టుబడిగా పెట్టిన అదే 1.3 బిలియన్ డాలర్ల సంపద మాత్రమే మిగిలేదని చెప్పారు. అప్పటి లాగానే ఇప్పటికీ 80 మిలియన్ డాలర్ల వార్షిక ఆదాయం మాత్రమే పొందగలిగే వాడినని స్పష్టం చేశారు. కాబట్టి పెట్టుబడి పెట్టే ముందు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, షేర్ విలువ పెరుగుదలను అంచనా వేయాల్సిన అవసరంఉందని సూచించారు. అప్పుడే పెట్టిన ఇన్వెస్ట్‌మెంట్‌కు సరైన విలువ పొందవచ్చుని హితవు పలికారు.

# ఇకపై డిపాజిట్ల సేకరణ బ్యాంకులకు సవాలే

**ముంబై, మార్చి 5:** మార్జిన్లపై ఒత్తిడిపడకుండా డిపాజిట్లను సమీకరించుకోవడం బ్యాంకులకు సవాలేనని ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ సంస్థ అభిప్రాయపడింది. రుణాలకు నిధుల కేటాయింపుల్లో కొత్త నమూనాకు మారుతుండడం కూడా వాటికి సవాలేనని పేర్కొంది. ఆర్థిక వ్యవస్థకు ఎంతో ముఖ్యమైన బ్యాంకింగ్ రంగంపై వచ్చే ఆర్థిక సంవత్సరానికి న్యూట్రల్ రేటింగ్ కొనసాగిస్తున్నట్లు తెలిపింది. బ్యాలన్స్ షీట్లు బలంగా ఉండడంతోపాటు రుణాలకు వ్యవస్థలో అధిక డిమాండ్, వడ్డీరేట్లలో స్థిరత్వంతో, 2023-24లో బ్యాంకుల ఆర్థిక కొలమానాలు మెరుగుపడతాయని అంచనా వేసింది. డిపాజిట్లలో వృద్ధి వచ్చేఆర్థిక సంవత్సరంలో 9-11 శాతం మధ్య ఉంటుందని పేర్కొంది. పోటీ వాతావరణంలో డిపాజిట్ల రేట్లను సవరించడం కొనసాగుతూనే ఉంటుందని, 2022 మార్చి నుంచి బ్యాంకులు రూ.5లక్షల కోట్ల నగదు లభ్యతను సాధించాయని తెలిపిది. 2022 డిసెంబరు నాటికి బ్యాంకింగ్ రంగంలో రుణాల వృద్ధి 18.8 శాతంగా ఉందని, కానీ డిపాజిట్లలో వృద్ధి 11.8శాతంగానే ఉండడం, నిధుల అవసరాలను తెలియచేస్తోందని పేర్కొంది. రుణాల వృద్ధి కంటే, డిపాజిట్ల రాక తక్కువగా ఉండడంతో, ఇది రేట్ల పెరుగుదలకు దారితీస్తుందని అంచనా వేసింది. ఆర్‌బిఐ రేట్ల సవరణతో అటు డిపాజిట్లు, ఇటు రుణాలపైనా 2శాతం మేరకు బ్యాంకులు పెంపును అమలు చేసినట్లు తెలిపింది. గతేడాది మే నుంచి ఆర్‌బిఐ రెపోరేటును 2.5శాతం మేర బ్యాంకులు పెంపును అమలు చేసినట్లు తెలిపింది. గతేడాది మే నుంచి ఆర్‌బిఐ రెపోరేటును 2.5శాతం మేర పెంచడం విదితమే. బ్యాంకులు తమ రుణ వితరణ డిమాండ్‌ను చేరుకునేందుకు అవి హోల్‌సేల్ డిపాజిట్లు, బల్క్ డిపాజిట్లపై ఆధారపడుతున్నట్లు వెల్లడించింది. సూక్ష్మ రుణ సంస్థలు కరోనా సమయంలో తగిలిన గట్టి ఎదురుదెబ్బ నుంచి బయటకు వచ్చాయని, ఇండియా రేటింగ్స్ మరో నివేదికలో పేర్కొంది. అయితే రానున్న 12-18 నెలల కాలంలో సూక్ష్మ రుణ పరిశ్రమ ముందు రెండు కీలక రిస్కులు ఉన్నట్లు ఇండియా రేటింగ్స్ నివేదిక తెలిపింది. ఇందులో ఒకటి ద్రవ్యోల్బణం కాగా, రెండవది ఎన్నికలకు సంబంధించి పరిణామాలని తెలిపింది. అయితే హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలకు గడ్డుకాలం ఎదురైంది. పెరుగుతున్న వడ్డీరేట్లు, ప్రాపర్టీ ధరలు గృహాల అందుబాటుపై ప్రభావం చూపిస్తోందఇ. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరంలో హెచ్‌డిఎఫ్‌సిల రుణాల వృద్ధి కొంత తగ్గి 12.3 శాతానికి పరిమితం అవుతుందని ఇండియా రేటింగ్స్ తెలిపింది. ఇందుకు సంబంధించి ఓ నివేదికను విడుదలచేసింది. ఈ అంశాలకు తోడు పెరుగుతున్న ద్రవ్యోల్బణం కూడా రుణ గ్రహీతల నగదు ప్రవాహంపై ప్రభావం చూపిస్తున్నట్లు పేర్కొంది.

# రూ.5,700 కోట్ల నిధుల సేకరణకు గ్రీన్‌కో

**న్యూఢిల్లీ, మార్చి 5:** పునరుత్పాదక ఇంధన వనరుల రంగంలో ఉన్న హైదరాబాద్ కంపెనీ గ్రీన్‌కో రూ.5,700 కోట్ల నిధులను సమీకరించింది. సింగపూర్‌కు చెందిన జిఐసి, జపాన్ కంపెనీ ఓరిక్స్ కార్పొరేషన్, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీతో పాటు (ఎడిఐఎ) సంస్థ వ్యవస్థాపకులు అనిల్ చలమలశెట్టి, మహేష్ కొల్లి ఈ మొత్తాన్ని సమకూర్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఈ ఈక్విటీ నిధులను 25 గిగావాట్‌అవర్ కంటే అధిక నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉండే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌లకు ఉపయోగిస్తామని గ్రీన్‌కో గ్రూప్ జెఎండి మహేష్ కొల్లి వెల్లడించారు. తాజాగా అందుకున్న పెట్టుబడిలో జిఐసి 51శాతం, ఓరిక్స్ 16, ఎడిఐఎ14, వ్యవస్థాపకులు 13శాతం సమకూరినట్లు తెలిపారు. పునరుత్పాదక ఇంధన వనరుల రంగంలో ప్రముఖ సంస్థల్లో ఒకటైన గ్రీన్‌కో గ్రూప్ ఖాతాలో భారత్ 15 రాష్ట్రాల్లో 7.5 గిగావాట్ల సామర్థ్యం గల సౌర, పవన, జల విద్యుత్ ప్రాజెక్టులు ఉన్నాయి.




# వాణిజ్యం

## 5 లక్షలపైన చెక్కులకు రీ-వెరిఫికేషన్ తప్పనిసరి: పిఎన్‌బి


**న్యూఢిల్లీ, మార్చి 5:** చెక్కులకు సంబంధించిన మోసాల నుంచి వినియోగదారులను రక్షించేందుకుగానూ ప్రభుత్వ రంగ పంజాబ్ నేషనల్ బ్యాంకు (పిఎన్‌బి) రూ.5 లక్షల కంటే ఎక్కువ విలువైన మొత్తాల చెక్కులకు చెల్లింపులు చేసేందుకు, సదరు చెక్ ఇచ్చిన వ్యక్తి నుంచి కీలక వివరాల పునఃధ్రువీకరణ తప్పనిసరిఅని పిఎన్‌బి తెలిపింది. పాజిటివ్ పే సిస్టమ్ (పిపిఎస్)లో భాగంగా ఏప్రిల్ 5 నుంచి ఇది అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. అధిక విలువ కలిగిన చెక్కుల విషయంలో మోసాలు జరగకుండా బ్యాంకు ఖాతాదారులను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంకు వెల్లడించింది. పిపిఎస్ సదుపాయాన్ని ఉపయోగించుకోవడంలో తుది నిర్ణయం ఖాతాదారుదే ఉంటుంది. కానీ రూ.5 లక్షలు లేదా అంతకు మించి విలువున్న చెక్కులకు పిపిఎస్ తప్పనిసరి చేయడంపై బ్యాంకులు నిర్ణయం తీసుకోవచ్చని ఆర్‌బిఐ మార్గదర్శకాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగానే గతేడాది మార్చిలో పిఎన్‌బి రూ.10 లక్షల కంటే ఎక్కువ విలువైన చెక్కులకు పిపిఎస్ విధానం తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా దీన్ని రూ.5 లక్షలకుపైగా చెక్కులకు అమలు చేస్తున్నట్లు తెలిపింది. ఈ విధానం వల్ల చెక్కుల చెల్లింపుల కోసం వినియోగదారులు బ్యాంకు అకౌంట్, చెక్‌నంబర్లు, చెక్‌ఆల్ఫా కోడ్, ఇష్యూ తేదీ, విలువ మొత్తం, ఎవరికి చెల్లింపులు చేయాలో సదరు వ్యక్తి పేరు వంటి వివరాలను తెలియచేయాలి. చెక్ క్లియరింగ్ కోసం పంపడానికి 24 గంటల ముందుగా ఈ వివరాలను బ్యాంకుకు తెలియచేయాల్సి ఉంటుంది. ఇంటర్నెట్, మొబైల్, ఎస్‌ఎంఎస్ బ్యాంకింగ్,




లేదా అకౌంట్ ఉన్న బ్రాంచ్ ద్వారా వివరాలు ఇవ్వొచ్చు. ఎన్‌పిసిఐ రూపొందించిన ఈ పిపిఎస్ విధానం ద్వారా అధిక విలువైన చెక్ వివరాలను పునః ధృవీకరణ చేయడం ద్వారా బ్యాంకులు తమ వద్ద ఉన్న వివరాలతో సరిపోల్చుకున్న తర్వాతే చెక్ క్లియర్ చేసి చెల్లింపులు చేస్తాయి.

# ఆటోమొబైల్స్‌కు తీరని చిప్ సమస్యలు

**న్యూఢిల్లీ, మార్చి 5:** కరోనా మహమ్మారి విజృంభణ సమయంలో వాహనాల పరిశ్రమకు మొదలైన సెమీ కండక్టర్ల కష్టాలు ఇంకా పూర్తిగా తీరలేదు. గతంతో పోలిస్తే తీవ్రత కొంత తగ్గినా ఇప్పటికీ చిప్‌ల కొరత వెన్నాడుతూనే ఉంది. దీంతో ఆర్డర్లు పుష్కలంగా ఉన్నా ఆటోమొబైల్ కంపెనీలు ఉత్పత్తిని పెంచుకోలేకపోతున్నాయి. ఫలితంగా పెండింగ్ ఆర్డర్లు పేరుకుపోతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక ఫలితాల వెల్లడి సందర్భంగా ఆటోమొబైల్ కంపెనీలు దాదాపుగా ఇవే విషయాలను ప్రస్తావించాయి. రెండో త్రైమాసికంతో పోలిస్తే మూడో త్రైమాసికంలో పరికరాల సరఫరాపరమైన సమస్య స్వల్పంగా పెరిగిందని మారుతీ సుజుకి ఇండియా (ఎంఎస్ఐఎల్) పేర్కొంది. మూడవ త్రైమాసికంలో దాదాపు 46వేల వాహనాలను ఉత్పత్తి చేయలేకపోయినట్లు తెలిపింది. ఎలక్ట్రానిక్ పరికరాల లభ్యతపై స్పష్టత లేకపోవడంతో ఉత్పత్తి ప్రణాళికలు వేసుకోవడం సవాలుగా మారిందని ఎంఎస్ఐఎల్ వివరించింది. దీనితో మూడు త్రైమాసికం ఆఖరు నాటికి 3,63,000 వాహనాల ఆర్డర్లు పెండింగ్‌లో ఉన్నాయ,ఇ వీటిలో 1,19,000 ఆర్డర్లు ఇటీవల ప్రవేశపెట్టిన మోడల్స్‌వే ఉన్నట్లు కంపెనీ పేర్కొంది. ఎంఅండ్‌ఎం కూడా దాదాపు ఇదే పరిస్థితి ఎదుర్కొంటోంది. కొత్తగా ఎలక్ట్రిక్‌వాహనాల తయారీ కోసం తెలంగాణ, మహారాష్ట్రలో దాదాపు రూ.11 వేల కోట్లతో పెట్టుబడి ప్రణాళికలను ప్రకటించినప్పటికీ ప్రస్తుతమున్న ప్లాంట్ల సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంలో సవాళ్లు ఎదురవుతున్నాయి. అంతర్జాతీయంగా సరఫరా వ్యవస్థల్లో ఆటంకాలే ఇందుకు కారణమని కంపెనీ ఈడీ రాజేశ్ జెజూరికర్ వెల్లడించారు. స్కార్పియో, ఎక్స్‌యుపి 700 వంటి వాహనాల తయారీలో దాదాపు 200 రకాల సెమీకండక్టర్ చిప్స్ అవసరమవుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఎంఅండ్‌ఎం వద్ద 2,66,000 వాహనాలకు ఆర్డర్లు ఉన్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.